ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



ఒంగోలులులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ అన్సారియా, ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే విజయ్‌కుమార్

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

అంబేడ్కర్‌కు నివాళులు, ప్రతిజ్ఞలు

ఒంగోలు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. విభిన్న వర్గాలు, రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం, వివిధ ప్రజాసంఘాల నాయకులు ఈ వేడుకల్లో భాగస్వాములయ్యారు. జిల్లావ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఇతరచోట్ల రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించడంతోపాటు రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞలు చేశారు. ప్రభుత్వపరంగా 2015 నుంచి భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నా ఈసారి వజ్రోత్సవం కావడంతో మరింత ఘనంగా నిర్వహించారు. జిల్లాకు చెందిన సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో

మిగతా 6వ పేజీలో

కూటమి ప్రభుత్వంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర పింఛన్ లబ్ధిదారులకు భరోసా లభించింది. ప్రతినెలా ఒకటో తేదీనే ఠంచన్‌గా సొమ్ము చేతిలో పడుతోంది. తొలిరోజే 90శాతం మంది లబ్ధిదారుల ఇళ్ల తలుపు తట్టి సచివాలయ సిబ్బంది ఆ మొత్తాన్ని అందజేస్తున్నారు. ఒకటో తేదీ సెలవు దినం అయితే ముందురోజే ఇస్తున్నారు. డిసెంబర్ 1వతేదీ కూడా ఆదివారం కావడంతో ఒకరోజు ముందే శనివారం పింఛన్‌లను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. సచివాలయ సిబ్బంది కూడా సిద్ధమవుతున్నారు

ఇది కదా భరోసా



ఒకరోజు ముందే చేతికి పింఛన్

- ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఈనెల 30నే పంపిణీ
- కూటమి ప్రభుత్వం వచ్చాక ముందుగా ఇవ్వడం ఇది రెండోసారి


ఒంగోలు నగరం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు ఒకరోజు ముందే అందజేయనున్నారు. ఈమేరకు ప్రభుత్వం నుంచి అధికారులకు ఆదేశాలు అందాయి. ఇప్పటికే సెప్టెంబరులో ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఆగస్టు 31నే పింఛన్లను ఇచ్చారు. ఇప్పుడు డిసెంబరు ఒకటో తేదీన రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లను పంపిణీ చేయాల్సి ఉంది. ఆరోజు ఆదివారం కావడంతో ఈనెల 30వ తేదీనే పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వెలుగు అధికారులు చర్యలు చేపట్టారు. 30వ తేదీనే జిల్లా అంతటా పింఛన్‌లు పంపిణీ చేసేందుకు సర్వం సిద్ధం చేశారు. ఈనెల 29వతేదీనే బ్యాంకుల నుంచి సచివాలయ సిబ్బంది పింఛన్ల సొమ్మును డ్రా చేయనున్నారు. శనివారం వేకువజాము నుంచే లబ్ధిదారుల ఇళ్ల తలుపు తట్టనున్నారు.

పింఛన్‌దారులకు ఊరట

జిల్లాలో గత నెలలో 2,87,127 మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారు. అందులో 966 మంది మరణించారు. వీరుపోను మిగిలిన అందరికీ ప్రభుత్వం పింఛన్ సొమ్మును అందజేయనుంది. వైసీపీ పాలనలో ఠంచన్‌గా వృద్ధులకు ఏనాడూ పింఛన్ అందిన దాఖలాలు లేవు. నెలలో ఒకటో తేదీ సెలవు అయితే ఆ మరుసటి రోజు లేదా వారం తర్వాతో పంపిణీ చేసేవారు. ఆ నెలలో తీసుకుంటేనే పింఛన్ లేదంటే ఆ సొమ్మును లబ్ధిదారుడు మరిచిపోవాల్సిందే. కానీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక పింఛన్‌దారులకు బోలెడంత ఊరట లభించింది. ప్రతినెలా మొదటి తారీఖున పింఛన్ సొమ్ము చేతికి అందుతోంది. ఒకటో తేదీ సెలవు అయితే ముందు ఇస్తోంది. ఒక నెలలో తీసుకోకపోతే రెండో నెలలో, రెండు నెలలు తీసుకోకపోతే మూడో నెలలో మూడు నెలలకు కలిపి లబ్ధిని అందజేసే అవకాశం

మిగతా 6వ పేజీలో





మార్కాపురం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో. రాజ్యాంగ దినోత్సవం పేరుతో విద్యార్థుల ప్రదర్శన

పొంచి ఉన్న తుఫాన్ ముప్పు

- బంగాళాఖాతంలో తీవ్రవాయుగుండం
- జిల్లావ్యాప్తంగా మారిన వాతావరణం
- పెరిగిన చలిగాలులు
- రెండు రోజుల తర్వాత భారీ వర్షాలు కురిసే అవకాశం
- ఆందోళనలో అన్నదాతలు



ఒంగోలులో మారిన వాతావరణం

ఒంగోలు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు తుఫాన్ ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రస్తుతం తీవ్ర వాయుగుండంగా మారింది. రెండు రోజుల్లో తుఫాన్‌గా మారనుంది. వాయుగుండం ప్రభావం అటు శ్రీలంకపైన, ఇటు తమిళనాడులోని చెన్నై ఉత్తర ప్రాంతంపైన తీవ్రంగా చూపనుంది. ఇది శ్రీలంక ప్రాంతం దాటి తిరిగి సముద్రంలోకి వచ్చి మరోసారి చెన్నై దక్షిణ ప్రాంతంలో తీరం దాటుతుందని వాతావరణశాఖ సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. చెన్నై దక్షిణ ప్రాంతంలో తీరం దాటే సమయంలో ఆ ప్రభావం జిల్లాపై కనిపించనుంది. దీనివల్ల ఈనెల 29 నుంచి వచ్చేనెల 1 వరకు జిల్లాలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆ మేరకు యంత్రాంగానికి వాతావరణ శాఖ నుంచి సమాచారం అందింది. ఒకవేళ ఈ రెండు రోజుల్లో తుఫాన్ దిశ మారినా లేదా దక్షిణ చెన్నై ప్రాంతంలో తీరం దాటే సమయానికి బలంగా ఉన్నా జిల్లాపై ప్రభావం మరింత అధికంగానే ఉండనుంది.

మొదలైన ప్రభావం

జిల్లాలో ఇప్పటికే తుఫాన్ ప్రభావం కనిపిస్తోంది. వర్షాలు లేకపోయినప్పటికీ వాతావరణం మారింది. మంగళవారం పగటిపూట తూర్పుప్రాంతంలో ఎండ కనిపించలేదు. ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరిగింది. ఒంగోలులో మంగళవారం 28.9 డిగ్రీలు గరిష్ఠ, 23.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అంటే గరిష్ఠ ఉష్ణోగ్రతలు దాదాపు నాలుగు డిగ్రీలు పడిపోయాయి. అలాగే కొన్నిచోట్ల మంచు కూడా పడింది. రానున్న రెండు రోజులు ఇదే తరహా వాతావరణం జిల్లాలో కొనసాగి అనంతరం ఒక మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం జిల్లాలో ముమ్మరంగా రబీ పనులు సాగుతుండగా భారీవర్షాలు కురిస్తే నష్టపోతామన్న ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో పొగ తోటల్లో సేద్యం చేయడం, నాట్లు వేయడం తాత్కాలికంగా నిలిపివేయడం మంచిదని అనుభవజ్ఞులు చెప్తున్నారు.

ఎమ్మెల్యే చంద్రశేఖర్‌కు నోటీసులు

- క్యాంపు కార్యాలయంలో అందజేసిన పెద్దారవీడు ఎస్సై

ఎర్రగొండపాలెం రూరల్ నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : గత ఎన్నికల సమయంలో నిబంధనలు పాటించకుండా ఓటర్లను ప్రలోభాలకు గురిచేశారన్న ఆరోపణలపై అప్పటి అధికారుల ఫిర్యాదు మేరకు ఎర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అందుకు సంబంధించిన 41ఏ నోటీసులను మంగళవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో పెద్దారవీడు ఎస్సై పి.అనిల్‌కుమార్ అందజేశారు. చంద్రశేఖర్‌పై ఇప్పటికే ఎర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో 5 కేసులు నమోదయ్యాయి. ఇప్పుడు పెద్దారవీడు మండలంలో కేసుతో మొత్తం ఆ సంఖ్య ఆరుకు చేరింది.



చంద్రశేఖర్‌కు నోటీసు ఇస్తున్నఎస్సై అనిల్‌కుమార్



ఇంటికొక వైద్యుడు

- 70 మంది పట్టభద్రులైన వైద్యులు
- 20 మంది ఎంబీబీఎస్ డాక్టర్లు
- ఆదర్శంగా నిలుస్తున్న గంగపాలెం

7

గ'లీజు'పై కదిలిన యంత్రాంగం

- కార్పొరేషన్ కాంప్లెక్స్‌ల్లో షాపుల నిర్వహణపై విచారణ
- మార్కెట్‌లోని దుకాణాలపైనా ఆరా

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఒంగోలు, కార్పొరేషన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొత్త మార్కెట్, షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో 'గలీజు' వ్యవహారంపై కార్పొరేషన్ అధికారులు కదిలారు. ఎవరు నిర్వహిస్తున్నారన్న దానిపై విచారణ చేపట్టారు. మునిసిపల్ కాంప్లెక్స్‌లలో అదే గలీజు' శీర్షికన మంగళవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు స్పందించారు. ఈ మేరకు షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో బినామీల గుర్తింపు, తొలగింపుపై రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. గత కొన్నేళ్లుగా కార్పొరేషన్ షాపుల్లో తిష్టవేసి అద్దెలు చెల్లించని వారిపై చర్యలకు సిద్ధమయ్యారు. రెవెన్యూ విభాగం సిబ్బంది రెండు బృందాలుగా కార్పొరేషన్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. లీజుదారులు ఎవరు? అద్దెకు ఉంటున్న వారు ఎవరు? అనే దానిపై విచారణ ప్రారంభించారు. కార్పొరేషన్‌కు చెల్లిస్తున్న అద్దె ఎంత, వసూలు చేస్తుంది ఎంత, ఎంత బకాయి ఉందన్న వివరాలు సేకరించారు. విచారణ పూర్తయిన తర్వాత శాఖాపరంగా చర్యలు తీసుకోనున్నట్లు కార్పొరేషన్ అధికారులు వెల్లడించారు. ఒకవైపు లీజుదారులు, మరోవైపు అద్దెకు ఉంటున్న వ్యాపారుల్లో ఆందోళన మొదలైంది.

మట్టి అక్రమ తవ్వకాలను అడ్డుకుంటాం

- తాళ్లూరు తహసీల్దార్ సంజీవరావు
- నాగంబొట్లపాలెంలో తిప్పభూమి పరిశీలన

7



మహాధర్నాలో మాట్లాడుతున్న మండూరి రంగారావు

సమస్యలు పరిష్కరించలేని వారికి పాలించే హక్కు లేదు

- కేంద్రం లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- కార్పొరేట్లకు ఊడిగమే తప్ప ప్రజా సమస్యలు పట్టవా
- కలెక్టరేట్ వద్ద మహాధర్నాలో వక్తలు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వాలకు పాలించే హక్కు లేదని పలువురు వక్తలు కేంద్రప్రభుత్వంపై మండిపడ్డారు. కేంద్రప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ ఐక్యవేదిక, వ్యవసాయ, కార్మిక, వృత్తి సామాజిక సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు. ఆందోళనకు ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్డే హనుమారెడ్డి, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జె.జయంతిబాబు, రైతు కూలీసంఘం జిల్లా సహాయ కార్యదర్శి పరిటాల కోటేశ్వరరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.నాంచార్లు, ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు

మిగతా 6వ పేజీలో

తొమ్మిది గ్రానైట్ లారీలు సీజ్

ఒంగోలు క్రైం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రత్యేక తనిఖీలలో అక్రమంగా తరలిస్తున్న తొమ్మిది గ్రానైట్ లారీలను సీజ్ చేసినట్లు జిల్లా మైనింగ్ అధికారి టి.రాజశేఖర్ తెలిపారు. శని, ఆదివారాల్లో మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించామన్నారు. చెన్నై పోర్టుకు గ్రానైట్ శ్లాబులను తరలిస్తున్న మూడు లారీలను ఒంగోలు నగర శివారులో సీజ్ చేశామని తెలిపారు. వాటిని ఆర్టీసీ బస్టాండ్‌లో ఉంచామన్నారు. చీమకుర్తి గ్రానైట్ క్వారీల నుంచి పాలిషింగ్ యూనిట్లకు తరలిస్తున్న మూడు లారీలను సీజ్ చేసి అక్కడి ఏపీఎండీసీ కాంపౌండ్‌కు తరలించామని చెప్పారు. మరో మూడు లారీలు గుళ్లాపల్లి గ్రోత్ సెంటర్‌కు తరలిస్తుండగా సీజ్ చేసి మేదరమెట్ల పోలీసు స్టేషన్‌లో ఉంచామని తెలిపారు. ఈ దాడులలో గనుల శాఖ ఏడీ బి.రామచంద్ర, ఏజీ రవివర్మ తదితర అధికారులు పాల్గొన్నారు.



ఇంటిలోనే మృతి చెందిన ఉన్న హైమావతి (ఇన్‌సెట్‌లో) ఫైల్

గొంతుకు టవల్ బిగించి.. కత్తితో పొడిచి!

- టంగుటూరులో వివాహిత దారుణ హత్య
- ఇంటికి తాళం వేసి వెళ్లిన దుండగులు

6



ఒంగోలు తాలూకా పోలీసు స్టేషన్‌లోకి వెళ్తున్నవిజయ్‌పాల్

రఘురామ కృష్ణరాజును అంతమొందించేందుకు కుట్ర జరిగిందా?

విజయ్‌పాల్‌ను మరోసారి పిలిచిన సిట్ అధికారులు

- జిల్లా పోలీసు కార్యాలయంలో రోజంతా విచారణ
- రాత్రికి అరెస్టు.. ఒంగోలు తాలూకా స్టేషన్‌కు తరలింపు
- నేడు గుంటూరుకు..

వివరాలు మెయిన్‌లో..

గొంతుకు టవల్ బిగించి.. కత్తితో పొడిచి!

● టంగుటూరులో వివాహిత దారుణ హత్య ● ఇంటికి తాళం వేసి వెళ్లిన దుండగులు

టంగుటూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన టంగుటూరులో వివాహిత దారుణ హత్యకు గురైంది. దుండగులు ఆమె గొంతుకు టవల్ బిగించి, కత్తితో పొడిచి చంపారు. ఈ ఘటన మంగళవారం వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు.. బొడ్డపాటి హైమావతి (40), పెదరంగారెడ్డి దంపతులు స్థానిక పోతుల చెంచయ్య మెమోరియల్ కాలేజీ రోడ్డులో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలున్నారు. పెద్దమ్మాయికి వివాహమైంది. రెండో కుమార్తె ఒంగోలులోని ఓ ప్రైవేటు కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతోంది. పెదరంగారెడ్డి కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఆదివారం రాత్రి 11.30 గంటల సమయంలో తిరుపతి వెళ్తున్నట్లు చెప్పి ఇంటి నుంచి బయల్దేరారు. సోమవారం ఉదయం భార్యకు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. వెంటనే టంగుటూరులోనే నివాసం ఉండే తన తమ్ముడికి ఫోన్ చేశారు. ఇంటికెళ్లి మీ వదిన చేత ఫోన్ చేయించమని చెప్పారు. దీంతో చిన్నరంగారెడ్డి ఇంటికెళ్లి చూడగా తాళం వేసి ఉంది. హైమావతి ఎక్కడికైనా వెళ్లి ఉంటుందనుకొని ఇదే విషయాన్ని అన్నయ్యకు చెప్పారు. తన ఫోన్‌కు భార్య నుంచి రోజంతా సమాధానం లేకపోవడంతో కంగారుపడిన రంగారెడ్డి మంగళవారం పెద్ద కుమార్తెకు సమాచారం ఇచ్చారు. ఆమె భర్తను వెంటబెట్టుకొని టంగుటూరు చేరుకుంది. ఇంటి బయట హైమావతి చెప్పులు ఉండటంతో అనుమానంతో తాళం పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా ఆమె రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉంది.

దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

సమాచారం అందుకున్న టంగుటూరు పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. హైమావతి మృతదేహాన్ని పరిశీలించారు. గొంతుపైన కత్తిపోట్లు, ఎడమ మణికట్టుపై కత్తి గాయం కనిపించాయి. మెడలో టవల్ ఉంది. దీంతో దుండగులు గొంతుకు టవల్ బిగించి కత్తితో పొడిచి చంపి ఉంటారని అనుమానిస్తున్నారు. ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, సింగరాయకొండ సీఐ హజరత్తయ్య, టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వరరావు ఘటన జరిగిన ఇంటిని పరిశీలించారు. క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్‌ను పిలిపించారు. డాగ్ ఆ పరిసరాల్లోనే తిరగడం కనిపించింది. పోలీసులు కేసు నమోదు చేశారు. హైమావతిని హత్య చేసింది ఎవరు? అందుకు కారణం ఏమిటి? అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. తొలుత కాల్‌డేటాను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.


ఘటన జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

గంజాయిని తరలిస్తున్న ఇద్దరు అరెస్టు

టంగుటూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను సింగరాయకొండ సీఐ హజరత్తయ్య, ఎస్సై నామగల్లేశ్వరరావు స్థానిక టోల్‌ప్లాజా వద్ద పట్టుకున్నారు. వారి వద్ద 2 కిలోల సరుకును స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని 24 పరగన జిల్లా వీరిదిపుర్పారాకు చెందిన అబ్దుల్ మాలిక్ బైద్యా, ఒడిశా రాష్ట్రంలోని మల్కనగిరి జిల్లా లబ్బిబేటకు చెందిన బిస్వాస్‌విల్ ఉన్నారు.

25 మద్యం బాటిళ్లు పట్టివేత

సింగరాయకొండ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మద్యం అక్రమంగా తరలిస్తున్న సింగరాయకొండకు చెందిన తానికొండ విజయలక్ష్మిని మంగళవారం ఎస్సై బి.మహేంద్ర అదుపులోకి తీసుకున్నారు. ఆమె వద్ద 25 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

మార్టూరు, నవంబరు 26 : ఆసుపత్రిలో వైద్య ఖర్చులు నిమిత్తం మార్టూరుకు చెందిన షేక్ దరియాబీకి ఎల్‌వోసీ లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద రూ.2.50లక్షలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మంజూరు చేయించారు. దాంతో దరియాబీ కుటుంబ సభ్యులకు మంగళవారం ఏలూరి క్యాంపు కార్యాలయంలో టీడీపీ నాయకులు అందచేశారు కార్యక్రమంలో కామేపల్లి హరిబాబు, షేక్ రజాక్, తొండెపు ఆది నారాయణ, ఉప్పలపాటి తిరుపతిరాజు పాల్గొన్నారు.


రైతుల దుస్థితిని ప్రదర్శన ద్వారా కళ్లకు కడుతున్న కళాకారులు

సమస్యలు పరిష్కరించలేని వారికి పాలించే హక్కు లేదు

(5వ పేజీ తరువాయి)

చావలి సుధాకర్ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సంయుక్త మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ ఆరేళ్ల క్రితం కేంద్రప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. బీజేపీ ప్రభుత్వ మొండివైఖరి కారణంగానే దేశవ్యాప్తంగా 500 జిల్లాల్లో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. కేంద్రప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు. ఏపీ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ పంటలకు సరైన మద్దతు ధర లేకపోవడంతో రైతులు ఏటా రూ.3లక్షల కోట్ల మేర నష్టపోతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నా కేంద్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ రైతు ఆత్మహత్యల నివారణకు కేరళ మాదిరిగా రైతు రుణ ఉపశమన చట్టాన్ని పార్లమెంట్‌లో ఆమోదించి అన్ని రాష్ట్రాలలో అమలుచేయాలని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకు రూ.14.65కోట్లు రుణమాఫీ చేయడం దుర్మార్గంగా ఉందన్నారు. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, వివిధ కారణాలతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకోని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏపీ రైతు కూలీసంఘం జిల్లా కార్యదర్శి ఎస్.లలితకుమారి మాట్లాడుతూ రైతులు, పేదల పాలిట ఉరితాడుగా మారిన స్మార్ట్‌మీటర్ల బిగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కె.నాంచార్లు మాట్లాడుతూ అటవీ హక్కుల పరిరక్షణ సవరణ చట్టం-23ను ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కంకణాల ఆంజనేయులు, కొత్తకోట వెంకటేశ్వర్లు, జి.శ్రీనివాసులు, ఆర్.మోహన్, ఎం.విజయ, కె.రమాదేవి, మంజుల, ఎస్కే మాబు, బాలకోటయ్య, జాలా అంజయ్య, బి.పద్మ, కాలం సుబ్బారావు, రమేష్, శ్రీరామ్ శ్రీనివాసరావు, పిన్నిక శ్రీనివాసరావు, శివరాం, పేరయ్య పాల్గొన్నారు. కాగా ప్రజా కళామండలి రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి దేశింగరావు, శ్రీనివాసరావు, ఉబ్బా కోటేశ్వరరావులు అభ్యుదయ గీతాలను ఆలపించగా, ఆయా కార్మిక సంఘాల నాయకులు ఒంగోలు నగరంలో ర్యాలీ నిర్వహించారు. మహాధర్నా అనంతరం కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వినతిపత్రం అందజేశారు.

ఇది కదా భరోసా

(5వ పేజీ తరువాయి)

కల్పించింది. నవంబరులో ఒకటో తేదీన ప్రభుత్వం పింఛన్లను పంపిణీ చేసింది. జిల్లాలో మొత్తం 2,87,127 మంది వివిధ రకాల పింఛన్లు తీసుకుంటున్నారు. వీరికి నవంబరు మాసంలో పింఛన్లను అందజేయగా వీరిలో 966 మంది చనిపోయారు. మరో 1,283 మంది నవంబరులో పింఛన్ సొమ్మును వివిధ కారణాలతో తీసుకోలేకపోయారు. వీరికి ఈనెల 30వ తేదీన రెండు నెలలకు కలిపి పింఛన్ సొమ్మును ప్రభుత్వం అందజేయనున్నారు.

అన్ని చర్యలు చేపట్టాం

డిసెంబరు ఒకటో తేదీ ఆదివారం సెలవు కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 30వతేదీనే చేపడతాం. శనివారం పంపిణీని ప్రారంభించి మిగిలిన వారికి డిసెంబరు 2వతేదీన అందజేస్తాం. సచివాలయ సిబ్బంది ఈనెలాఖరులోనే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్‌ను అందజేయనున్నారు. ఒక రోజు ముందే అందజేసే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాం.

- వసుంధర, డీఆర్‌డీఏ పీడీ

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

(5వ పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి పాల్గొన్నారు. అంతకు ముందు ఉమ్మడి జిల్లాకు చెందిన విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి తన చాంబర్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

నివాళులర్పించిన కలెక్టర్, బీఎన్

ఒంగోలులోని అంబేడ్కర్ విగ్రహానికి కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రీవెన్స్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్, అధికారులు, ఉద్యోగులు రాజ్యాంగ ప్రమాణం చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎస్పీ ఏఆర్.దామోదర్ ఘనంగా నివాళులర్పించారు. వైసీపీ కార్యాలయంలో ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరి రవిబాబు ఆధ్వర్యంలో జరగ్గా, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. అలాగే జిల్లావ్యాప్తంగా వందలాది ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఇతర ప్రాంతాల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.


గంగమ్మ దేవాలయం సమీపంలో రోడ్డుపై పడిపోయిన గ్రానైట్ ముడిరాళ్లు

రోడ్డుపై పడిన గ్రానైట్ ముడిరాళ్లు

» తప్పిన ప్రమాదం

» ఒకే లారీపై రెండు రాళ్ల తరలింపుతోనే ప్రమాదం

బల్లికురవ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : గ్రానైట్ రాయిని రవాణా చేసే సమయంలో తగిన జాగ్రత్తలు చేపట్టకపోవడంతో రోడ్డుపై లారీ పై నుంచి రెండు పెద్ద రాళ్లు కింద పడిపోయాయి. అ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. సంతమాగులూరు మండలం గురిజేపల్లి నుంచి బల్లికురవ వైపు వస్తున్న ట్రాలీ లారీపై సోమవారం రాత్రి రెండు బండరాళ్లను తీసుకు వస్తుండగా ఒకేషనల్ శిక్షణ కేంద్రం భవనం వద్దకు వచ్చే సరికి లారీ అదుపు తప్పి లారీ మార్జిన్‌లోకి పోవడంతో రెండు రాళ్లు కింద పడిపోయాయి. లారీ డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. మలుపు కావడంవల్లే ప్రమాదం జరిగి ఉంటుందని బాటసారులు తెలిపారు. రెండు రాళ్లు ఒకే మారు రవాణా చేయడం వలనే ప్రమాదం జరిగి ఉంటుందని వారు తెలిపారు. పరిమితికి మించి గ్రానైట్ ముడి రాయి రవా ణా చేస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదని ప్రతి రోజు ఏదో ఒక రోడ్డులో రాళ్లు పడి పోతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

డాక్టర్ లేరు..మందులు దొరకవు

» అరకొర సిబ్బంది

» పశువుల ఆసుపత్రుల్లో దుస్థితి

» ఇబ్బందిపడుతున్న పోషకులు

పర్చూరు, నవంబరు 26 : పశు వైద్య శాలలకు గ్రహణం పట్టింది. ఆసుపత్రికి సిబ్బంది, మందుల కొరత, అరకొర వసతులతో పశు పోషకులు ఇబ్బందులు పడుతున్నారు. మందులు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటు మందుల దుకాణాలకు వెళ్లి కొనుక్కోవల్సిన పరిస్థితి వస్తుందని పోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్చూరు సబ్ డివిజన్ పరిధిలో ఏ పశువుల ఆసుపత్రికి వెళ్లినా ఇదే పరిస్థితి కన్పిస్తుంది. కనీసం వైద్యుడు కూడా లేకపోవడం దారుణం. ఏడాదిగా మందులు లేక ఇబ్బంది పడుతున్నామని పోషకులు వాపోతున్నారు. పశు పోషకులను ప్రోత్సహించాలన్న ప్రభుత్వ ప్రకటన ఆసుపత్రులు, వాటికి సంబంధించిన పథకాల అమలులో నిర్లక్ష్యం చోటుచేసుకుంటోందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బారంగా మారిన పశు పోషణ

ప్రస్తుత పరిస్థితుల్లో పశు పోషణ బారంగా మారింది. గ్రాసం దొరక్క, రూ.వేలకువేలు పెట్టి కొనలేక పోషకులు అవస్థలు పడుతున్నారు. ఇది చాలక పశువుల ఆసుపత్రిలో సరైన వైద్యం, మందులు దొరక్క ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని పోషకులు అంటున్నారు.

ఇన్‌చార్జి వైద్యులే దిక్కు

పశువుల ఆసుపత్రిలో వైద్యుల కొరత వేధిస్తోంది. ఎక్కడ చూసినా ఇన్‌చార్జి వైద్యులే దిక్కవుతున్నారు. వారు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు అందుబాటులో ఉంటారో తెలియక పోషకులు ఇబ్బంది పడుతున్నారు. పశువులను ఆసుపత్రికి తీసుకువచ్చి, డాక్టర్ లేరంటే వ్యయప్రయాసలతో వెళ్లాల్సి వస్తోందని చెప్తున్నారు. నూతలపాడులో వైద్యుడు లేక ఇన్‌చార్జి వైద్యుడి పై ఆధాపడాల్సి వస్తోంది. కారంచేడు మండలం స్వర్ణలో వైద్యుడు లేక వీఏలతో సరిపెట్టుకుంటున్నారు.


నూతలపాడు పశువుల ఆసుపత్రిలో డాక్టర్ లేకపోవడంతో ఒప్పంద ఉద్యోగులతో వైద్యం

పశుపోషణ భారం



పశు పోషణ భారంగా మారింది. ఒక పక్క పశు గ్రాసం అందక మరో ప్రక్క పశువులకు జబ్బు చేస్తే ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు దొరక్క ప్రైవేటుగా వేలకువేలు ఖర్చు చేస్తున్నాం. దీంతో పశువులను పెంచాలంటేనే భయమేస్తుంది.

- అవిశెట్టి హనుమంతురావు, నూతలపాడు

ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



మాకు ఐదు పశువులు ఉన్నాయి. వాటి ఆధారంగానే జీవిస్తున్నాం. ప్రస్తుతం వాటి పోషణ బా రంగా మారింది. గ్రాసం ధర బాగా పెరిగింది. ఆసుపత్రిలో వైద్యుడి కొరత, మందులు లేక ప్రైవేటుగా కొనుగోలు చేయడం ఆర్థిక భారంగా మారింది. ప్రభు త్వం చర్యలు తీసుకోవాలి.

- ఉజిని చిన్నబాబు, నూతలపాడు

అద్దంకిలో చోరీ

» శ్రీరామ్ ఏజెన్సీ షాపు షట్టర్ పగులగొట్టి

రూ.15.35లక్షల అపహరణ

అద్దంకి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : పాడి ఆవుల కొనుగోలుకు ఉంచిన నగదు అపహరణకు గురైంది. పోలీసుల కథనం మేరకు.. అద్దంకి పట్టణంలోని సంజీవనగర్ రోడ్డులో శ్రీరామ్ ఏజెన్సీ నిర్వహించే 16వ వార్డు కౌన్సిలర్ మేడం రమణ, రాంగోపాలరెడ్డి దంపతులకు ముండ్లమూరు మం డలం చంద్రగిరి సమీపంలో శ్రీరామ్ డెయిరీతో పాట డెయిరీ ఫామ్ కూడా ఉంది. ఈ క్రమంలో నిత్యం పెద్ద మొత్తం లో నగదు లావాదేవీలు జరుగుతుంటాయి. తమిళనాడులోని ఈరోడ్ వెళ్లి పాడి ఆవుల కొనుగోలు కోసం రూ.20లక్షల నగదును సోమవారం అద్దంకిలోని శ్రీరామ్ ఏజెన్సీలో ఉంచారు. అందులో సుమారు రూ.5లక్షలను ఇతర అవసరాలకు వాడారు. మిగిలిన నగదును క్యాష్ కౌంటర్‌లోనే ఉంచి తాళం వేసి వెళ్లారు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు షాపు పైన ఉన్న లిఫ్ట్ షట్టర్ తాళం పగులగొట్టి షాపులోకి ప్రవేశించారు. క్యాష్ కౌంట ర్ తాళం కూడా పగులగొట్టారు. అందులో ఉన్న రూ.15.35 లక్షల నగదును అపహరించుకుపోయారు. మంగళవారం ఉదయం షాపు వద్దకు రాగా చోరీ జరిగినట్లు గుర్తించారు. షాపులో మొత్తం 16 సీసీ కెమెరాలు ఉండగా, సోమవారం నుండే పని చేయడం లేదని రామ్‌గోపాలరెడ్డి పోలీసులకు తెలిపారు. గతంలోనూ ఇదే దుకాణంలో పట్టపగలు చోరీ జరిగింది. ఘటనా స్థలాన్ని చీరాల డీఎస్పీ మొయిన్, సీఐ కృష్ణయ్య, ఎస్సై ఖాదర్ బాషా పరిశీలించారు. క్లూస్‌టీమ్ వేలిముద్రలు సేకరించారు. సాధారణంగా అంత మొత్తం నగదు షాపులో గతంలో ఎప్పుడూ ఉంచకపోవడం, సోమవారం నుంచే సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, షాపు పై నుంచి లిఫ్ట్‌కు ఉన్న షట్టర్ నుంచి సులువుగా షాపులోకి రావచ్చని తదితర అంశాలు అన్నీ క్షుణ్ణంగా తెలిసిన వ్యక్తుల ప్రమేయంతోనే చోరీ జరిగి ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పోలీసులు కూడా ఆ కోణంలోనే విచారణ చేస్తున్నట్లు తెలుస్తుంది. చోరీ జరిగిన విషయాన్ని తెలుసుకున్న వైసీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి పాణెం చినహనిమిరెడ్డి స్థానిక వైసీపీ నాయకులతో కలిసి వచ్చి చోరీ జరిగిన షాపును పరిశీలించి మేడం రమణ, రామ్‌గోపాలరెడ్డితో మాట్లాడారు.


శ్రీరామ్ ఎజెన్సీస్ షాపు విచారిస్తున్న చీరాల డీఎస్పీ మొయిన్, సీఐ కృష్ణయ్య

చంద్రబాబు నేతృత్వంలో ప్రగతిపథంలో ఏపీ

పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ బాలాజీ

హైదరాబాద్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ఏపీ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం ప్రగతిపథంలో సాగుతోందని పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ సుకసాని బాలాజీ తెలిపారు. రాజధానిగా అమరావతి అభివృద్ధికి చంద్రబాబు రూపొందించిన ప్రణాళికలు రాష్ట్రానికి కొత్త మార్గాన్ని నిర్దేశిస్తాయన్నారు. ఖతార్‌లో ఆంధ్ర వెల్ఫేర్ అసోసియేషన్, ఖతార్ టీడీపీ సంయుక్తంగా మంగళవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవంలో బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఖతార్‌లోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పద్ధతులను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తామన్నారు. దోహా-విజయవాడ మధ్య వారానికి రెండు మూడుసార్లు ప్రత్యేక విమాన సర్వీసులు కల్పించాలని ఆంధ్ర వెల్ఫేర్ అసోసియేషన్, ఖతార్ ఎన్ఆర్ఐ టీడీపీ కోరాయి.

రేపు ఇంటర్వ్యూలు : డీఈవో

ఒంగోలు విద్య, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలులోని జిల్లా సమగ్ర శిక్షా కార్యాలయంలో ఖాళీగా ఉన్న సెక్టోరల్ పోస్టులు, అసిస్టెంట్ సెక్టోరల్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకొని అర్హత సాధించిన ఉపాధ్యాయులకు ఈనెల 28వ తేదీ ఉదయం11 గంటలకు స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్ వద్ద ఇంటర్వ్యూలు జరుగుతాయని జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత సాధించిన అభ్యర్థులందరూ ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. తమ వెంట సంబంధిత ఒరిజనల్ ధ్రువీకరణపత్రాలు తీసుకురావాలని ఆయన కోరారు.

పోటీల్లో ప్రతిభ చాటిన ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్

చీరాల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాంగ్ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరు ఉర్దూ హైస్కూల్లో నిర్వహించిన పోటీలలో చీరాల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. పలు పోటీలలో విజేతలుగా నిలిచారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులను మంగళవారం మోడల్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జె.సరళ, ఉపాధ్యాయులు అభినందించారు. పాటల పోటీలలో కె.మనస్విని (ప్రథమ), క్విజ్ పోటీలో పీవీఎన్ఎస్ సంతోష్ (ప్రథమ), డిబేట్‌లో ఏ.అభిషేక్, ఆర్.అభిషేక్ రెండో స్థానంలో నిలిచారన్నారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల స్థాయిలో ఈ జోనల్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు, ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. స్కూల్ తరఫున ప్రత్యేక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యం అక్రమ విక్రయాలపై చర్యలు

వేటపాలెం(చీరాల), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మద్యం విక్రయాలను అక్రమంగా జరిపితే చర్యలు తప్పవని ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. రామన్నపేట కొత్త కాలువ బ్రిడ్జి వద్ద అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారనే సమచారం మేరకు ఎస్సై సిబ్బందితో కలసి శ్రీకాంత్ అనే వ్యక్తిని అదుపులోని, 8 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మద్యం దుకాణాల్లో అధికారుల తనిఖీ

చీరాలటౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మద్యం దుకాణదారులు రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూసుకోవాలని ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు అన్నారు. సీఐ ఆదేశాల మేరకు ఎస్ఐ శ్రీహరి మంగళవారం చీరాల, వేటపాలెం మండలపరిధిలోని పలు వైన్ షాపుల్లో తనిఖీలు చేశారు. రికార్డులు, మద్యం నిల్వలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మకాలు చేయాలని ఆదేశించారు. మద్యం అక్రమ రవాణా చేస్తున్న హరిప్రసాద్ నగర్‌కు చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని, 12 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.


రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

రైల్వే మంత్రికి ఎంపీ వినతి

చీరాల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను మంగళవారం బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ కలిసి, పలు అంశాలపై వినతిపత్రం అందజేశారని ఎం పీ కార్యాలయ ప్రతినిధి తెలిపారు. వందేభారత్ రైలు కు చీరాల స్టాపింగ్ ఇవ్వాలని, విజయవాడ, గూడురు మధ్య నాలుగవ లైన్ నిర్మా ణం, రేపల్లె, తెనాలి మధ్య రెండవ లైన్ నిర్మాణం, రేపల్లె, బాపట్ల మధ్య కొత్త లైన్ నిర్మాణం చేపట్టాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నట్లు కార్యాలయ ప్రతినిధి తెలిపారు.


కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు వినతిని అందజేస్తున్న ఎంపీ కృష్ణప్రసాద్

సర్వీసు రోడ్డు పక్కన కాల్వలు నిర్మించండి

మార్టూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మార్టూరు సెంటర్లో తూర్పు వైపున సర్వీసు రోడ్డు పక్కన సైడు కాల్వలను నిర్మించాలని హైవే అధికారులను టీడీపీ నాయకులు కోరారు. మంగళవారం హైవే అధికారులు మార్టూరులో పెద్ద అండర్ పాస్ వద్ద గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పబ్లిక్ టాయ్‌లెట్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులతో హైవే అధికారులు మాట్లాడారు. దాంతో నాయకులు వర్షాలు కురిసినపుడు పెద్ద అండర్ పాస్ వద్ద ఇరువైపులా భారీగా వర్షపు నీళ్లు నిలబడి పోతున్నాయని, సర్వీసు రోడ్డు పక్కన కాల్వల నుంచి నీళ్లు సక్రమంగా వెళ్లడంలేదని, తదితర సమస్యలను పరిష్కరించాలని హైవే అధికారులను అడిగారు. అందుకు సంబంధించిన పూర్తి వివరాలను తమకు లిఖిత పూర్వకంగా అందజేయాలని వారు నాయకులను కోరారు. పబ్లిక్ టాయ్‌లెట్లు నిర్మాణాన్ని పూర్తిచేసుకోవాలన్నారు.

రాగి వైరు చోరీపై కేసు

బల్లికురవ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వల్లాపల్లి గ్రామ పొలాల్లో ఈ నెల 4వ తేదీన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో ఉన్న రాగి వైరును గుర్తు తెలియని దొంగలు చోరీ చేసిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ జీవీ చౌదరి తెలిపారు. వల్లాపల్లి గ్రామంలో ఉన్న పంట పొలంలో ఏర్పాటు చేసిన 25 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి అందులోని వైరును తస్కరించారు. ఏఈ శ్రీనివాసరావుకు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు కరెంట్ సరఫరా నిలిపివేత

పంగులూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : పంగులూరు సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం రెండు గంటలపాటు కరెంట్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఏఈ అనిల్‌కుమార్ తెలిపారు. మరమ్మతుల దృష్ట్యా బుధవారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు సరఫరా ఉండదని తెలిపారు.



అది ఓ కుగ్రామం. ఆ ఊరికి చేరుకోవాలంటే రెండు కిలోమీటర్లు నడవాల్సిందే. గ్రామ జనాభాలో 90 శాతం మంది మూలిక వైద్యంలో సిద్ధహస్తులు. తమ పూర్వీకుల నుంచి వంశపారంపర్యంగా అబ్బిన ఈ వైద్యంతో పట్టాలేని వైద్యులుగా ఖ్యాతి గడిస్తుండగా నేడు వారి సంతానం వైద్య విద్యనభ్యశించి పట్టభద్రులైన వైద్యులుగా స్థిరపడ్డారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉంటూ మొలల చికిత్సలో ప్రత్యేక గుర్తింపు పొందారు. 70 మందికి పైగా ఎంబీబీఎస్, బీఏఎంఎస్, డీహెచ్ఎంఎస్, బీహెచ్ఎంఎస్ కోర్సుల్లో పట్టాలు పొంది వైద్యవృత్తిలో రాణిస్తున్నారు. తాళ్లూరు మండలం గంగపాలేనికి చెందిన ఆ వైద్యులపై ప్రత్యేక కథనం..

ఇంటికొక వైద్యుడు

- 70 మంది పట్టభద్రులైన వైద్యులతో ఆదర్శంగా నిలుస్తున్న గంగపాలెం
- 20 మంది ఎంబీబీఎస్ డాక్టర్లు

తాళ్లూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వెలుగువారిపాలెం పంచాయతీ గంగపాలెం (పొన్నగంటిపాలెం, తురకపాలెం)లో 400 మంది నివశిస్తున్నారు. వీరిలో 95 శాతం మంది ముస్లింలు. వంశపారపర్యంగా మూలికల వైద్యంలో అనుభవం ఉంది. ఈ వైద్యం ద్వారా మొలల వ్యాధిని నివారణలో పేరు పొందారు. దీన్నే వృత్తిగా ఎంచుకుని జీవనం సాగిస్తున్నారు. గ్రామంలో ప్రతి ఇంటికీ ఒకరిద్దరు మొలల చికిత్స వైద్యనిపుణులున్నాన్నారు. వీరు దేశ, విదేశాల్లో పేరు ప్రఖ్యాతలు పొందారు. వైద్యరంగం విస్తృతంగా వ్యాప్తిచెందిన నేటికాలంలో తమకు తెలిసిన వన మూలికలతో వైద్యం చేస్తూ వృత్తిని దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నారు. మొలల వ్యాధిని మూలికల మందులతో నయం చేస్తున్నారు. ఈ గ్రామస్తులు హైదరాబాద్, తెలంగాణా, కర్నాటక, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా, బీహర్, ముంబాయి, కోల్‌కతా, విశాఖపట్నం, కడప, అనంతపురం, రాజస్థాన్ వంటి ప్రాంతాల్లో ఉండి పట్టు సాధించారు. గ్రామానికి చెందిన షేక్ లాల్ కర్నూలు జనరల్ ఆసుపత్రిలో ఎండీగా పని చేస్తున్నారు. గ్రామంలో తండ్రుల చేస్తున్న వైద్యవృత్తిని ఆదర్శంగా తీసుకుని యువకులు ఎంబీబీఎస్, డీఏఎంఎస్, బీఏఎంఎస్, డీహెచ్ఎంఎస్, బీహెచ్ఎంఎస్ కోర్సుల్లో పట్టాలు పొంది తమ కల నెరవేర్చుకున్నారు. సోహెల్, లాల్‌బాలాజీ, శిరాజుద్దీన్, మీరాజుద్దీన్, లాల్, మెబిన్, ఆరిఫ్, సద్దామ్, షేక్ రఫీలతో పాటు దాదాపు 16 మంది ఎంబీబీఎస్ పట్టభద్రులు కాగా మరో నలుగురు ఎంబీబీఎస్ విద్యనభ్యశిస్తున్నారు. దాదాపు 50 మంది, డీఏంఎస్, బీఏఎంఎస్, బీఏఎంఎస్, డీహెచ్ఎంఎస్, బీహెచ్ఎంఎస్, డీయూఎంఎస్, బీపీటీ పట్టభద్రులుగా ఉన్నారు.

నాన్న స్ఫూర్తితో వైద్య విద్య పూర్తి చేశా



పూర్వం నుంచి మా పెద్దలు మూలికల వైద్యులు. మా నాన్న తెలంగాణా రాష్ట్రంలో స్థిరపడ్డారు. నాటు వైద్యంలో పట్టాలేకున్నా అనుభవంతో వైద్యసేవలు చేస్తున్నారు. నేను ఎంబీబీఎస్ పూర్తి చేసి జడ్చర్లలో వైద్యుడిగా పనిచేస్తున్నాను.

- డాక్టర్ ఎస్.శిరాజుద్దీన్, ఎంబీబీఎస్

వైద్య సేవలు చేయటం సంతోషకరం



వైద్యవృత్తిని చేపట్టి ప్రజలకు వైద్య సేవలు చేయటం సంతోషకరంగా ఉంది. మాది చిన్న గ్రామమైనా ఎక్కువ మంది వైద్యులున్నారు. కర్నూలు జిల్లా ఆదోనిలో వైద్యాధికారిగా పని చేస్తున్నాను. మా పెద్దలు బీఏఎంఎస్, డీఏఎంస్ విద్యను అభ్యసించి వైద్యులుగా ఉండగా మేం పట్టుదలతో చదివి దాదాపు 16 మంది ఎంబీబీఎస్ పూర్తి చేసి వివిధ ప్రాంతాల్లో వైద్యులుగా స్థిరపడ్డాం.

- డాక్టర్ షేక్ లాల్, ఎంబీబీఎస్

ఏంటీ న్యూసెన్స్?

- భూ సమస్యపై వచ్చిన బాధితులపై తహసీల్దార్ మండిపాటు
- సచివాలయ సిబ్బందిని కలిస్తే వారూ అంతే..


తహసీల్దార్ కార్యాలయం

సంతనూతలపాడు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : 'ఏంటా ఆ న్యూసెన్స్ ఏంటీ మాకు ఆ...' అంటూ సంతనూతలపాడు మండల తహసీలాందర్ ఓ గ్రామ వీఆర్వోపై ఫోన్‌లో అగ్గిమీద గుగ్గిలం అయ్యారు. 'ఉద్యోగాలు చేయాలంటే తలనొప్పిగా ఉంది. ఏంటి మాకు ఈ దరిద్రం' అంటూ కారాలు మిరియాలు నూరారు. మండలంలోని పి.తక్కెళ్లపాడుకు చెందిన షేక్.రహమత్‌బి తెనాలి పట్టణంలో ఉంటోంది. అయితే పి.తక్కెళ్లపాడులో తనకున్న 0.77 సెంట్లభూమి పట్టాదారు పాస్‌పుస్తకంలో ఉందిగానీ, ఆన్‌లైన్‌లో వేరేవారి పేరు మీద ఉంది. దీంతో రహమత్‌బీ ఇటీవల జరిగిన గ్రామసభల్లో అర్జీ ఇవ్వడంతో రెవెన్యూ సిబ్బంది ఆమెకు ఫోన్ చేశారు. మీరు వచ్చి సర్వే కొలతలకు నమోదు చేసుకోవాలని ఫోన్‌లో తెలిపారు. రహమత్‌బీ వారం తర్వాత గ్రామంలోని సచివాలయంలో రెవెన్యూ సిబ్బంది కలవగా, తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లమని సూచించారు. రహమత్‌బీ ఒంగోలులో ఉన్న తన కూతురిని తీసుకుని మంగళవారం సంతనూతలపాడు తహసీల్దార్‌ను కలిసేందుకు వచ్చారు. కార్యాలయంలో పెద్ద హడావిడి లేకున్నా వారిని కార్యాలయం బయట అటెండర్ గంటన్నరకుపైగా వేచి ఉంచేలా చేశారు. దీంతో ఓపిక నశించి వారు తహసీల్దార్ గది లోపలకి వెళ్లి ఆమెతో మాట్లాడే ప్రయత్నం చేశారు. తహసీల్దార్‌తో మాట్లాడిన తర్వాత బయటకు వచ్చిన బాధితులతో ఆంధ్రజ్యోతి విలేకరు మాట్లాడగా 'నా దగ్గరకు ఎవరు పంపించారు? సచివాలయంలో రెవెన్యూ సిబ్బందిని కలవాలి' అని తహసీల్దార్ చిర్రుబుర్రులాడినట్టు వారు వాపోయారు. పి.తక్కెళ్లపాడులోని సచివాలయ సిబ్బందిని కలిస్తే 'తహసీల్దార్ దగ్గరకు నిన్నెవరు వెళ్లమన్నారు?' అంటూ బాధితులపై సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేశారు.

అలాంటిదేమీ లేదు

రహమత్‌బీ తమ సమస్యను తనకు తెలపడంతో సబ్‌డివిజన్ చేయించుకోవాలని సర్వేరును, వీఆర్వోను కలవాలని సూచించాను. గ్రామాల్లో భూ సమస్యలకు సంబంధించి ఎవరైన కార్యాలయానికి వస్తే వారితో స్నేహపూర్వకంగా ఉంటున్నాం. వారి సమస్యలపై అవసరమైతే నిత్యం గ్రామాల్లో ఉంటూ క్షేత్రస్థాయిలో పరిశీలించి వారి సమస్యలు పరిష్కరించేలా విధులు నిర్వహిస్తున్నాం. ప్రజలపై చిర్రుబుర్రులాడటం లాంటిదేమీ లేదు.

- తహసీల్దార్, సంతనూతలపాడు

నాకు ఆరోగ్యం సరిగా లేదు

నాకు ఆరోగ్యం సరిగా లేదు. గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నాను. నాకు ఉన్న భూమి ఆన్‌లైన్‌లో వేరేవారి పేరుపై ఉంది. అందుకే తహసీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చాను. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్దకు వస్తే పి.తక్కెళ్లపాడు సచివాలయం వద్దకు వెళ్లమన్నారు. అక్కడికెళ్లితే వారు కోప్పడ్డారు. మేము చదువుకోనివాళ్లం. ఎవరిని అడగాలో, ఎవరిని అడగకూడదో మాకేం తెలుసు. మా సమస్యను పరిష్కారిస్తే చాలు.

-రహమత్‌బీ, పి.తక్కెళపాడు



విచారణను నీరుగార్చే ప్రయత్నం

- అవినీతి అధికారిని సస్పెండ్ చేయాలి
- రుద్రవరం గ్రామస్థులు డిమాండ్


గ్రామస్థులతో మాట్లాడుతున్న ఈవోఆర్డీ రమణమ్మ

సంతనూతలపాడు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రుద్రవరం పంచాయతీలో జరిగిన అక్రమంపై విచారణను నీరుగార్చే ప్రయత్నం జరుగుతోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మంగమూరు పంచాయతీ కార్యదర్శి ప్రతాప్‌కుమార్ ఇన్‌చార్జిగా పనిచేసి అక్రమంగా నిధులు డ్రా చేయడంపై విచారణ సాగుతోంది. గత బుధవారం నుంచి ఈవోఆర్డీ రమణమ్మ విచారణ చేపట్టారు. ఈ క్రమంలో గత ప్రభుత్వ హయాంలో కూకట్లకోటయ్య నగర్‌లో అవసరం లేకున్నా గ్రామ సర్పంచ్ మట్టితోలి వాటికి 2 వేలు ట్రిప్పులు తోలినట్టు రికార్డు చేయడంపై మంగళవారం ఈవోఆర్డీ రమణమ్మ విచారణలో గుర్తించారు. నాడు అవసరం లేకుండా మట్టి తోలుతుంటే మీరేం చేస్తున్నారని ఆమె గ్రామస్థులను ప్రశ్నించారు. తాము చెప్పినా వారు వినలేదని గ్రామస్థులు అన్నారు. పంచాయతీ కార్యదర్శి ప్రతాప్‌కుమార్ విషయంలో గ్రామస్థులు, నాయకులు ఈవోఆర్డీ రమణమ్మను ప్రశ్నించగా ఏదో ఒకటి చేద్దాంలెండీ.. దానిని ఎందుకు అంతగట్టిగా పట్టుకున్నారని ఆమె అనడంతో పంచాయతీ కార్యదర్శిపై విచారణను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్థులు మండిపడ్డారు. సరైన విచారణ జరగకుంటే కలెక్టర్‌కు మళ్లీ ఫిర్యాదు చేస్తామని తెలిపారు. సర్పంచ్ చెక్‌పవర్ రద్దుచేసి, అవినీతి అధికారిని సస్పెండ్ చేయాలని వాళ్లు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శి ప్రతాప్‌కుమార్ విషయంలో జరుగుతున్న విచారణపై ఈవోఆర్డీ రమణమ్మను వివరణ కోరగా గురువారం పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని, విచారణ నీరుగార్చే ప్రయత్నమంటూ ఏమి లేదని, నిష్పక్షపాతంగా విచారణ చేసి నివేదికను ఉన్నాతాధికారులకు అందజేస్తామని ఆమె తెలిపారు.

స్నేహితురాలి మరణం తట్టుకోలేక వివాహిత ఆత్మహత్య


మృతి చెందిన జ్యోత్స్న

నాగులుప్పలపాడు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఇంటి పక్కనే నివసించే స్నేహితురాలు అకాల మరణం చెందటంతో ఓ వివాహితురాలు మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడింది. నాగులుప్పలపాడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఈదుమూడి గ్రామానికి చెందిన కొండ్రగుంట రాజశేఖర్, జ్యోత్స్న దంపతులు ఆరు నెలల క్రితం వరకు హైదరాబాద్‌లో నివశించారు. అక్కడ వారి ఇంటి పక్కనే నివశించే ఓ యువతితో జ్యోత్స్న(23)కు స్నేహబంధం ఏర్పడింది. ఈ క్రమంలో కొద్దిరోజుల క్రితం హైదరాబాద్‌లోని స్నేహితురాలు అకాల మరణం చెందింది. దీంతో స్నేహితురాలి మృతిని తట్టుకోలేక కొండ్రగుంట జ్యోత్స గత ఆదివారం ఈదుమూడిలోని స్వగృహంలో గడ్డి మందు తాగి అపస్మాకర స్థితిలోకి వెళ్లింది. కుటుంబసభ్యులు ఒంగోలులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందింది. పోలీసులు జ్యోత్స మృతదేహనికి రిమ్స్ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందించారు. కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ సుబ్బారావు తెలిపారు.

నేడు జిల్లాస్థాయి క్యారమ్స్ క్రీడాకారుల ఎంపిక

ఒంగోలు(రూరల్), నవంబరు26(ఆంధ్ర జ్యోతి): ఒంగోలు నగరం భాగ్యనగర్ నాలుగో లైన్‌లో గల బొమ్మరిల్లు అర్బన్ హోమ్‌లో బుధవారం ఉదయం 9గంటలకు జిల్లాస్థాయి బాల, బాలికల క్యారమ్స్ క్రీడాకారుల ఎంపికలు నిర్వహిస్తామని జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎండీ.హజీరబేగమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులకు అండర్-14, 17, 19 విభాగాల్లో పోటీలు జరుగుతాయని, క్రీడాకారులు తప్పక బర్త్, స్టడీ సర్టిఫికెట్‌లు తమ వెంట తీసుకురావాలని కోరారు.

అక్రమ కేసు ఎత్తివేతపై హర్షం

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : గత వైసీపీ ప్రభుత్వ హయంలో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేఆర్.సూర్యనారాయణపై పెట్టిన అక్రమ కేసును కూటమి ప్రభుత్వం ఎత్తివేయడం పట్ల ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నపురెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఒంగోలులోని సంఘ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పోరాడిన సూర్యనారాయణపై అక్రమంగా కేసులు బనాయించడమే కాకుండా అనేక ఇబ్బందులకు గురిచేశారని ఆయన ఆరోపించారు. ఈనేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు అక్రమ కేసులను ఎత్తివేశారని పేర్కొన్నారు. ఉద్యోగుల హక్కుల కోసం సంఘం ముందుండి పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి వరకుమార్, కోశాధికారి భాను, మసూద్‌అలీ, రంగారెడ్డి, శ్రీనివాసులు, రామ్మోహన్‌రావు, ఏసురత్నం, చంద్రశేఖర్, సురేమాన్, సురేష్, చెంచారావు, గాయత్రి, అనుపమ పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ పార్లమెంటరీ పార్టీ ఆఫీసు ప్రారంభం

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలోని పార్లమెంట్ భవన్‌లో మంగళవారం తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి హాజరయ్యారు. రాష్ట్రంలోని ఎంపీలతో కలిసి ఆయన వేడుకల్లో పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు.


వేడుకల్లో పాల్గొన్న ఎంపీ మాగుంట

అర్జీల పరిష్కారం బాధ్యత సబ్ కలెక్టర్, ఆర్డీవోలదే

- కలెక్టర్ అన్సారియా

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : తమ డివిజన్లలో మీకోసం అర్జీల పరిష్కారం బాధ్యత సంబంధిత సబ్‌కలెక్టర్, ఆర్డీవోలదేనని కలెక్టర్ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. అర్జీలను క్షేత్రస్థాయి అధికారులు పరిష్కరిస్తున్న విధానాన్ని ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ నుంచి సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడారు. మీకోసం అర్జీల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. గ్రామ స్థాయి సిబ్బంది ఇచ్చిన నివేదికలను తహసీల్దార్, మండల స్థాయి నుంచి వచ్చిన నివేదికలను సబ్ కలెక్టర్, ఆర్డీవోలు పరిశీలించకుండడా యధాతథంగా ఆమోదించకూడదని చెప్పారు. మీకోసం అర్జీల్లో దాదాపు 90శాతం రెవెన్యూ సమస్యలే ఉన్నందున సమస్య తీవ్రతను బట్టి అవసరమైతే క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిస్థితిని పరిశీలించాలన్నారు. గడువులోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. కోర్టు కేసులకు సంబంధించిన వకాలత్, కౌంటర్, రివ్యూ పిటీషన్లు సకాలంలో దాఖలు చేయాలన్నారు. ఆయా విషయాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం జేసీ గోపాలకృష్ణ మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన గ్రామ సభల్లో సర్వే, రెవెన్యూ అంశాలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి వాటికి సంబంధించిన డేటాను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలను సర్వేశాఖ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని చెప్పారు. పొలాలకు వాటర్ ట్యాక్స్ మాడ్యూల్ నిర్వహణపైనా అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో చినఓబులేషు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, లోకేశ్వరరావు, సర్వేశాఖ సహాయ సంచాలకులు గౌస్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

జిల్లాలో ప్రారంభమైన దేశ్‌కి ప్రకృతి పరిరక్షణ అభియాన్ మాసోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. మంగళవారం రాత్రి స్థానిక కలెక్టర్ చాంబర్‌లో ఈ పోస్టర్లను విడుదల చేశారు. ఈనెల 26నుంచి వచ్చేనెల 25 వరకు జరగనున్న మాసోత్సవాలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఆయూష్ ప్రాంతీయ జోన్-3 సంచాలకులు డాక్టర్ పద్మజాతి, సీనియర్ వైద్యాధికారి ఎం.భ్రమరాంబ, జిల్లా కో ఆర్డినేటర్ ఆర్.శంకుతల పాల్గొన్నారు.

స.హ.చట్టం డాక్యుమెంటేషన్ ఆవిష్కరణ

సమాచార హక్కు చట్టం-5పై మండల స్థాయిలో నిర్వహించిన అవగాహన సదస్సుల డాక్యుమేంటేషన్‌ను కలెక్టర్ తమీమ్ అన్సారియా స్థానిక కలెక్టర్ చాంబర్‌లో మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


ప్రమాణస్వీకారం చేస్తున్న కార్యవర్గసభ్యులు

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

ఒంగోలు విద్య, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): యూటీఎఫ్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఒంగోలులో ఆది, సోమవారాల్లో జరిగిన స్వర్ణోత్సవ మహాసభలకు జిల్లా అధ్యక్షుడు ఓ.వీరారెడ్డి అధ్యక్షత వహించారు. మహాసభల అనంతరం యూటీఎఫ్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షుడుగా ఎస్ రవి, అధ్యక్షుడిగా షేక్ అబ్దుల్‌హై, సహాధ్యక్షుడుగా ఐవీ.రామిరెడ్డి, సహాధ్యక్షురాలుగా జి.ఉమామహేశ్వరి, ప్రధానకార్యదర్శిగా డి.వీరాంజనేయులు, కోశాధికారిగా ఎస్.చిన్నస్వామి, కార్యదర్శులుగా నల్లూరి వెంకటేశ్వరరావు, ఎం.బాలరాజు, బి.శ్రీరాములు, టి.రాజశేఖర్, పి.బాలవెంకటేశ్వర్లు, బి.బాలునాయక్, ఎ.సురేష్, టి.రమణారెడ్డి, కె.వెంకయ్య, ఎం.సత్యనారాయణరెడ్డి, మీనిగ శ్రీను, పి.వెంకటేశ్వర్లు, సీహెచ్.ప్రభాకర్‌రెడ్డి, ఎం.సంధ్యారాణి, రాష్ట్ర కౌన్సిలర్లుగా షేక్ అబ్దుల్‌హై, డి.వీరాంజనేయులు, వీరారెడ్డి, పి.రాజసులోచన, ఎస్.ఉమామహేశ్వరి, ఎస్‌కే.ఖాజారహమతుల్లా, బీవీ.నరసింహరావు, జి.కోటేశ్వరరావు, జె.కేశవరాజు, పి.రమణారెడ్డిలను ఎన్నుకున్నారు. జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులుగా ఎం.రాము(కన్వీనర్‌గా) ఎస్.శ్రీనివాసులు, బి.బుజ్జిబాబు, టి.వెంకటేశ్వర్లు, ఆర్.శ్రీనివాసరెడ్డి, పి.చలమయ్య, వి.ఆనందకుమార్‌తో పాటు మరో 16 మందిని కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం అట్టహాసంగా జరిగింది. కార్యక్రమంలో రాష్ట్రప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్.ప్రసాద్, పూర్వపు రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మట్టి అక్రమ తవ్వకాలను అడ్డుకుంటాం : తహసీల్దార్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

తాళ్లూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తూర్పు గంగవరం సమీపాన గల తిప్పబీడు నుంచి అక్రమంగా మట్టి తవ్వకాలు జరగకుండా చర్యలు చేపట్టినట్టు తహసీల్దార్ కె.సంజీవ రావు తెలిపారు. మంగళవారం 'మట్టి.. కొల్లగొట్టి..' శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై జిల్లా కలెక్టర్ స్పందించారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని మైనింగ్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. తిప్పబీడును తహసీల్దార్ పరిశీలించి కలెక్టర్ అన్సారియాకు నివేదిక అందజేశారు. నాగంబొట్లపాలెం సర్వేనంబర్ 229లో భూమి బీడు భూమిగా ఉందని పేర్కొన్నారు. అక్రమ మట్టి తవ్వకాలు జరుగకుండా పూర్తి స్థాయిలో టీమ్‌ను ఏర్పాటుచేసి నిరాటంకంగా తనిఖీలు నిర్వహిస్తామని జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి టి.రాజశేఖర్ తెలిపారు. సదరు ప్రాంతాన్ని పరిశీలించారు. అక్రమంగా మట్టి తరలించ కుండా తగు చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

పలు శాఖలు అధికారులు, సంస్థలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహణ

ఒంగోలు కలెక్టరేట్/ఒంగోలు కార్పొరేషన్/ ఒంగోలు విద్య/ ఒంగోలు రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం పలు శాఖలు అధికారులు, సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.

- స్థానిక కలెక్టరేట్ ఎదురుగా ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత బహుజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కరవది సుబ్బారావు, చావలి సుదాకర్‌రావు, పేరయ్య, ఆనంద్, బి.రఘురాం, డాక్టర్ సుధాకర్, దాసరి సుందరం, బాబురావు, లక్ష్మీనారాయణ, రవి, ఎరజర్ల రమేష్, డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, మిడసల మల్లికార్జునరావు, పాటిబండ్ల సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

- స్థానిక ఆంధ్రకేసరి యూనివర్శిటీ సమావేశపు హాలులో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డీవీఆర్.మూర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజమోహన్‌రావు, సోమశేఖర్, అంచుల భారతీదేవి, ఆర్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

- స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని అంబేడ్కర్ చిత్రపటానికి నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరి రవిబాబు, నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కుప్పం ప్రసాద్, కటారి శంకర్, డీఎస్.క్రాంతి కుమార్, సీఎం.వెంకటేశ్వరరెడ్డి, ఇమ్రాన్, ప్రవీణ్‌కుమార్, కరుణాకర్, రొండ అంజిరెడ్డి, రవీంద్రరెడ్డి, కాటిర సంజీవ్, నాగూర్, రమేష్, వెంకయ్యనాయుడు, భాస్కర్, తేళ్ళ విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

- రాజ్యాంగ దినోత్సవాన్ని స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో లక్ష్మీప్రసన్న అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించి అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.



ఒంగోలులోని గ్రంథాయలంలో సిబ్బంది, పాఠకుల నివాళి



వైసీపీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు



ఒంగోలులో దళిత సంఘాల నివాళులు

- స్థానిక మంగమూరు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ వై.సత్యనారాయణరెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో టి.రాజేంద్రబాబు, టి.రాజశేఖర్ రెడ్డి, ఎం.రవితేజ, ఎస్‌కే.నిరోషా, ఆర్.జోసఫ్, పూర్ణచంద్రరావు, కె.రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

- డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో స్థానిక మిరియాలపాలెంలోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నూకతోటి రవికుమార్, బి.శ్రీనివాసరావు, ఎల్.రాజు, ఉబ్బా అశోక్, నూకతోటి శరత్‌బాబు, జోగి శ్రీనివాసరావు, రాంజీ పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో..

రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిబ్బంది, పాఠకుల చేత ప్రతిజ్ఞ చేయించారు. డిప్యూటీ లైబ్రేరియన్ కోటేశ్వరి, అసిస్టెంట్ లైబ్రేరియన్ సంపూర్ణ, డి.సందీప్, జి.శాంసన్, కె.కృష్ణవేణి, వై.మృదుల్‌కుమార్ పాల్గొన్నారు.

వాణిజ్యపన్నులశాఖ కార్యాలయంలో..

వాణిజ్యపన్నులశాఖ కార్యాలయ ఆవరణలో ఏపీ వాణిజ్య పన్నులశాఖ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా అసోసియేషన్ నెల్లూరు డివిజన్ అధ్యక్షుడు జాజుల నరసింగరావు, కార్యదర్శి సుజాతబాయి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యానాది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయడంపై హర్షం వ్యక్తం చేశారు.

ఒంగోలు మండలంలో..

రాజ్యాంగ దినోత్సవాలను మంగళవారం ఒంగోలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఒంగోలు ఎంపీడీవో కార్యాలయంలోను, కరవది జడ్పీ హైస్కూలు, రామాలయం దగ్గర రాజ్యాంగ దినోత్సవాలను పురస్కరించుకుని అంబేడ్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో యు.శేషుబాబు, ఈవోఆర్డీ ఎ.బాలచెన్నయ్య, హెచ్ఎం రవికుమార్, పంచాయతీ కార్యదర్శి పూర్ణచంద్రరావు, సీపీఐ నాయకుడు గద్దల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

సంతనూతలపాడులో..

సంతనూతలపాడు: మండలంలోని ఆయా గ్రామాల్లో పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో రాజ్యాంగ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మండల కార్యాలయంలో ఎంపీడీవో సురేష్‌బాబు సమక్షంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. స్థానిక అంబేడ్కర్‌భవన్ వద్దను అంబేడ్కర్ విగ్రహానికి మాజీమంత్రి మేరుగ నాగార్జున పూలమాలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.విజయ, జడ్పీటీసీ డి.రమణమ్మ పాల్గొన్నారు.

మద్దిపాడులో..

మద్దిపాడు: రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం మద్దిపాడులో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ వాకా అరుణ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు పైన ప్రభాకర్, బొమ్మల దేవదాసు, ఎంపీడీవో వి.జ్యోతి, తహసీల్దార్ సృజన్‌కుమార్, అజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

నాగులుప్పలపాడులో..

నాగులుప్పలపాడు: రాజ్యాంగ దినోత్సవాన్ని ఎంపీడీవో వై.మహాలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సింగరాయకొండలో..

సింగరాయకొండ: రాజ్యాంగ అవతరణ దినోత్సవాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో డి.జయమణి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠికలోని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏవో జీవీ కృష్ణారావు, ఏపీవో సుధాకర్‌రావు, ఏపీఎం భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొండపిలో..

కొండపి/పొన్నలూరు: రాజ్యాంగ అవతరణ దినోత్సవాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీడీవో రామాంజనేయులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో మహాలక్ష్మీ, మండల పరిషత్ కార్యాలయ ఏవో రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. ఇక పొన్నలూరులో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీడీవో సుజాత పూలమాల వేసి నివాళులర్పించారు. ఈవోపీఆర్డీ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మద్దిపాడులో ఎంపీపీ, అధికారుల నివాళి



సంతనూతలపాడులో..



కరవది రామాలయం దగ్గర..

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఆహ్వానం



కలెక్టర్ అన్సారియాకు బొకేను అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

సంతనూతలపాడు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడు జడ్పీ హైస్కూల్లో డిసెంబరు 5 నుంచి 8 వరకు జరగనున్న సూదనగుంట కోటయ్య చౌదరి, ఆదిలక్ష్మి మెమోరియల్ 71వ ఆంధ్ర సీనియర్ పురుషులు, మహిళల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కలెక్టర్ తమీమ్ అన్సారియాను ఆహ్వానించారు ఒంగోలులో ఈమేరకు కలెక్టర్‌ను జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి ఆహ్వానపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుర్రా భాస్కరరావు, ఛైర్మన్ ఎస్.చంద్రమోహన్‌రెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ సురేష్‌బాబు, కోఆర్డినేటర్ శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలు, చిన్నారులకు రక్షణ కల్పించాలి

సంతనూతలపాడు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మహిళలకు, చిన్నారులకు రక్షణ లేకుండా పోయిందని, ప్రతీరోజు ఏదోఒక చోట అత్యాచారాలు, ఆకృత్యాలు జరుగుతున్నాయని ఐద్వా మండల అధ్యక్షురాలు బి.పద్మ అన్నారు. ఆరోపించారు. మంగళవారం హింసావ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగమూరులోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు, చిన్నారులకు రక్షణ కల్పించా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నాగూర్‌బి, మస్తాన్, ఎ.రమణమ్మ, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్‌లో విద్యార్థుల ప్రతిభ



విజేతలతో డైరెక్టర్ జగదీష్

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 68వ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో ఒంగోలుకు చెందిన హైదరాబాద్ పబ్లిక్ స్కూలు విద్యార్థులు ప్రతిభ చాటినట్లు స్కూలు డైరెక్టర్ ఎస్.జగదీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల అనంతపురంలో మూడు రోజులపాటు జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్‌లో అండర్-14 కరాటేలో ఎం.నిఖిల్‌సాయి బ్రాంజ్ మెడల్ సాధించగా, గుంటూరులో జరిగిన ఓపెన్ చాంపియన్‌షిప్ కరాటే పోటీలలో హర్షిత ద్వితీయ స్థానంలో విజయం సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన నిఖిల్ సాయి, హర్షితలను, కోచ్ జి.అనీల్ కుమార్‌లను పాఠశాల తరుపున అభినందించినట్లు ఆయన తెలియజేశారు.

డ్రైనేజీ కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలి : కమిషనర్



కాలువను పరిశీలిస్తున్న కమిషనర్

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): నగరంలోని డ్రైనేజీ కాలువల్లో పూర్తిస్థాయిలో పూడిక తీత పనులు చేపట్టాలని, వర్షం నీరు రోడ్లపైకి నిలబడకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ కమిషనర్ వెంకటేశ్వరరావు శానిటరీ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలో పర్యటించిన ఆయన పలు ప్రాంతాల్లో కనీసం కాలువల్లో పూడిక తీయకపోవడాన్ని గుర్తించారు. దీనిపై కమిషనర్ శానిటరీ సిబ్బందిపై సీరియస్ అయ్యారు. నగరంలో అత్యధికంగా కాలువల్లో పూడిక తీత పనులు జరగడం లేదన్నారు. త్వరలోనే అన్ని డివిజన్లలో పూడిక తీయని కాలువలు గుర్తించి, టెండర్లు పిలిచి పనులు చేపడతామని చెప్పారు. కాలువల్లో నీరుపారే వీలు లేని కారణంగా నగరంలో చిన్న వర్షం కురిసినా రోడ్లపై నీరు నిలబడతుందని తెలిపారు. ఇకపై అలాంటి సమస్య రాకుండా మురుగు పారుదల మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్మికులు, సెక్రటరీలు, ఇన్‌స్పెక్టర్లు పూర్తి స్థాయిలో పూడికతీత పనులు చేపట్టాలని ఆదేశించారు.

క్రీడా దుస్తుల పంపిణీ



క్రీడా దుస్తులను అందజేస్తున్న దాత

మద్దిపాడు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): గుండ్లాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన పల్లకి సత్యనారాయణరెడ్డి మంగళవారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. నంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. పీడీ మాధవి, ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతికి చేయూతనివ్వడం అభినందనీయమన్నారు.

నేడు అయ్యప్పస్వామి పడిభజన

ఒంగోలు కల్చరల్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరం కొత్తపట్నం బస్టాండ్‌లోని శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానం వద్ద ఉన్న శ్రీఅయ్యప్ప దేవస్థానం దగ్గర బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి పడి పూజోత్సవం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ ఛైర్మన్ కాశె వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పడి పూజకు నగరంలో అయ్యప్ప, భవానీ, శివ స్వాములు, భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

జాతీయ కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ రామచంద్రారెడ్డి

ఒంగోలు కల్చరల్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరం రామ్‌నగర్‌లోని బీఆర్.ఒలంపియాడ్ విద్యార్థులు గుంటూరులో జరిగిన అమరావతి ఓపెన్ చాలెంజ్-2024 జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటారు. ప్రథమ, ద్వితీయ బహుమతులను పొందినట్లు పాఠశాల చైర్మన్ ఎం.రామచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక పాఠశాల ఆవరణలో కరాటే మాస్టర్ వై.వెంకట్‌రెడ్డిని, బహుమతులు సాధించిన విద్యార్థులు బి.నిహారిక, డి.దయాసాగర్, యు.బాలవేంకటసుధీర్‌రెడ్డి, పి.సహస్రవేదగీతిక, కె.కారుణ్యశ్రీ, పి.వేణుశ్రీ, ఎస్.హరీష్, బి.హృధికరెడ్డి, డి.సమన్విత, ఎం.ధనుష్క, షేక్ ఫౌజియాలను ప్రిన్సిపాల్ కె.దిలీప్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులతో కలిసి ఆయన అభినందించారు.

రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ఒంగోలు(రూరల్), నవంబరు26(ఆంధ్రజ్యోతి): వ్యవసాయశాఖ అధికారులు తెలిపిన ప్రకారం రైతులు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని ఏడీఏ బి.రమేష్‌బాబు పేర్కొన్నారు. ఒంగోలు మండలం దశరాజుపల్లి, త్రోవగుంట గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంట పొలాలను పరిశీలించారు. పొగాకుకు ప్రత్యామ్నాయంగా శనగ, మినుము, మొక్కజొన్న పంటలు సాగు చేసుకోవాలని రైతులుకు సూచించారు. కార్యక్రమంలో ఏవో జి.కిషోర్‌బాబు, ఏఈవోలు రామకృష్ణారెడ్డి, ఆదిమూర్తి, వీఏవోలు నిశాంత్, అక్ష పాల్గొన్నారు.

మెప్మా అర్బన్ మార్కెట్‌కు విశేష స్పందన

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పొదుపు మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల అర్బన్ మార్కెట్‌కు విశేష స్పందన లభించింది. మంగళవారం ఒంగోలు నగరం అద్దంకి బస్టాండ్ సెంటర్‌లోని ఎన్టీఆర్ బొమ్మ సమీపంలో ఏర్పాటు చేసిన విక్రయాల కేంద్రాన్ని పీడీ టి.రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను తక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. తద్వారా అటు తయారీదారులకు, ఇటు కొనుగోలుదారులైన పొదుపు సభ్యులకు అర్బన్ మార్కెట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు, అమ్మకాలను విస్తృతపరిచేందుకు ఈనెల 26, 27 తేదీలలో రెండు రోజులపాటు ఏర్పాటు చేశామని చెప్పారు. వివిధ ఉత్పత్తులు, వస్త్రాలు, ఆభరణాలు, ఆహార పదార్థాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఐబీ ఫణికుమారి, ఎన్.జయకుమార్, కె.రాణి, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

దాతల ఔదార్యం మరువలేనిది



కాలువను పరిశీలిస్తున్న కమిషనర్

నాగులుప్పలపాడు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): దాతల ఔదార్యం మరువలేదని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శివనాగరాజ అన్నారు. నాగులుప్పలపాడు గ్రామానికి చెందిన ఉప్పుటూరి రమేష్ జ్ఞాపకార్థం ఆయన తల్లిదండ్రులు ఉప్పుటూరి సింగయ్య, సుగుణ దంపతులు స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలకు రూ.10వేల విలువ గల కుర్చీలు, ర్యాక్‌లు, కుక్కర్లు, ఆట వస్తువులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ శివనాగరాజ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన వస్తువులను అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రాజశేఖర్, అంజమ్మ, టీచర్లు రమా, జ్యోతి, పూర్ణిమ, దిల్షాబినిర్మల, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన జనజాతీయ దివస్ వేడుకలు



విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న గిరిజన సంక్షేమశాఖాధికారి

ఒంగోలు నగరం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): జనజాతీయ గౌరవ దివస్ వేడుకలు మంగళవారం ఘనంగా ముగిశాయి. స్వాంతంత్ర్య సమరయోధులు బిర్సాముండా 150వ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వం ఈ జనజాతీయ దివస్ వేడుకలను నిర్వహించింది. ఒంగోలులోని గిరిజనభవన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గిరిజన సంఘాల నాయకులు, వసతిగృహాల సంక్షేమ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి జగన్నాథరావు, గిరిజన నాయకుడు పేరం సత్యం తదితరులు పాల్గొన్నారు.

శనగ విత్తనాల అందజేత

టంగుటూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆలకూరపాడులో రైతులకు రాయితీపై శనగ విత్తనాలను మంగళవారం వ్యవసాయ సిబ్బంది పంపిణీ చేశారు. ముందుగా మండల వ్యవసాయాధికారి జి.స్వర్ణలత పొలం పిలుస్తోంది కార్యక్రమం గురించి వివరించారు. అనంతరం వరి పైరును పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.

పేదలకు దుప్పట్లు,చీరలు పంపిణీ



దప్పట్లు అందజేస్తున్న రవిశంకర్

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): దళిత హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఎదురు జరిగిన సెమీక్రిస్మస్ వేడుకల్లో పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిధిగా రవిశంకర్ గ్రూప్స్ అధినేత, జనసేన పార్టీ నాయకుడు కంది రవిశంకర్ హాజరయ్యారు. పేదలకు ప్రేమవిందు ఇచ్చిన అనంతరం చీరలు, దుప్పట్లను అందజేశారు. పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మాగుంట సుబ్బరామరెడ్డికి ఘన నివాళి



సుబ్బరామరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సుబ్బరామ్‌రెడ్డి



మాగుంట విగ్రహానికి నివాళులర్పిస్తున్న కూటమి నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎంపీ మాగుంట సుబ్బరామరెడ్డి 77వ జయంతి వేడుకలు ఒంగోలులో మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక రామనగర్‌లోని మాగుంట కార్యాలయంలో సుబ్బరామరెడ్డి చిత్రపటానికి ఆయన మనమడు సుబ్బరామ్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నెల్లూరు బస్టాండు, రైల్వేస్టేషన్ రోడ్డు, అద్దంకి బస్టాండు వద్ద ఉన్న సుబ్బరామరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు అయినాబత్తిన ఘనశ్యాం, తాతా ప్రసాద్, బెల్లం సత్యనారాయణ, కుప్పా రంగసాయి, ఆత్మకూరి బ్రహ్మయ్య, వసుపులేటి శ్రీనివాసరావు, కొత్రపాటి శ్రీనివాసరావు, రాజ్‌విమల్, వీసీరెడ్డి, నాదెండ్ల సుధాకర్, మారెళ్ళ వివేకానంద, కార్పొరేటర్లు చింతపల్లిగోపీ, నాగభూషణం, ఎద్దు శశికాంత్‌భూషణ్, గురుబ్రహ్మం, కాశిరెడ్డి, అయినాబత్తిన కృష్ణ, రావుల పద్మజ, అనంతమ్మ, నాళం నర్సమ్మ, చెరుకూరి ఆదిలక్ష్మి, అనిలాకుమారి, అనంతమ్మ, రాయపాటి సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.


సింగరాయకొండలో..

సింగరాయకొండ: పార్లమెంట్ మాజీ సభ్యుడు మాగుంట సుబ్బరామరెడ్డి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి టీడీపీ, జనసేన నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, న్యాయ విభాగం జిల్లా అధ్యక్షుడు సన్నెబోయిన శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షుడు రాజేష్, షేక్ నాసిర్, మున్నా, రఫీ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణలో పోలీసులే కీలకం : ఎస్పీ

ఒంగోలు(క్రైం), నవంబరు26 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ పరిరక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషించాలని ఎస్పీ ఏఆర్.దామోదర్ పిలుపునిచ్చారు. మంగళవారం రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని ఒంగోలులోని జిల్లా పోలీస్ కార్యాలయంలో రాజ్యాగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజ్యాగ పీఠికను చదివి పోలీసులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్, ఏవో రామ్మోహన్‌రావు, సీఐలు రాఘవేంద్రరావు, వి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

ప్రగడ కోటయ్యకు నివాళి



దుప్పట్లను పంపిణీ చేస్తున్న చైర్మన్, నాయకులు

చీమకుర్తి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి) : చేనేత బంధు ప్రగడ కోటయ్య వర్ధంతి వేడుకలను పద్మశాలీయ సేవాసంఘం ఆధ్వర్యంలో చీమకుర్తిలోని చేనేత సొసైటీ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రాజ్యలక్ష్మి, పద్మశాలీయ యువసేన రాష్ట్ర ప్రతినిధి గోపిశెట్టి రామాంజనేయులు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రగడ కోటయ్య విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. బీసీ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సోమా శేషాద్రి, పుల్లయ్య, సోమా యానాదిశెట్టి, అవ్వారి ఆదినారాయణ, తాటికొండ వెంకటనారాయణ, మర్రి లక్ష్మీనారాయణ, నలమోలు హరిప్రసాదరావు, దొంతు వెంకట్రావు, సోమయ్య పాల్గొన్నారు.

గ్రామాలను సమష్టిగా అభివృద్ధి చేసుకోవాలి

ఒంగోలు(రూరల్), నవంబరు26(ఆంధ్రజ్యోతి): గ్రామాలను సమష్టిగా అభివృద్ధి చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి కె.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ఒంగోలు మండలం యరజర్ల గ్రామంలో ఆయన పర్యటించారు. ఉపాధి పనులు, చెత్త సంపద కేంద్రం, పెరటితోటలు, పశువులషెడ్‌లను ఆయన పరిశీలించారు. గ్రామాల్లో చేపడుతున్న సీసీరోడ్ల పనులను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో శేషబాబు, ఏపీవో దుర్గాప్రసాద్, ఎంపీటీసీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలి

కొండపి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని సీఐ సోమశేఖర్ పోలీసు సిబ్బందికి సూచించారు. కొండపి సర్కిల్ పరిధిలోని గ్రామాలపై నిరంతర నిఘా కోసం ఆయన మంగళవారం కానిస్టేబుళ్లను కేటాయించారు. అనంతరం ఎస్సైలు, ఏఎస్సైలు, సిబ్బందితో మాట్లాడారు. అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని అందించి వాటిని అరికట్టడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.

మద్దాలికి జాతీయ ఆధ్యాత్మిక సేవారత్న పురస్కారం

ఒంగోలు కల్చరల్, నవంబఱ 26(ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీఅభయ కళా రాధన సాంస్కృతిక సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దాలి మాధవరావును హైదరాబాద్ ఎల్‌సీఈఎస్ ఫౌండేషన్ జాతీయ ఆధ్యాత్మిక సేవారత్న పురస్కారం అందజేశారు. మంగళవారం శ్రీకాళహస్తిలోని దేవస్థాన సాంస్కృతిక వేదికపై ఆయనకు మెమంటో, రజిత పతకం అందజేసి శాలువతో సత్కరించారు. ప్రముఖ నాట్య గురువు పావని, నిర్వాహకులు కె.బుచ్చేశ్వరరావులు మాధవరావు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సినీ నటి శ్వేత, శ్రావణి, ఇష్టంశెట్టి హనుమంతరావు, దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఖాతాదారులకు మెరుగైన సేవలు

- డిప్యూటీ జీఎం మన్మయ్‌పండాబ్



మాట్లాడుతున్న డిప్యూటీ జీఎం మన్మయ్‌పండాబ్

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అమరావతి సర్కిల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ మన్మయ్ పండాబ్ పేర్కొన్నారు. ఎస్‌బీఐ ఒంగోలు రీజియన్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎన్టీఆర్ కళాపరిషత్ హాలులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మారుతున్న కాలంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఖాతాదారులకు సంతృప్తికరమైన సేవలు అందజేస్తున్నట్లు తెలిపారు. వాట్సప్ బ్యాంకింగ్ ద్వారా సులభంగా సేవలు పొందవచ్చని చెప్పారు. ఇటీవల ఓటీపీ పరిమాణాన్ని ఎనిమిది నుంచి ఆరు అంకెలకు తగ్గించామన్నారు. ఖాతాదారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకొనేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ముద్ర, స్టాండప్ ఇండియా, అటల్ పెన్షన్ యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమాయోజన వంటి వాటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నామని చెప్పారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పలు అంశలు వివరించారు. కార్యక్రమంలో ఒంగోలు రీజనల్ మేనేజర్ గున్నేశ్వరరావు, ఆర్ఏసీపీసీ అసిస్టెంట్ జీఎం వెంకట్రావు, చీఫ్ మేనేజర్లు హారతి, ఎల్‌వీవీ.నాగేశ్వరరావు, వేదం రాజేష్‌బాబు, హెచ్‌ఆర్ మేనేజర్ నళినీకాంత్, ఆర్‌టీబీ సూపర్ వైజింగ్ చానల్ మేనేజర్ జానకిరామయ్య, స్థానిక మేనేజర్లు పి.వీరయ్య, కె.రామారావు, భవానిశంకర్‌పాత్రో, వివేక్, వేమజాల శ్రీనివాసరావు, సీహెచ్.శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, అవినాష్ పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



రాజ్యాంగ సంచిక, 75వ వార్షికోత్సవానికి గుర్తుచేసేలా విద్యార్థుల ప్రదర్శన

మార్కాపురం వన్‌టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ దినోత్సవాన్ని మార్కాపురం పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ విశిష్టతను తెలియజేసి ప్రతిజ్ఞ చేశారు. ఛైర్మన్ బాలమురళీకృష్ణ, కమిషనర్ నారాయణరావు, కౌన్సిలర్ నాలి కొండయ్య, టీడీపీ నాయకులు తాళ్లపల్లి సత్యనారాయణ, షేక్ మౌలాలి, పఠాన్ ఇబ్రహీం ఖాన్, మేడిద రంగస్వామి, పఠాన్ గులాబ్ ఖాన్, షేక్ మహమ్మద్ అలీ, పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. కమలా విద్యా సంస్థల్లో కరస్పాండెంట్ పెనుగొండ పవన్ కుమార్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. 75వ రాజ్యాంగ దినోత్సవంకు గుర్తుగా 75 సంఖ్య రాజ్యాంగం పుస్తకం ఆకారంలో విద్యార్థులు ప్రదర్శించారు. 500 అడుగుల జాతీయ జెండాతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. వివిధ రాష్ట్రాల ఆచార సాంప్రదాయాలు, మత సాంప్రదాయాలు, అంబేద్కర్ మతసామరస్య ప్రతీకగా వివిధ దుస్తులతో అలరించారు. బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం.చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు రాజ్యాంగ దినత్సోవం అక్షరాల రూపంలో ఆకృతి ఏర్పాటు చేశారు. ఎంఈవో శర్వాణి వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. సాయి బాలాజీ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ మస్తాన్ వలి, కరస్పాండెంట్ ఆధ్వర్యంలో రాజ్యాంగదినోత్సవం నిర్వహించారు. సీఎంఆర్ పాఠశాలలో కరస్పాండెంట్ జి.మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు.

పెద్ద దోర్నాల : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు వేడుకల్లో భాగంగా డా.బీఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎస్ సావిత్రి మాట్లాడుతూ హమారా సంవిధాన్, హమారా స్వాభిమాన్ నినాదాలతో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించాలని భారత ప్రభుత్వం సూచించిందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు విజయబాబు, జయసింహ, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవిజ్ఞాన సదస్సు



మాట్లాడుతున్న న్యాయాధికారి ఓంకార్

గిద్దలూరు టౌన్ : పట్టణంలోని కోర్టు ఆవరణలో మంగళవారం సాయంత్రం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి ఏ.ఓంకార్ మాట్లాడు తూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన దేశభక్తులను స్మరించుకోవడం మన కర్తవ్యమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు కష్టపడిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను నేటితరం గుర్తుపెట్టుకోవాలన్నారు. అందుకు గుర్తుగా జాతీయ న్యాయదినోత్సవం నేడు జరుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి సారా మేరీదానమ్మ, న్యాయవాదులు రాజశేఖర్‌రెడ్డి, సంగీతరావు, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సబ్‌కలెక్టర్

మార్కాపురం : దేశ ప్రజలందరికీ మార్గదర్శి భారత రాజ్యాంగమని మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్ అన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం భారత రాజ్యాంగదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ పరిపాలనాధికారి రవీంద్రారెడ్డి, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్ : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ చిరంజీవి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి మంగళవారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

త్రిపురాంతకం : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో డాక్టర్ ఎం.శ్రీనివాసరావు అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఐ జి.అస్సాన్, ఎస్సై శివబసవరాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి, ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో రాజ్‌కుమార్, ఏపీవో సుజాత లేళ్ళపల్లిలో రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొన్నారు.

పొదిలి : పొదిలి జూనియర్ సివిల్‌కోర్టులో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ న్యాయాధికారి, మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్ వి ప్రత్యూష పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాణ విశిష్టతను వివరించారు. న్యాయవాదులు షేక్ షబ్బీర్, డి రామారావు, జి శ్రీనివాసులు, జి సుజాత, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రగొండపాలెం రూరల్ : భారత రాజ్యాంగం ఆమోదించి 75 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ఎర్రగొండపాలెంలోని అంబేద్కర్ సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్‌అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని నివాళులు అర్పించారు. ఆయన అడుగుజాడల్లో యువత ముందుకు నడవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దొంత కిరణ్‌గౌడ్, జడ్పీటీసీ సభ్యుడు చెందూరి భాస్కర్ సర్పంచి అరుణబాయ్, మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తర్లుపాడు: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలలో 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌కే మౌలాలి, ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, తహశీల్దార్ విజయ్‌భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిద్దలూరు : రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి చర్మకారుల సంక్షేమ సమితి ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఈ సంఘం ప్రతినిధి మట్టిమల్ల పుల్లయ్య, కార్యదర్శి రంగయ్య, సభ్యులు పాల్గొన్నారు. ప్రజాసంకల్ప వేదిక కార్యాలయంలో వేదిక రాష్ట్రశాఖ అధ్యక్షులు మదిరె రంగసాయిరెడ్డి ఆధ్వర్యంలో రాచర్ల శాఖ గ్రంథాలయంలో గ్రంథపాలకుడు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

80 మందికి వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ఎర్రగొండపాలెం రూరల్ నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నల్లమల అటవీ ప్రాంతమైన ఇష్టకామేశ్వరి దేవి అమ్మవారి ఆలయ సమీపంలో నివాసం ఉంటున్న చెంచు, గిరిజన గూడెంలో మంగళవారం వైద్యశాఖ అధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వరనాయక్ 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన రోగులకు మందులు పంపిణీ చేశారు. చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరంలో ల్యాబ్ టెక్నీషియన్ జానారెడ్డి, ఏఎన్ఎం మాధవి లత, వెంకట రామయ్య, కొండయ్యలు పాల్గొన్నారు.

పొదిలిలో ఆక్రమణల తొలగింపు

- మళ్లీ ప్రారంభించిన అధికారులు
- ఇష్టానుసారం తొలగించడంపై వెల్లువెత్తిన విమర్శలు

పొదిలి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని రథం రోడ్డు పరిధిలో ఆక్రమణల తొలగింపును మున్సిపల్ అధికారులు మంగళవారం తిరిగి ప్రారంభించారు. నెలరోజులుగా పట్టణంలోని విశ్వనాథపురం, పెద్దబస్టాండ్, చిన్నబస్టాండ్ ప్రాంతాల్లో మురుగువాలువలపై అక్రమ నిర్మాణాల తొలగింపునకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో మిగిలిన పనులను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు మంగళవారం పోలీస్ బందోబస్త్ మధ్య తిరిగి ప్రారంభించారు.

స్వార్థంతో ఆక్రమణల తొలగింపు

పట్టణంలో ఆక్రమణలు తొలగింపులో మున్సిపల్ అధికారులు స్వార్థంతో వ్యవహరిస్తున్నారని పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. సిబ్బందికి, అధికారులకు పరిచయస్థులు ఉన్న ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించకుండా వదిలేసి మిగిలిన చోట్ల తొలగిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. బాలికల ఉన్నతపాఠశాల ముందు ఉన్న గదులను వదిలేసి ఇరువైపుల తొలగించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అదే విధంగా పెద్దబస్టాండ్ కూడలిలో తొలగించకుండా ఒకసైడు ఉన్న షాపులను తొలగించడం దారుణమని బాధితులు ఆరోపిస్తున్నారు. పోలీస్ పెట్రోల్‌బంక్ ఎదురుగా ఉన్న కొంత ప్రదేశాన్ని వదిలేయడం విమర్శలకు తావిస్తోంది. ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమానికి వ్యాపారులు స్వచ్ఛందంగా సహకరించినప్పుడు స్వార్థం లేకుండా తొలగించాలన్నారు అధికారులు అందరికి ఒకే న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.



ఎక్స్‌కవేటర్‌తో ఆక్రమణలు తొలగిస్తున్న అధికారులు



పూర్తిగా తొలగించకుండా వదిలేసిన గదులు

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

మార్కాపురం వన్‌టౌన్, నవంబరు 26 ఆంధ్రజ్యోతి: సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రూరల్ ఎస్ఐ అంకమరావు అన్నారు. స్థానిక కమలా హైస్కూల్‌లో విద్యార్థులకు మంగళవారం పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు. కరస్పాండెంట్ పవన్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ స్వరూప్ రంజన్ పాల్గొన్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. రెడ్డి మహిళా కళాశాలలో టూటౌన్ ఎస్ఐ రాజమోహన్‌రావు సైబర్ నేరాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. మహిళలు, చిన్న పిల్లలపై నేరాలు ఎక్కువయ్యాయన్నారు. విశృంకల పాశావికమైన ఆలోచనల విధానాల వలన ఇటువంటివి చోటు చేసుకుంటున్నాయని, వీటి కట్టడికి చట్టాల ద్వారానే కాక మానవుల మనస్సుల్లో మార్పు రావాలన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై అంకమ్మరావు

కొమరోలు : ప్రజలు సైబర్ నేరగాళ్ల చెప్పిన మాటలు నమ్మవద్దని గిద్దలూరు సీఐ రామకోటయ్య అన్నారు. స్థానిక కొమరోలు సర్వైట్ ఉన్నత పాఠశాలలో మంగళవారం గిద్దలూరు సీఐ రామకోటయ్య సైబర్ నేరాలు మరియు బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామ కోట య్య మాట్లాడుతూ ఇటీ వల సైబర్‌నేరాలు అధికమయ్యాయని, వాటిని అరికట్టేందుకు ప్రజలు సహకరించాలన్నారు. ఎస్సై వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం ఓటీపీలు చెప్పరాదన్నారు. బాలికలపై అత్యాచారాలకు పాల్పడటం, బాల్య వివాహల చేయడం, వారిని ప్రోత్సహించడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



వైపాలెంలో అవగాహన కల్పిస్తున్న సీఐ ప్రభాకరరావు

ఎర్రగొండపాలెం రూరల్ నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి దశ నుండి సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఎర్రగొండపాలెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ ప్రభకరరావు అన్నారు. మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పాఠశాల, కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ముబైల్ వాడుతున్న విద్యార్థులు ఎక్కువగా వాడరాదని అన్నారు. తెలియని యాప్, మెసెజ్‌ల లింక్‌లపై టచ్ చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పి. చౌడయ్య, ఎంఈఓ 2 మల్లు నాయక్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలో రాగితీగ చోరీ



దుండగులు ధ్వంసం చేసిన ట్రాన్స్‌ఫార్మర్

కొనకనమిట్ల, నవంబరు 26 (ఆంధ్ర జ్యోతి) : మండల కేంద్రం కొనకనమిట్లలో సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పగలగొట్టి రాగి తీగ చోరీ చేశారు. ఘటనకు సంబంధించి రైతులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రైతుల పొలాల్లో విద్యుత్ అధికారులు రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయగా, దానిని దొంగలు పగల కొట్టి అందులో ఉండే రాగితీగను ఎత్తుకెళ్లారు. మంగళవారం ఉదయం రైతులు పొలాలకు వెళ్ళిచూడగా ట్రాన్స్‌ఫార్మర్లను పగలగొట్టి అందులోని రాగి తీగను చోరీ చేశారు. ఈ చోరీపై విద్యుత్ అధికారులు పోలీసులకు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు రైతులు తెలిపారు.

28న మెగా జాబ్‌మేళా

మార్కాపురం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, మాగుంట రాఘవరెడ్డిల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సహకారంతో ఈ నెల 28న మెగా జాబ్‌మేళ నిర్వహించనున్నారు. స్థానిక సౌజన్య ఫంక్షన్‌హాలులో జరిగే ఈ కార్యక్రమంలో 100 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొననున్నారు. మొత్తం 6,500 ఉద్యోగాలకు కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలోని అన్ని మండలాల నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని కోరారు.

శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు



శ్రీవారి దర్శనం అనంతరం ఎమ్మెల్యే

మార్కాపురం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కందుల నారాయణ రెడ్డి, ఏలూరి సాంబశివ రావు, ముత్తుముల అశోక్ రెడ్డిలు మంగళవారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. వేకువ జామున వీఐపీ బ్రేక్‌లో ఎమ్మెల్యేలు కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి దర్శనానికి వెళ్లారు. దర్శన అనంతరం ఆలయ అధికారులు వేద ఆశీర్వచనం చేయించారు.

దివ్యాంగుల సమస్యలను పరిష్కరించండి

ఎర్రగొండపాలెం రూరల్ నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు తహసీల్దార్ బాలకిషోర్‌కు వినతిపత్రం అందజేశారు. మంగళవారం ఆ సమితి అవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య అధ్వర్యంలో పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, నివేశన స్థలాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి పెద్ద పాలంకయ్య, నియోజకవర్గ ప్రదాన కార్యదర్శి కనమాల కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు చెదూరి సుధాకర్, డి వెంకటనారాయణ, టి బ్రహ్మారెడ్డి, ఎస్ నాసర్ వలి, ఏ శ్రీను, టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

హోం మంత్రిని కలిసిన టీడీపీ నాయకులు



అనితను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

పెద్ద దోర్నాల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనితను స్థానిక టీడీపీ నాయకులు మంగళవారం కలిసి శాలువా కప్పి సత్కరించారు. కార్తీకమాసం సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులతో శ్రీశైలం దైవదర్శనానికి వెళ్లి తిరిగి అమరావతి వెళ్లే క్రమంలో స్థానిక చెక్‌పోస్టు వద్ద టీడీపీ నాయకులు ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో ఆ పార్టీ ముస్లిం మైనారిటీ నాయకుడు షేక్ సమ్మద్‌బాష, పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చంటి, సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, ఏర్వ మల్లికార్జున రెడ్డి, తాతిరెడ్డి,కే రాజేంద్ర, కే.దానం, ఏ.వెంకటేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యార్థికి సైకిల్ వితరణ

కొమరోలు, నవంబరు26(ఆంధ్రజ్యోతి): విద్యార్థికి స్కూలుకు వెళ్లేందుకు సైకిల్‌ను అందచేసినట్లు మండల టీడీపీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని తాటిచర్ల గ్రామానికి చెందిన విద్యార్థి బొమ్మిని మనోజ్ కుమార్‌కు మంగళవారం సైకిల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద కుటుంబాలకు అమ్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అనిల్ యాదవ్, శ్రీనివాసులు, బత్తుల రవి, పాల్వది, వెంకటేశ్వర్లు, బాలవెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ అందిస్తున్న హెచ్ఎం

మార్కాపురం వన్ టౌన్, నవంబరు 26, (ఆంధ్రజ్యోతి): స్థానిక పూల సుబ్బయ్య కాలనీలోని మున్సిపల్ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. చిలకల యల్లారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు బేస్తవారిపేట మండలం అక్కపల్లి ఎంపీటీసీ చిలకల బాలరంగారెడ్డి ఈ మెటీరియల్ బహూకరించారని ప్రధానోపాధ్యాయులు ఎస్‌ఎస్‌ఎల్ రవికుమార్ తెలిపారు. ఉపాధ్యాయుడు సుధాకర్ పదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు వివిధ బహుమతులు అందిస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణాలు ప్రారంభం

- రూ.30లక్షలతో ముత్తరాసుపల్లి గ్రామాభివృద్ధి



సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న బోనేని

కొమరోలు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముత్తరాసుపల్లి గ్రామంలో రూ.30 లక్షలతో సీసీ రోడ్ల పనులను టీడీపీ మండల అధ్యక్షుడు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామానికి నిధులు మంజూరయ్యాయన్నారు. రూ.30లక్షల నిధులతో ఎప్పుడూలేని విధంగా ఈసందర్భంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో డీఈ సుబ్బారెడ్డి, ఏఈ వీరయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



క్రీస్తుజననం రూపకం ప్రదర్శిస్తున్న చిన్నారులు

మార్కాపురం వన్‌టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఏబీఎం కాంపౌండ్‌లోని తెలుగు బాప్టిస్టు తెలుగుచర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ రెవరెండ్ పులుకూరి అమృత్‌తేజ్ వాఖ్యసందేశం అందించారు. సండే స్కూల్ విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అలరించాయి. మహిళ సమాజం చర్చి యువత ప్రత్యేక పాటలను ఆలపించారు. కమిటీ సభ్యులు క్రిస్మస్ కేక్ కట్ చేశారు. క్యాండీ లైట్ సర్వీస్ జరిపించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దేవరకొండ సామేల్, ఉపాధ్యక్షులు విడుదల కిరణ్, కార్యదర్శి పి.జయరావు, కోశాధికారి రామస్వామి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ రికవరీ



యువకుడికి సెల్ అందిస్తున్న ఎస్సై

ఎర్రగొండపాలెం రూరల్ నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : పట్టణానికి చెందిన యువకుడు ఇటీవల తన ముబైల్ పోగొట్టుకున్నాడు. తన ముబైల్ చోరీకి గురైందని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో ఎస్సై పి. చౌడయ్య టెక్నికల్ సిబ్బందితో ఆ మొబైల్ ఎక్కడ ఉందీ గుర్తించారు. రికవరీ చేసి మంగళవారం స్టేషన్‌లో ఆ యువకుడికి అందజేశారు. ఈ సందర్భంగా యువకుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

సమగ్ర సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

- పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో అధికారులు
- ఫసల్‌బీమాపై రైతులకు అవగాహన

మార్కాపురం రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మిరప, పత్తి పంటలలో సమగ్ర సస్యరక్షణ చర్యలతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని ఏవో శ్రీనివాసు లు సూచించారు. మండలంలోని జమ్మనపల్లి, కోలభీమునిపాడు గ్రామాలలో మంగళవారం ఆ గ్రామాల రైతులతో కలిసి 'పొలం పిలు స్తోంది' కార్యక్రమం నిర్వహించారు. మినుము, మొక్కజొన్న, మిరప వంటి పంటలకు డిసెంబర్ 15వ తేదీ వరకు రైతులు ఫసల్ బీమా నమోదు చేసుకునేందుకు తుదిగడువు గా నిర్ణయించినట్లు తెలిపారు. వరిపంటకు డిసెంబర్ 31వ తేదీ వరకు తుది గడువు ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వీఎస్ఏ సంధ్య ఆ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం : రైతులు కందిలో తెగుళ్ల నివారణకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏవో కే.నీరజ తెలిపారు. మండలంలోని రామసముద్రం, మిట్టపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో కలిసి కంది పంటను పరిశీలించారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కంభం : రబీ సీజన్‌లో మిరప పైరుకు ప్రభుత్వం దిగుబడి ఆధారిత పంటలబీమా చేస్తోందని ఉద్యానశాఖ అధికారి శ్వేత, వ్యవసాయ శాఖాధికారిణి స్వరూప రైతులకు సూచించారు. మంగళవారం కంభం మండలం యర్రబాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి పంటలబీమా చేస్తున్నారని, ప్రీమియం రూ. 525 రైతులు చెల్లిస్తే పంట కోత తరువాత దిగుబడి తగ్గినట్లు నిర్ధారణ అయితే రైతులకు బీమా లభిస్తుందన్నారు. ఎకరాకు గరిష్ఠంగా 1.05లక్షలు ఇస్తారన్నారు. రైతులు ప్రీమియం చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.



కంభం, తర్లుపాడులో పొలంపిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

పుల్లలచెరువు : ప్రధానమంత్రి ఫసల్ బీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో పి.నిర్మలాదేవి అన్నారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని యండ్రపల్లి, పెద్ద పీఆర్‌సీ తాండలో సాగులో వున్న కందిని పరిశీలించారు. కంది పూత దశలో వున్నందువలన పురుగు నివారణకు 5శాతం వేప కాషాయం పిచికారి చేయాలని అన్నారు. కార్యక్రమంలో వీఏఏలు ఎం రామయ్య,రాంబాబు, అనితా కృష్ణ రైతులు పాలొన్నారు.

పెద్దదోర్నాల : మిరపలో కొమ్మ ఎండు తెగులు నివారణ చర్యలు చేపట్టాలని ఏవో జవహర్‌లాల్ నాయక్ రైతులకు సూచించారు. మండలంలోని కటకానిపల్లె, రామచంద్రకోట గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో ఆయా గ్రామాల్లో సాగు చేసిన మినుము, మిరప పంటలను పరిశీలించారు. మిరప లో కొమ్మ ఎండుతెగులు ఆశించడం గమనిం చారు. ఈ క్రమంలో నివారణకు గానూ కాపర్ ఆక్సీక్లోరైడ్ మందు 3 గ్రాములు, అజా ఆక్సిస్ట్రోబిన్1 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పంటపై పిచికారి చేయాలన్నారు. కార్యక్రమం లో ఏఈవో చైతన్య కుమార్, వీహెచ్ఏ శ్వేత పాల్గొన్నారు.



దోర్నాలలో పొలంపిలుస్తోంది నిర్వహిస్తున్న అధికారులు

గిద్దలూరు : మండలంలోని కంచిపల్లి, తిమ్మాపురం గ్రామాలలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏవో ఎం. విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం శనగ పంటకు పచ్చపురుగు నివారణకు క్లోరోపైరిఫాస్ మందును పిచికారి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖాధికారిణి విష్ణుప్రియ, సర్పంచ్ మల్లేశ్వరయ్య, ఎంపిటిసి వెంకటసుబ్బయ్య, వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

తర్లుపాడు : రబీలో సాగుచేసిన పంటలకు ఫసల్‌బీమా పథకాన్ని రిజిస్టర్ చేయించు కోవాలని ఏవో టి.వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని నాగెళ్లముడుపు, తుమ్మల చెరువు గ్రామాల్లో మిరప, కంది, వరి పైర్లను పరిశీలించారు. చీడపీడల నివారణకు పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు దేవేంద్ర గౌడ్, సుబ్బమ్మ, పుణ్యావతి, శ్రీనివాసులరెడ్డి, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయాధికారి భరత్‌చంద్ర

కట్నం తీసుకున్నా.. ఇచ్చినా కఠిన శిక్షలు

కనిగిరి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : కట్నం తీసుకున్నా, ఇచ్చినా నేరం కింద పరిగణించి కఠిన శిక్షలు పడతాయని కనిగిరి జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి కె.భరత్‌చంద్ర అన్నారు. భారతరాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణ సమీపంలోని వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం అందించటమే భారత రాజ్యాంగం లక్ష్యమన్నారు. న్యాయాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేయించారు. కట్నం ఇవ్వబోమని బాలికలు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గఫార్, ఎస్ఐ శ్రీరాం, ప్రిన్సిపాల్ ఎన్.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

బీమా ప్రీమియం చెల్లించాలి

కురిచేడు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రైతులు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం బీమా ప్రీమియం వెంటనే చెల్లించాలని మండల వ్యవసాయాధికారి మధుబాబు సూచించారు. మండలంలోని పడమరవీరాయపాలెం, ఆవులమందలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా వ్యవసాయాధికారి మధుబాబు, ఏడీవో బాలాజీనాయక్‌లు పంట పొలాలు పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో బాగంగా శనగ, మొక్కజొన్న, జొన్న, ఎండుమిరప వంటి పంటలకు డిసెంబరు 31 లోగా బీమా ప్రీమియం దగ్గరలోని సీఎస్‌సీ సెంటర్‌లో చెల్లించాలని మధుబాబు సూచించారు. కార్యక్రమాలలో హారిక, మల్లికార్జున నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

పామూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక కరణ బాలికల హోం, బాయిస్ హోంలో ఉంటున్న విద్యార్థులకు మంగళవారం సీఐ బీమానాయక్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని సూచించారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. ఆటపాలలతో పాటు చదువుపై ఏకగ్రత పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో హోం నిర్వాహకులు నూనెవేణి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భక్తిభావంతో మెలగాలి

దొనకొండ, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని, గోహత్యలు చేసేవారిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు పేర్కొన్నారు. స్థానిక ఆనంద ఆశ్రమంలో మంగళవారం విశ్వహిందూ పరిషత్ సత్సంగ శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సత్సంగ ప్రముఖులు సోమ సుబ్బారావు, నర్ల వెంకటరెడ్డి, యక్కలి కోటేశ్వర రావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ భక్తిభావంతో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో గోరక్ష ప్రముఖులు పాలేరు బ్రహ్మానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


బంతిపూల తోటను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారి

దొనకొండ, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ఉద్యానశాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కాపురం ఉద్యాన శాఖ అధికారి డి.రమేష్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చందవరం, పోలేపల్లి గ్రామాల్లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉద్యాన పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. టమోటా, వంగ, బంతిపూల తోటలను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పొగాకు సాగును తగ్గించాలి

పామూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పొగాకు బోర్డు నిర్ణయించిన విస్తీర్ణం కన్నా ఎక్కువగా సాగు చేసి నష్టాలు కొనితెచ్చుకోవద్దని ఏడీఏ ఈవీ రమణ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని రేణిమడుగు గ్రామంలో పొగాకు రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బొట్లగూడూరు గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ సచివాలయంలో రైతులతో మాట్లాడారు. రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలోని రైతులు వ్యవసాయ పనులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో కె.రాధ, బొట్లగూడూరు సర్పంచ్ వైబాల, అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, గద్దె గంగయ్యచౌదరి. టి.మాలకొండయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

మారుతున్న పల్లెల రూపురేఖలు

» ఉపాధి నిధులతో

ముమ్మరంగా సీసీ రోడ్ల పనులు

ముండ్లమూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో రూ.మూడు కోట్ల ఉపాధి నిధులతో సిమెంట్ రోడ్లు, మురుగు కాలువల పనులు చేపట్టారు. పలు గ్రామాల్లో ముమ్మరంగా పనులు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదునెలల కాలంలోనే పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి.


వేములబండ మెయిన్ వీధి నుంచి పోలేరమ్మ ఆలయం వరకు వేసిన సిమెంట్ రోడ్డు


పసుపుగల్లులోని మెయిన్ వీధిలో నిర్మించిన మురుగు కాలువలు

దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ ప్రత్యేక చొరవతో మండలానికి రూ.3 కోట్ల నిధులు మంజూరు చేయించారు. ఆ నిధులతో శాశ్వత పనులైన సిమెంట్ రోడ్లు, మురుగు కాలువలు నిర్మిస్తున్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి రూ.10 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు నిధులు మంజూరు చేయించారు.

ఈ నిధులతో పనులు చేపట్టడంతో రహదారులు సరిగా లేక ఇబ్బంది పడుతున్న ఆయా గ్రామస్థుల సమస్య తీరనుంది. గత 15 రోజుల నుంచి ఆయా గ్రామ పంచాయతీల్లో పనులు వేగవంతమయ్యాయి. మండలంలోని పసుపుగల్లు ప్రధాన వీధి ఇరువైపులా రూ.30 లక్షల నిధులతో మురుగు కాలువలు నిర్మిస్తున్నారు. అదే పంచాయతీలోని చింతలపూడిలో రూ.9 లక్షలతో ప్రాథమిక పాఠశాల వీధి, పసుపుగల్లులోని ఎస్టీ కాలనీ వీధి, రూ.15 లక్షలతో వేములబండలో పోలేరమ్మ గుడి వరకు సిమెంట్ రోడ్డు నిర్మించారు. కెల్లంపల్లి పంచాయతీ పరిధిలోని శ్రీనివాస నగర్, నందమూరి నగర్, పులిపాడులోని పలు ప్రధాన వీధులు, బీసీ కాలనీల్లో సిమెంట్ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించారు. ఈ రహదారుల నిర్మాణానికి పల్లె పండుగ పేరుతో కూటమి ప్రభుత్వం నిధులు మంజూరుచేసింది. దీంతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సిమెంట్ రోడ్లు వేయటం వల్ల సమీపంలోని నివాస ప్రాంత ప్రజలు ఇప్పటివరకు పడిన ఇబ్బందులు తొలగిపోతున్నాయి.

రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు

- ఎం.వెంకటేశ్వర్లు, ఏఈ, పంచాయతీరాజ్



పల్లె పండుగ పేరుతో మండలంలో 21 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం నిధులతో సిమెంట్ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు జరుగుతున్నాయి. దాదాపు యాభై శాతం మేరకు గ్రామాల్లో పనులు పూర్తయ్యాయి. మిగతా పనులు కూడా ఈనెలాఖరుకల్లా పూర్తిచేస్తాం. దీంతో గ్రామాల్లో మౌలిక వసతులు సమకూరుతున్నాయి.

భారత రాజ్యాంగం అత్యుత్తమం

» మున్సిపల్ కమిషనర్ జోసఫ్ డానియేలు

కనిగిరి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ దేశాలన్నింటిలో భారతదేశ రాజ్యాంగం అత్యుత్తమమైనదని మున్సిపల్ కమిషనర్ జోసఫ్ డానియేలు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలైన సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలైన డాక్టర్ అంబేడ్కర్, న్యాయ కోవిదులు, రాజ్యాంగ నిపుణులు, స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకోవటం ప్రతిఒక్కరి బాధ్యత అని అన్నారు. అంబేడ్కర్ జీవితాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గఫార్, మేనేజర్ ప్రసాద్, ఏఈ కోటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్‌రసూల్, ప్రదీప్, పూర్ణిమ, వెంకటేష్, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.


కనిగిరిలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్, చైర్మన్ తదితరులు


తాళ్లూరులో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీడీవో తదితరులు

దర్శిలో.. దర్శి నవంబరు 26(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జి.సుధారాణి, ఎంపీడీవో ఎల్.కృష్ణమూర్తి తదితరులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీస్ స్టేషన్‌లో దర్శి సీఐ వై.రామారావు, ఎస్సై ఎం.మురళి తదితరులు రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

దొనకొండలో.. దొనకొండ, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద సర్పంచ్ గ్రేస్ రత్నకుమారి, దేవానంద్ అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎం.శ్రీదేవి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

డిప్యూటీ తహసీల్దార్ నాగార్జునరెడ్డి, ఈవోఆర్డీ షేక్ షఫీ, కార్యదర్శులు పి.కృష్ణమూర్తి, ఎం.శ్రీనివాసరావు, వెలుగు ఏపీఎం వెంకటేశ్వర్లు, బీసీ హాస్టల్ వార్డెన్ సురేష్, సచివాలయ సిబ్బంది ప్రతిజ్ఞ చేసి రాజ్యాంగ రచయిత అంబేడ్కర్ గురించి వివరించారు.

పీసీపల్లిలో.. పీసీపల్లి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నేరేడుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అంజనీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముండ్లమూరులో.. ముండ్లమూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీడీవో జనార్దన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఈవోలు ఎన్.సుబ్బారావు, కె.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

కురిచేడులో.. కురిచేడు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): కురిచేడు శాఖా గ్రంథాలయంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిగింది. గ్రంథపాలకురాలు సుమతి ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలోనూ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

పామూరులో.. పామూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి ఎస్. చెన్నకేశవరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్, ఏపీవో బి.మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు. అలాగే, మండలంలోని నర్రమారెళ్ల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, పామూరు అంబేడ్కర్ గ్రంథాలయంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

సీఎస్‌పురంలో.. సీఎస్‌పురం(పామూరు) నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): సీఎస్‌పురం మండలంలోని సినాగు లారం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో రాజ్యాంగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్, బాబూ రాజేంద్రప్రసాద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెదగోగులపల్లి పాఠశాలలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు జేశారు.

తాళ్లూరులో.. తాళ్లూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, ఎంపీడీవో కెసుదరరామయ్య, టీడీపీ నాయకులు శాగం కొండారెడ్డి, మేడగం వెంకటేశ్వరరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు కరీముల్లా, సర్పంచ్‌లు శ్యాంసన్, కాలేషావలి, శ్రీకాంత్‌రెడ్డి, ఏవో సత్యం, తదితరులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వీకే జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలల్లో ఎంపీడీవో సుందరరామయ్య, ప్రిన్సిపాల్ కె.ఆంజనేయులు, ఎంఈవో జిసుబ్బయ్య, ఎంఈవో-2 సుధాకర్‌రావు, హెచ్‌ఎం శేషగిరి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో డీబీఆర్సీ జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, ఎంపీడీవో కె.సుందరరామయ్య, దారా అంజయ్య, సర్పంచ్ చార్లెస్ సర్జన్, ప్రిన్సిపాల్ సుజితలు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. బొద్దికూరపాడు జడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం సుబ్బారావు, వెలుగువారిపాలెం(ఏఏ)లో హెచ్‌ఎం పి.సుబ్బారెడ్డి, ఏబీసీ పబ్లిక్ స్కూల్‌లో కరస్పాండెంట్ టి.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ కె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కాలేషాబాబు ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులకు రాజ్యాంగ ఆమోద ప్రాముఖ్యతను వివరించి ప్రతిజ్ఞ చేయించారు.

వృత్తి విద్యకు ప్రాధాన్యమివ్వాలి

» ఏపీడీ రవీంద్రనాథ్‌రెడ్డి

కనిగిరి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): వృత్తి విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సమగ్రశిక్ష రాష్ట్ర అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ కె.రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. స్థానిక కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాన్ని మంగళవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీ విద్యాలయాలను సమున్నత లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటుచేసిందన్నారు. ఆ లక్ష్యాల సాధన కోసం పనిచేయాలన్నారు. విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్, వృత్తి విద్య గురించి అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతి సదుపాయాలను పరిశీలించారు. ఆయన వెంట జీఎస్‌డీవో సీహెచ్ మాధవీలత, ఎంఈవోలు యూవీ నారాయణరెడ్డి, రాజాల కొండారెడ్డి ఉన్నారు. కాగా, ఎంఈఓవోలకు టీఏ భత్యాన్ని పెంచాలని ఎంఈవోల సంఘం నాయకుడు దేవిరెడ్డి రామిరెడ్డి ఏపీడీని కోరారు. కనిగిరిలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాన్ని తనిఖీ చేసేందుకు వచ్చిన ఆయనకు కలసి వినతి పత్రం అందజేశారు.


కనిగిరి: ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఏపీడీ రవీంద్రనాథ్‌రెడ్డి

కార్యక్రమంలో ఎంఈవోలు కొండారెడ్డి, డీవీ సుబ్బారావు, ఆర్.శ్రీనివాసులు, నారాయణరెడ్డి, సుబ్రహ్మణ్యం, రమాదేవి, నరసింహారావు, ఎం.సుబ్బారావు పాల్గొన్నారు.

భవిత కేంద్రాల అభివృద్ధికి కృషి

సీఎస్‌పురం(పామూరు), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో దివ్యాంగ విద్యార్థుల అలవెన్స్‌ల కోసం రూ.16.75 కోట్ల నిధులు విడుదల చేసినట్లు సమగ్ర శిక్ష రాష్ట్ర అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ కె.రవీంద్రనాథ్‌రెడ్డి, తెలిపారు. మంగళవారం సీఎస్‌పురం మం డల కేంద్రంలోగల భవిత కేంద్ర, కేజీబీవీ విద్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భవిత కేంద్రాల పనితీరును మరింత మెరుగు పరిచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. బడిబయట ఉన్న పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలన్నారు. కేజీబీవీలో విద్యార్థులకు అందిస్తున్న బోధన, మధ్యాహ్న భోజనం, వసతి సదుపాయాలను పరిశీలించారు.

కేజీబీవీలో పారిశుధ్య పనులు

తాళ్లూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కేజీబీవీ పరిసరాలను మంగళవారం పరిశుభ్రం చేశారు. ఇటీవల ఈ విద్యాలయాన్ని ఎంపీడీవో కె.సుందరరామయ్య సందర్శించారు. ఆసందర్భంగా బాలికలు తమ ఇబ్బందులను వివరించారు. ఇటీవల కేజీబీవీ బాలికలు జ్వరాలతో బాధపడ్డారు. విద్యాలయం చుట్టూ చిల్లచెట్లు పెరిగి, మురుగు నీరు బయటకు వెళ్లక దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ప్రాంగణాన్ని పరిశీలించి విద్యార్థినుల ఇబ్బందులు తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఈక్రమంలో విద్యాలయం చుట్టూ ఉన్న చిల్ల చెట్లు తొలగించి మురుగు నీరునిల్వ ఉండకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి ఐవీ రమణారెడ్డిని ఆదేశించారు. దీంతో సర్పంచ్ చార్లెస్ సర్జన్, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో మంగళవారం నుంచి విద్యాలయం చుట్టూ ఉన్న చిల్లచెట్లు తొలగింపు పనులు చేపట్టారు. పనులను ఎంపీడీవో సుందరరామయ్య, సర్పంచ్ చార్లెస్ సర్జన్, పంచాయతీ కార్యదర్శి ఐవీరమణారెడ్డి దగ్గరుండి పనులను పర్యవేక్షించారు.


కేజీబీవీ చుట్టూ ఉన్న చిల్లచెట్ల తొలగింపును పరిశీలిస్తున్న ఎంపీడీవో సుందరరామయ్య తదితరులు

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

సీఎస్‌పురం(పామూరు), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): సీఎస్‌పురం మండలంలో రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల గౌరవాధ్యక్షుడు సన్నపురెడ్డి తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సీఐటీయూ, రైతు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ డి.మంజునాథరెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఏసా వెంకటేశ్వర్లు, మారంరెడ్డి రత్నారెడ్డి, పొదిలి నరసింహులు, ఏసురత్నం, సూరిపోగు నారయ్య, బి.యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల బలోపేతానికి కృషి చేయాలి


సదస్సులో పాల్గొన్న దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య

దర్శి నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పేర్కొన్నారు. ఢిల్లీలో మంగళవారం జరిగిన జాతీయస్థాయి కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీల సదస్సులో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రం తరుపున ఈ సదస్సులో పాల్గొనే అవకాశం పిచ్చయ్యకు లభించింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు అధిక నిధులు కేటాయించి పట్టణాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు సహకరించాలని కోరారు. పిచ్చయ్యకు జాతీయస్థాయి సదస్సులో పాల్గొనే అవకాశం కలగడం పట్ల స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులు కష్టపడి లక్ష్యాలను సాధించాలి


:మాట్లాడుతున్న ఎస్ఐ కోటయ్య

పీసీపల్లి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): సమాజం పట్ల ప్రతిఒక్కరు బాధ్యతగా మెలగాలని ఎస్ఐ జి.కోటయ్య అన్నారు. మండలంలోని పెదయిర్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించడం వల్ల అనుకున్న లక్ష్యాలను సాధిస్తారని చెప్పారు. చెడు అలవాట్లకు లోనుకాకుండా బాధ్యతగా మెలగాలన్నారు. స్నేహభావంతో ఒకరినొకరు గౌరవించుకోవాలని సూచించారు. ఒక్క చదువే కాకుండా సామాజిక బాధ్యత కూడా మనపై ఉందన్న విషయాన్ని గ్రహించాలన్నారు. సైబర్‌నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కొత్త వ్యక్తులు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని చెప్పారు. ఏదైనా సమస్య వచ్చినా, ఆపదలో ఉన్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

త్వరితగతిన లబ్ధిదారులు గృహాలు నిర్మించుకోవాలి


మాట్లాడుతున్న ఎంపీడీవో సుందరరామయ్య

తాళ్లూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): గృహ నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారులు డిసెంబరు 25లోగా పూర్తిచేయాలని ఎంపీడీవో కె.సుందరరామయ్య తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో గృహనిర్మాణాలపై హౌసింగ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో వివిధ పథకాల కింద గృహాలు మంజూరయిన లబ్ధిదారుల జాబితా ఆధారంగా నిర్మాణాలు ఏస్థితిలో ఉన్నాయో గుర్తించాలన్నారు. గృహాలు పూర్తయి బిల్లులు రాని వారిని, నిర్మాణాలు చేపట్టని వారిని గుర్తించాలన్నారు.

అలాగే, వివిధ దశల్లో నిలిచిన గృహాలను గుర్తించి డిసెంబరు 25 లోపు పూర్తి చేసేవిధంగా చూడాలన్నారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఇన్‌చార్జ్ హనుమంతరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మట్టితో రోడ్డు మార్జిన్ చదును


మాధవరం వద్ద జరుగుతున్న రోడ్డు మార్జిన్ పనులు

తాళ్లూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): తాళ్లూరు-తూర్పుగంగవరం ఆర్ అండ్‌బీ రోడ్డుమార్గంలో ప్రయాణానికి ఇబ్బందికరంగా ఉన్న తారు రోడ్డు మార్జిన్‌లో మట్టితో చదును చేస్తున్నారు. 'తారు రోడ్డు వేశారు.. మార్జిన్ మరిచారు' శీర్షికన సోమవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. తక్షణమే రోడ్డు మార్జిన్‌లో మట్టి తోలాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. మంగళవారం కొత్తపాలెం, మాధవరం, లింగాలపాడు రోడ్డు మార్గంలో నూతనంగా ఎత్తుగావేసిన ఆర్‌అండ్‌బీ రోడ్డు మార్జిన్‌లో మట్టి తోలి డోజర్‌తో చదును చేశారు. దీంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగనున్నాయి.

మెట్ట పైర్లకు అడవి పందుల బెడద


కంభాలదిన్నెలో ఏపుగా పెరిగి ఉన్న మినుము పైరు

పామూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండంలోని పలు గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు మినుము, జొన్నలాంటి మెట్టపైర్లు కళకలాడుతున్నాయి. అయితే, రాత్రిళ్లు అడవీ పందులు పంటలను ధ్వంసం చేస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మోపాడు రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలోని కంభాలదిన్నె బొట్లగూడూరు. తూర్పుకట్టకిందపల్లి తదితర గ్రామాల్లో మినుము, జొన్న సాగుచేస్తున్నారు. కాపాలా కాస్తున్నా ఉపయోగం ఉండటంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. తమ పంటలను అడవి పందుల బెడద నుంచి రక్షించాలని కోరుతున్నారు.

శ్రీనివాసప్రసాద్ సేవలు అభినందనీయం

దర్శి నవంబరు 26(ఆంధ్రజ్యోతి): పురాతన కాలంనాటి శాసనాలను వెలుగుతీసి గత చరిత్రను వెలుగులోకి తెస్తున్న తరిమెళ్ల శ్రీనివాసప్రసాద్ సేవలు అభినందనీయమని తహసీల్దార్ ఎం.శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. దర్శి పట్టణ సమీపంలోని చెరువులో 13వ శతాబ్దం నాటి శాసనాన్ని వెలుగులోకి తెచ్చి దర్శి గత వైభవ చరిత్రను ప్రజలకు తెలియజేయటం సంతోషకరమన్నారు. ఈసందర్భంగా శ్రీనివాసప్రసాద్‌ను మంగళవారం తహసీల్దార్ ఎం.శ్రావణ్‌కుమార్, అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఆయన రెవెన్యూ శాఖలో నిబద్ధతతో పనిచేస్తూ, ఖాళీ సమయాల్లో పురావస్తు శాసనాలపై దృష్టి సారించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వరరావు, వీఆర్వోల సంఘం అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు మారాసు మురళి, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.


శ్రీనివాసప్రసాద్‌ను సన్మానిస్తున్న తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ తదితరులు





అద్దంకి మండలం బొమ్మనంపాడులో పురాతన భవనంలో కొనసాగుతున్న పశువైద్యశాల

పశువైద్యం.. దైన్యం!

- కొన్నేళ్లుగా భర్తీకి నోచుకోని పశువైద్యుల పోస్టులు
- అరకొర సిబ్బందితోనే వైద్య సేవలు
- ఆరు నెలల నుంచి మందుల పంపిణీ ఊసేలేదు
- గత ప్రభుత్వంలో పథకాలన్నింటికి మంగళం
- శిథిలభవనాల్లో ఆసుపత్రులు...మేత అందించే విషయంలోనూ నిర్లక్ష్యమే
- పోషణ బరువై సంతలో అమ్మేసుకుంటున్న రైతులు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

మూగజీవాల వైద్యం పట్ల కూడా ప్రభుత్వాలు శీతకన్నే వేస్తున్నాయి. గత ప్రభుత్వం పశువులకు వైద్యం అందించే విషయంలో కూడా కనికరం లేకుండా వ్యవహరించడంతో పాడి రైతులు సంక్షోభంలో కూరుకుపోయారు. పేరుకే పశువైద్యశాలలు తప్ప సరిపడా సిబ్బంది మచ్చుకైనా కనిపించని దుస్థితి. మూడు నెలల కొకసారి పంపిణీ చేయాల్సిన ముందుల విషయంలో గత ప్రభుత్వం ఎడతెగని జాప్యం ప్రదర్శించి ఎన్నో మూగజీవాల మృత్యువాతకు పరోక్షంగా నాటిపాలకులు కారణమయ్యారు. కూటమి ప్రభుత్వంలోనూ అదే తంతు కొనసాగుతోంది. గడచిన ఆరు నెలలుగా పశువైద్యశాలకు మందుల పంపిణీ జరగలేదంటే నిర్లక్ష్యం ఏ రీతిన ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇండెంట్ పెట్టడం జరిగిందని త్వరలోనే మందుల పంపిణీ జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే పశువుల విషయంలో అమలులో ఉన్న అనేక పథకాలకు గత ప్రభుత్వం తూట్లు పొడవడంతో వాటి పోషణే రైతులకు తలకు మించిన భారంగా మారడంతో చాలా వరకు సంతలో అమ్మేసుకోవాల్సిన దయనీయ పరిస్థితిని పాడి రైతులు ఎదుర్కొన్నారు. ఇక వైద్య శాల భవనాలు అయితే చాలా వరకు శిథిలావస్థలోనే దర్శనమిస్తున్నాయి. ఈ బాలారిష్టాలపై దృష్టి పెట్టాల్సిన కూటమి ప్రభుత్వం ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ పశువుల ఆసుపత్రుల సమస్యలపై దృష్టి పెట్టకపోగా మూడు నెలలకొకసారి పంపిణీ చేయాల్సిన మందుల విషయంలోనూ శీతకన్నే వేసింది. ఇప్పటికైనా పశువైద్యంతో పాటు రాయితీ పథకాలన్నీ పునరుద్ధరించే దిశగా కూటమి పాలకులు చర్యలు తీసుకుంటేనే జిల్లాలో పాడి రైతు మనుగడ సాగించే పరిస్థితి ఉంటుందని లేకపోతే వ్యవసాయ అనుబంధంగా కొనసాగుతున్న పాడి పరిశ్రమ త్వరలోనే కనుమరుగు కావడం ఖాయమనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

బాపట్ల జిల్లాలో మొత్తం 542 పశు వైద్యశాలలు...

జిల్లా వ్యాప్తంగా వివిధ కేటగిరీల్లో 542 వైద్యశాలలు పశువులకు వైద్య సేవలు అందిస్తున్నాయి. వీటిలో చీరాల డివిజన్ కింద 273 ఉండగా, బాపట్ల డివిజన్ కింద 269 ఉన్నాయి. ఏరియా వెటర్నరీ ఆసుపత్రుల విషయానికొస్తే మొత్తం పది ఉండగా చీరాల డివిజన్ కింద 6, బాపట్ల కింద 4 ఉన్నాయి. వెటర్నరీ డిస్పెన్సరీలకు వచ్చేసరికి మొత్తం 65, రూరల్ లైవ్ స్టాక్ యూనిట్స్ 59, 408 రైతు సేవా కేంద్రాలలో వైద్య సేవలు అందుతున్నాయి. పేరుకే పెద్ద సంఖ్యలో వైద్యశాలలు తప్ప వీటిలో కనీస సౌకర్యాలు లేనివి సగానికి పైగానే ఉండడం గమనార్హం. దాదాపు వంద వరకు ప్రైవేటు భవనాల్లోనే కొనసాగుతుండగా, మరో 90వరకు శిథిల భవనాల్లోనే మూగ జీవాలకు వైద్యం అందించడం వాటి దయనీయ పరిస్థితికి అద్దం పడుతోంది

అరకొర సిబ్బందే....

జిల్లా వ్యాప్తంగా మొత్తం 47 పోస్టులు భర్తీ కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్నాయి. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు 7, వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు 30, ఏహెచ్ఏలు 4, జూనియర్ అసిస్టెంట్, లైవ్ స్టాక్ ఆఫీసర్, అసిస్టెంట్, ఎన్యుమరేటర్ పోస్టులు ఒక్కొక్కటి, సీనియర్ అసిస్టెంట్ పోస్టులు రెండు చొప్పున ఖాళీలు ఉన్నాయి. వీటి భర్తీ విషయంలో గత పాలకులు కనీస శ్రద్ధ కూడా చూపలేదు. దీంతో పశువులకు మెరుగైన వైద్య సేవలు అందడం గగనమై పోయింది. కూటమి ప్రభుత్వం కొలువుదీరాక వీటి భర్తీ విషయంలో కదలిక వచ్చినట్లు తెలుస్తోంది

జిల్లా వ్యాప్తంగా మూగ జీవాల లెక్క ఇది...

జిల్లా వ్యాప్తంగా గేదెల సంఖ్య 3,81,764 కాగా, ఆవుల సంఖ్య 21,930గా ఉంది. గొర్రెలు 4,27,523 కాగా, మేకలు 49,990గా ఉన్నాయి. పందుల సంఖ్య 3,219 కాగా కోళ్ల సంఖ్య 7,76, 022గా ఉంది. వీటన్నింటికి సరిపడా వైద్యం అందించాలంటే ఒక్కొక్క మూగజీవంపై రమారమి 8 రూపాయల వరకు ప్రభుత్వాలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. కానీ అరకొర నిధులతో ఒక్కో జీవంపై సగటున రూపాయి మాత్రమే ప్రభుత్వాలు వెచ్చిస్తుండడం పశువైద్యం దైన్యానికి నిదర్శనంగా కనబడుతోంది

మందులకు ఇండెంట్ పెట్టాం

మందుల విషయంలో ఇప్పటికే ఇండెంట్ పెట్టాం. త్వరలోనే జిల్లాలోని అన్ని పశువుల ఆసుపత్రులకు పంపిణీ చేయడం జరుగుతుంది. ఖాళీల భర్తీ విషయంలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. దాణా సమృద్ధిగా అందుబాటులో ఉంది. పశువులకు వైద్యం అందించే విషయంలో ఎక్కడా నిర్లక్ష్యానికి తావు లేకుండా చూస్తున్నాం. అదే విధంగా ఉపాధి హామీ పనుల కింద పశువుల షెడ్డుల నిర్మాణానికి పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయి. దీనితో పాటు పశుగ్రాసం కోసం మండలాలు యూనిట్‌గా క్షేత్రాలను ఎంపిక చేస్తున్నాం

-బి. వేణుగోపాల్,
డీఏహెచ్‌వో



బాపట్ల ఏరియా పశు వైద్యశాలలో గేదెకు వైద్యం చేస్తున్న డాక్టర్

మూడు నెలల కొకసారి....

పశువుల ఆసుపత్రులకు మందుల పంపిణీ విషయంలో ప్రతి క్వార్టర్ ప్రామాణికంగా పంపిణీ జరుగుతూ ఉంటుంది. కానీ గత ప్రభుత్వం ఈ రివాజుకు తిలోదకాలిచ్చి నెలల తరబడి మందుల పంపిణీ జరపకపోవడంతో పాడి రైతులు అధిక ధర వెచ్చింది మందులను బయటే కొనాల్సి వచ్చేది. కూటమి ప్రభుత్వంలో మందుల పంపిణీ విషయంలో అదే నిర్లక్ష్యం కొనసాగుతుండడం గమనార్హం. గడచిన ఆరు నెలలుగా పశువుల మందుల పంపిణీనే జరగలేదు. ఇండెంట్ పెట్టడం జరిగిందని త్వరలోనే అన్ని వైద్యశాలలకు మందులను సమృద్ధిగా పంపిణీ చేయడం జరుగుతుందని యంత్రాంగం చెబుతోంది

రాయితీ పథకాలన్నింటికీ మంగళం...

ప్రస్తుతం పాడి పరిశ్రమ సంక్షోభంలో కొట్టుమిట్టాడడం వెనక గత ప్రభుత్వం అవలంభించిన విధానాలు కూడా కారణంగా ఉన్నాయి. ముఖ్యంగా పశుబీమా విషయంలో ఏళ్ల తరబడి జాప్యం చేసి పాడి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. 2014-19 మధ్య నిర్మాణం చేపట్టిన గోకులాలకు బిల్లులు చెల్లించకపోగా ఆ పథకాన్నీ అటకెక్కించింది. ఇక దాణా విషయంలో అందించే రాయితీలపై గత ప్రభుత్వం శీతకన్ను వేయడంతో పోషణ భారంగా మారి పశువులను అయినకాడికి అమ్ముకునే దురవస్థను పాడి రైతులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం కూడా టీఎంఆర్ మాత్రమే అందుబాటులో ఉంది తప్పితే రైతులు మొగ్గుచూపే శైలేజీ దాణా పంపిణీ జరగడం లేదు. ఇప్పటికే గోకులం షెడ్డుల పథకాన్ని కూటమి ప్రభుత్వం పునరుద్ధరించింది. పశువుల దాణా విషయంలో గతంలో ఇచ్చిన రాయితీలన్నీ అమల్లోకి తేవడంతో పాటు ధర తక్కువగా ఉండే శైలేజి రకాన్ని అందుబాటులో ఉంచాలని పాడి రైతులు కోరుతున్నారు.

అక్రమ వసూళ్లను అడ్డుకోరా?

- ప్రశ్నిస్తున్న ట్రాక్టర్ల యజమానులు
- ఇసుక తవ్వకాలు, గాలు మెయింటెనెన్స్ కోసం అక్రమాలు
- పట్టించుకోని పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు
- కొల్లూరులో ఆందోళనకు దిగుతాం

కొల్లూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఇసుక తవ్వకాలు, గాలు మెయింటెనెన్స్ కోసం జరుగుతున్న అక్రమాలు అడ్డుకోరా అంటూ ట్రాకర్ల యజమానులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. మండల పరిధిలోని గాజుల్లంక ఇసుక రీచ్ వద్ద నిత్యం 800 నుంచి వెయ్యి ట్రాక్టర్ల వరకు ఇసుక లోడింగ్ అవుతున్నాయి. ఇసుక లోడింగ్‌కు రూ.600 కూలీ, గాలు మెయింటెనెన్స్ కింద మరో రూ.100 తీసుకుంటున్నారని, అక్కడ మెయింటెనెన్స్ చేసేదేమీ లేదని, ఆ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారంటూ ట్రాక్టర్ల యజమానులు ఆరోపించారు. రోజు వేలాది రూపాయలు తమ నుంచి దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులకు తెలియ జేసినా ఫలితం లేదని, నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, వీరికి కూడా మామూళ్లు ముట్టజెపుతున్నారని యజమానులు ఆరోపిస్తున్నారు. అక్రమ వసూళ్లు ఆపకపోతే ట్రాక్టర్లతో కొల్లూరులో ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే అక్రమ వసూళ్ల విషయాన్ని రేపల్లె డీఎస్పీ, ఆర్డీవో దృష్టికి తీసుకు వెళ్లామని, అయినా వసూళ్ల పర్వం ఆగకపోవడంతో ఆందోళనకు సిద్ధమైనట్లు యజమానులు చెబుతున్నారు.

గాజుల్లంక రీచ్‌లో జరుగుతున్న ఇసుక తవ్వకాలు (ఫైల్)




మామూళ్లు.. ఓవర్ లోడ్

- అధికారుల కళ్లకు మామూళ్ల గంతలు
- ఒక్కో పట్టణానికి ఒక్కో రేటు
- ఉమ్మడి గుంటూరుకీ ఒక రేటు

రహదారి భద్రత రవాణా శాఖ గాలికొదిలేసింది. ఓవర్ లోడ్‌లో టిప్పర్లు రోడ్లపై దూసుకుపోతున్నా చర్యలు తీసుకోవాల్సిన రవాణా శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఓవర్ లోడ్ వాహనాలపై చర్యలు తీసుకోకుండా మామూళ్ల వసూళ్కకు పాల్పడుతున్నారు. పనిలో పనిగా ఇటీవల మామూళ్ళ రేటు కూడా పెంచారని వాహనదారులు చెబుతున్నారు.

పరిమితికి మించి లోడుతో దూసుకుపోతున్న టిప్పర్లు



ఓవర్ లోడ్‌తో టిప్పర్

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి గుంటూరు జిల్లాలో రవాణా శాఖలోని కొందరు అధికారులు టిప్పర్ లారీ యజమానుల నుంచి బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో వివిధ ప్రాంతాల్లో క్వారీలు, స్టోన్ క్రషర్‌లు, ఇసుక రీచ్‌లు ఎక్కువగా ఉన్నాయి. సహజంగా లారీ లోడ్‌ని బట్టి కాకుండా సరుకు బరువుని బట్టి కిరాయి, ధర ఉంటుంది. దీంతో లారీ యజమానులు ఎక్కువ మొత్తంలో సరుకు రవాణాకు మొగ్గు చూపుతున్నారు. ఇది రవాణా శాఖ ఉద్యోగులు కొందరికి వరంగా మారింది. ఓవర్ లోడ్ వాహనాలకు పట్టణానికి ఒక ధర చొప్పున నిర్ణయించి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇంకో విశేషం ఏమిటంటే రాజకీయ నాయకులు పేరు చెప్పి మరీ వసూళ్లకు దిగడం గమనార్హం.

ఓవర్ లోడు వాహనాలు గుంటూరు నగరంలోకి వెళ్లాలంటే నెలకు రూ. 17,500, తెనాలి, మంగళగిరి, చిలకలూరిపేటలలో రూ. 6,000, పిడుగురాళ్ల, నరసరావుపేట రూ. 12,000, బాపట్ల రూ. 9,000 చొప్పున చెల్లించాల్సి వస్తోందని యాజమానులు వాపోతున్నారు. అంతే కాకుండా ఉమ్మడి జిల్లా మొత్తం తిప్పాలంటే, నెలకు ఒక్కో టిప్పర్‌కు 68,000 పైగా చెల్లిస్తున్నట్లు లారీ యజమానులు బహిరంగంగానే చెబుతున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో సుమారు 500 వరకు టిప్పర్లున్నాయని, వాటిలో 70శాతానికి పైగా

(మిగతా 6వ పేజీలో)

నడికుడి-కుక్కడం డబ్లింగ్‌కు టెండర్

- రూ. 647.88 కోట్ల అంచనావిలువతో ప్యాకేజ్ రూపకల్పన
- రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేసేందుకు షరతు
- పూర్తి అయితే 48 కిలోమీటర్ల రెండు వరసల రైలు మార్గం అందుబాటులోకి

గుంటూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): గుంటూరు - బీబీనగర్ రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటికే కుక్కడం - కోండ్రపోలు మధ్యన పనులు ప్రారంభం కాగా మరో సెక్షన్ నిర్మాణాన్ని చేపట్టాలని రైల్వే శాఖ నిర్ణయించింది. నడికుడి - కుక్కడం మధ్యన ఉన్న 48 కిలోమీటర్ల పొడవునా రెండో వరస రైలుమార్గం నిర్మాణానికి ప్యాకేజ్‌ని రూపొందించింది. ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్(ఈపీసీ) విధానంలో టెండర్లు పిలిచింది. రైలుమార్గంతో పాటు విద్యుదీకరణ, సిగ్నలింగ్ వర్కులను కూడా ఇందులో చేర్చింది. ఈ సెక్షన్‌లో డబ్లింగ్ ప్రాజెక్టు రూ. 647.88 కోట్ల విలువ అవుతుందని అంచనా వేసింది. ప్రీబిడ్ కాన్ఫరెన్స్‌ని డిసెంబరు 12వ తేదీన ఉదయం 11.30 గంటలకి, బిడ్డింగ్‌ని జనవరి 18వ తేదీన నిర్వహించనుంది. గరిష్ఠంగా 30 నెలల్లో ఈ పనిని పూర్తి చేయాలన్న షరతుని కూడా టెండర్ నోటిఫికేషన్‌లో పొందుపరిచింది.

గతశక్తి కార్యక్రమం కింద గుంటూరు - బీబీనగర్ రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టుని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టు మొత్తాన్ని ఒకే ప్యాకేజీ కింద కాకుండా నాలుగైదు ప్యాకేజీలుగా విభజించి చేపట్టడం వలన త్వరగా పనులు పూర్తి అవుతాయని రైల్వే శాఖ భావిస్తున్నది. ప్యాకేజీలన్నింటిలో అత్యంత కీలకం, క్లిష్టమైనది నడికుడి - కుక్కడం సెక్షన్. ఇందుకు కారణం పొందుగల వద్ద కృష్ణానదిపై రెండో రైలు వంతెనని నిర్మించాల్సి ఉంటుంది. అంతేకాకుండా విష్ణుపురం వద్ద తెలంగాణ ప్రభుత్వం భారీ విద్యుత్ ప్లాంట్‌ని నిర్మిస్తున్నది. అక్కడ ఒక ఆర్‌వోబీ నిర్మాణం కూడా చేపడుతున్నది. కృష్ణానదిపై వంతెన నిర్మాణం అంటే అంత సులభతరం కాదు. అర కిలోమీటర్ పైగానే పొందుగల వద్ద కృష్ణానది వెడల్పు ఉన్నది. ఏటా వర్షాకాలంలో భారీగా వరదనీరు సాగర్ జలాశయం నుంచి విడుదల జరుగుతున్నది. ఈ నేపథ్యంలో వరదల సమయంలో పనులకు ఆటంకం కలిగే ప్రమాదం ఉన్నది. అయినప్పటికీ కాలపరిమితిని 30 నెలలుగానే రైల్వే శాఖ నిర్ణయించింది.



2029 లోపే పూర్తి చేసే దిశగా అడుగులు

గుంటూరు - బీబీనగర్ రైలుమార్గం రెండు వరసలుగా అప్‌గ్రేడ్ చేసే పనులను 2029వ సంవత్సరం లోపే పూర్తి చేసేందుకు రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకొని ఆ దిశగా ముందుకు సాగుతున్నది. అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రభుత్వాల సహాయంతో ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియని కూడా ఇప్పటికే మొదలు పెట్టించింది. మరో రెండు, మూడు నెలల్లో భూసేకరణ ప్రక్రియ పూర్తి అయ్యే అవకాశాలున్నాయి. అప్పుడు అన్ని సెక్షన్లలో పనులు ప్రారంభమౌతాయని అధికార వర్గాలు తెలిపాయి. ఏది ఏమైనా ఈ ప్రాజెక్టు పూర్తి అయితే గుంటూరు రైల్వే డివిజన్ మీదగా రైళ్లు, సరుకు రవాణ చేసే గూడ్స్‌ల రాకపోకలు పెరిగి ఆదాయం రెట్టింపు అవుతుంది. అంతేకాకుండా గుంటూరు - సికింద్రాబాద్ మధ్యన ప్రయాణ సమయం నాలుగు గంటల కంటే తక్కువ సమయానికి తగ్గిపోతుంది.

100 శాతం కావాల్సిందే

- జియో ట్యాగింగ్ విషయంలో సచివాలయ ఉద్యోగులకు టార్గెట్లు
- నేటితో పూర్తి కావాల్సిందేనని ఆదేశాలు
- 81 మందికి షోకాజ్ నోటీసులు
- క్షేత్రస్థాయిలో ఇబ్బందులపై సిబ్బంది ఆవేదన



(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

ప్రతి ఇంటినీ జియో ట్యాగింగ్ చేసే ప్రక్రియ ఎట్టి పరిస్థితుల్లో బుధవారానికి పూర్తి కావాల్సిందేనని సచివాలయ సిబ్బందికి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. జియో ట్యాగింగ్ విషయంలో వెనకబడి ఉన్న కారణంతో బాపట్ల మున్సిపాలిటీ పరిధిలోని 81 మంది సచివాలయ ఉద్యోగులకు మున్సిపల్ కమిషనర్ ఏకంగా షోకాజ్ నోటీసులు జారీ చేయడడంతో పని ఒత్తిడిని తట్టుకోలేకున్నామని సిబ్బంది వాపోతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు ప్రతికూలంగా ఉండడం వల్లే ప్రక్రియ నెమ్మదిగా జరుగుతుందని అయినప్పటికీ తమను వేధిస్తున్నారనేది సిబ్బంది మాటగా ఉంది. ఇళ్లకు తాళాలు వేసి ఉండడం, కుటుంబ యజమాని అందుబాటులో లేకపోవడంతోడు ఇతర సాంకేతిక కారణాల వల్ల జాప్యం జరుగుతుందని కానీ ఇవేవీ పట్టించుకోకుండా టార్గెట్ పూర్తి కావాల్సిందేనని తమను మానసికంగా ఒత్తిడికి గురిచేస్తు న్నారని జియో ట్యాగింగ్ విధుల్లో ఉన్న సచివాలయ సిబ్బంది వాపోతున్నారు. మరోవైపు ఈ ప్రక్రియను రాష్ట్ర స్థాయి అధికారులు రోజూ మానిటరింగ్ చేయడంతో పాటు వెనకబడిన ఏరియాల విషయంలో వివరణ అడుగుతుండడంతో, సచివాలయ సిబ్బందికి లక్ష్యాలు విధించక తప్పని పరిస్థితి ఎదురవుతుందని అధికారులు చెబుతుండడం గమనార్హం. ప్రతి ఇల్లు జియో ట్యాగింగ్ చేసే ప్రక్రియ గడచిన పది రోజులుగా జరుగుతున్న సంగతి తెలిసిందే. మంగళవారానికి 80 శాతం ప్రక్రియ పూర్తికాగా బుధవారానికి వందశాతం పూర్తి చేయాల్సిందేనన్న ఆదేశాలు సచివాలయసిబ్బందికి వచ్చాయి. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందని సచివాలయ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సూర్యలంక తీరంలో బీచ్‌వాలీబాల్ పోటీలు

- ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన, కలెక్టరు
- 13 జిల్లాల నుంచి క్రీడాకారులు హాజరు

బాపట్ల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : క్రీడాపోటీలు యువతలోని నైపుణ్యాలకు మెరుగులు దిద్దుతాయని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో 68వ అంతర్‌జిల్లాల బీచ్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను మంగళవారం ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించారు. క్రీడాకారులు నుంచి గౌరవ వందనం స్వీకరించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని వాలీబాల్ బంతిని సర్వీస్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముప్పాయపాలెం పాఠశాల విద్యార్థినీలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రారంభ సభలో కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు శరీర ధారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. క్రీడలు ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంచుతాయన్నారు. యువత ఆరోగ్యం మెరుగు పడటంతోపాటు, క్రీడా నైపుణ్యాలను మెరుగు దిద్దుకోవటానికి ఎంతగానో దోహదపడుతాయన్నారు. టీమ్‌గా పనిచేయటానికి స్ఫూర్తిని నింపుతాయన్నారు. సముద్ర తీరం వెంబడి మంచి ఏర్పాట్లతో పోటీలు నిర్వహించటం సంతోషదాయకమన్నారు. పోటీలలో పాల్గొనేందుకు 13జిల్లాలు నుంచి క్రీడాకారులు రావటం జరిగిందన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్

పోటీలలో ప్రతిభ చాటిన ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు

చీరాల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాంగ్ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరు ఉర్దూ హైస్కూల్లో నిర్వహించిన పోటీలలో చీరాల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. పలు పోటీలలో విజేతలుగా నిలిచారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులను మంగళవారం మోడల్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జె.సరళ, ఉపాధ్యాయులు అభినందించారు. పాటల పోటీలలో కె.మనస్విని (ప్రథమ), క్విజ్ పోటీలో పీవీఎస్ఎస్ సంతోష్ (ప్రథమ), డిబేట్‌లో ఏ.అభిషేక్, ఆర్.అభిషేక్ రెండో స్థానంలో నిలిచారన్నారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల స్థాయిలో ఈ జోనల్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు, ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. స్కూల్ తరపున ప్రత్యేక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవీ బాధితుల హక్కులకు భంగం కలిగించొద్దు



మాట్లాడుతున్న తహసీల్దార్ సుబ్బారెడ్డి

మేదరమెట్ల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : హెచ్‌ఐవీ, ఎయిడ్స్ బాధితుల హక్కులకు భంగం కలిగించవద్దని, వారు ఆత్మస్థైర్యం కోల్పోయే విధంగా ప్రవర్తించకూడదని తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవం, డిసెంబరు 1 అంతర్జాతీయ హెచ్‌ఐవీ నివారణ దినం సందర్భంగా హెల్త్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్‌ఐవీ, ఎయిడ్స్ నియంత్రణ చట్టం-2017పై కొరిశపాడు మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులకు, సహాయకులకు స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బీవీ సాగర్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా డిసెంబరు 1న అంతర్జాతీయ హెచ్‌ఐవీ దినం సందర్భంగా అవగాహన ర్యాలీలు, నవంబరు 29న గ్రామాలల్లో మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులతో కలిసి ముగ్గుల పోటీలు, చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని 30వ తేదీన క్యాండిల్ లైట్స్ ర్యాలీ నిర్వహించాలని తహసీల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన అద్దంకి కోర్టు ఏజీపీ వై.రమేష్‌బాబు మాట్లాడుతూ బాధితులు సమాజంలో కలిసి మెలిసి జీవించే విధంగా చూడాలన్నారు. పాఠశాలలో, కళాశాలల్లో, క్రీడల్లోనూ వారి పట్ల వివక్ష చూపడం నేరమని అన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు అనిల్, కె.దుర్గ, కృష్ణవేణి పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులతో దేశ అభివృద్ధి



సంచులను ప్రదర్శిస్తున్న ప్రతినిధులు

చీరాలటౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దడం వలన దేశాభివృద్ధి సాధ్యపడుతుందని రాఘవేంద్ర స్కూల్ డైరెక్టర్ గవిని మణికుమార్ అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న ఏఆర్ఎం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పవని భానుచంద్రమూర్తికి స్కూల్ ప్రాంగణంలో అభినందన సభను నిర్వహించారు. ఈసందర్భంగా భాను సేవలను కొనియాడారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వస్త్ర సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల బలోపేతానికి కృషి చేయాలి

దర్శి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పేర్కొన్నారు. ఢిల్లీలో మంగళవారం జరిగిన జాతీయస్థాయి కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీల సదస్సులో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రం తరపున ఈ సదస్సులో పాల్గొనే అవకాశం పిచ్చయ్యకు లభించింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు అధిక నిధులు కేటాయించి పట్టణాల్లో వసతులు కల్పించేందుకు సహకరించాలని కోరారు.

మామూళ్లు .. ఓవర్ లోడ్

(5వ పేజీ తరువాయి)

టిప్పర్ల నుంచి రూ. 2 కోట్లకు పైగా అక్రమ వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఈ బలవంతపు వసూళ్ల నుంచి ఎలా బయట పడాలో అర్థంకాక బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అడిగినంతా చెల్లిస్తే కేసులుండవు

ఎవరైతే అడిగినంతా ఇవ్వకుంటే వెంటాడి మరీ కేసులు నమోదు చేస్తూ భారీగా జరిమానాలు విధిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.టిప్పర్‌కు అనుమతించిన వాహన బరువు 10టన్నులు కాగా దానిలో 18 టన్నుల వరకు సరుకు రవాణా చేయవచ్చు. అందుకు భిన్నంగా ఆధునిక ఫీచర్లతో వచ్చిన లారీల బరువే 11 టన్నులకు పైగా ఉంటుంది. వాటిలో 30 నుంచి 35 టన్నుల వరకు ఇసుక.. కంకర వంటి మెటీరియల్‌ను రవాణా చేయగలుగుతున్నారు. రహదారుల భద్రత దృష్ట్యా ఓవర్‌లోడ్ నిబంధనలు తెచ్చినా అవి అమలు కావడం లేదు. టిప్పర్లకు ఉన్న జీపీఎస్ సౌకర్యం ఉండడంతో, ముడుపులు ఇవ్వని టిప్పర్లు ఎక్కడ తిరుగుతున్నాయో తెలిసి పోతుండడంతో, ఆవాహనాలను గుర్తించి కేసులు, జరిమానాలు విధిస్తున్నారని, తప్పనిసరి పరిస్థితిలో ముడుపులు సమర్పించుకుంటున్నామని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లారీలు రిపేరుకు వచ్చినా, పనులు లేక కొన్ని రోజులు తిప్పకపోయినా అధికారులు కనికరించడం లేదని యాజమానులు వాపోతున్నారు.

మధ్యవర్తుల హవా

రవాణా శాఖలో కొందరు చేస్తున్న అక్రమ వసూళ్లలో మధ్యవర్తుల హవా కొనసాగుతోంది. ప్రతి నెల 5వ తేదీ లోపు ముడుపులు చెల్లించాల్సిందే. లేదంటే వెంటనే కేసులు నమోదు అవుతాయి. తమ వద్ద పనిచేస్తున్న కానిస్టేబుళ్లను పురమాయించి, టిప్పర్ యాజమానులలో ఇద్దరు ముగ్గురిని ఎంపిక చేసుకొని వారి ద్వారా మిగతా వారి నుంచి నెలవారీ ముడుపులు వసూలు చేస్తున్నారని తెలిసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో బరితెగించిన కొందరు అధికారులే, కూటమి ప్రభుత్వంలోనూ వసూళ్ళ వ్యవహారం చక్కబెడుతున్నారని లారీల యాజమానులు వివరిస్తున్నారు.

ఇది కదా భరోసా!

- ఒకరోజు ముందే చేతికి పింఛన్
- ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఈనెల 30నే పంపిణీ చేయనున్న ప్రభుత్వం
- కూటమి ప్రభుత్వం వచ్చాక ముందుగా ఇవ్వడం ఇది రెండోసారి



ఒంగోలు నగరం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు ఒకరోజు ముందే అందజేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి అధికారులకు ఆదేశాలు అందాయి. ఇప్పటికే సెప్టెంబరు మాసంలో ఒకటో తేదీ ఆదివారం కావటంతో ఆగస్టు 31నే పింఛన్లను పంపిణీ అధికార యంత్రాంగం చేసింది. ఇప్పుడు డిసెంబరు 1 ఒకటో తేదీన రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లను పంపిణీ చేయాల్సి ఉంది. కానీ ఒకటో తేదీ ఆదివారం కావటంతో ఈనెల 30వ తేదీనే పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వెలుగు అధికారులు చర్యలు చేపట్టారు. ఆ మేరకు 30వ తేదీనే జిల్లా అంతటా పింఛన్ల పంపిణీ చేసేందుకు అంతా సిద్ధం చేశారు. ఈనెల 29వతేదీనే బ్యాంకుల నుంచి సచివాలయం సిబ్బంది పింఛన్ల సొమ్మును డ్రా చేయనున్నారు. ఆ తర్వాత శనివారం వేకువజాము నుంచే లబ్ధిదారుల ఇళ్ల తలుపు తట్టనున్నారు.

పింఛన్‌దారులకు ఊరట

జిల్లాలో గత నెలలో 2,87,127 మంది పింఛన్ పొందే లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో 966 మంది మరణించారు. వీరు పోను మిగిలిన అందరికీ ప్రభుత్వం పింఛన్‌ను సొమ్మును అందజేయనుంది. వైసీపీ పాలనలో రంచన్‌గా వృద్ధులకు ఏనాడూ పింఛన్ అందిన దాఖలాలు లేవు. నెలలో ఒకటో తేదీ సెలవు అయితే ఆ మరుసటి రోజే లేదా వారం తర్వాతో పంపిణీ చేసేవారు. ఆ నెలలో తీసుకుంటేనే పింఛన్ లేదంటే ఆ నెల సొమ్మును లబ్ధిదారుడు ఇక మరిచిపోవాల్సిందే. కానీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక పింఛన్‌దారులకు బోలెడంత ఊరట లభించింది. ప్రతినెలా మొదటి తారీఖున పింఛన్ సొమ్ము చేతికి అందుతోంది. ఒకటో తేదీ సెలవు అయితే ముందే రోజే ఇస్తున్నారు. ఒక నెలలో తీసుకోకపోతే రెండో నెలలో, రెండు నెలలు తీసుకోకపోతే మూడో నెలలో మూడు నెలలకు కలిపి లబ్ధిని అందజేసే అవకాశం కల్పించింది కూటమి ప్రభుత్వం.

కూటమి ప్రభుత్వంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర పింఛన్ లబ్ధిదారులకు భరోసా లభించింది. ప్రతినెలా ఒకటో తేదీనే రంచన్‌గా పింఛన్ సొమ్ము చేతిలో పడుతోంది. తొలిరోజే 90శాతం మంది లబ్ధిదారుల ఇళ్ల తలుపు తట్టి సచివాలయ సిబ్బంది ఆ మొత్తాన్ని అందజేస్తున్నారు. ఒకటో తేదీ సెలవు దినం అయితే ఒకరోజు ముందుగానే ఇస్తున్నారు. డిసెంబర్ 1వతేదీ కూడా ఆదివారం కావడంతో ఒకరోజు ముందే శనివారం పింఛన్‌లను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. సచివాలయ సిబ్బంది కూడా సిద్ధమవుతున్నారు

1,283 మందికి రెండు నెలలకు కలిపి పింఛన్

నవంబరు ఒకటో తేదీన ప్రభుత్వం జిల్లాలో పింఛన్లను పంపిణీ చేసింది. జిల్లాలో మొత్తం 2,87,127 మంది వివిధ రకాల పింఛన్లు తీసుకుంటున్నారు. వీరికి నవంబరు మాసంలో పింఛన్లను అందజేయగా వీరిలో 966 మంది చనిపోయారు. 1,283 మంది నవంబరులో పింఛన్ సొమ్మును వివిధ కారణాలతో తీసుకోలేకపోయారు. ఈ 1,283 మంది ఈనెల 30వ తేదీన పింఛన్ల పంపిణీ సమయంలో రెండు నెలలకు కలిపి పింఛన్ సొమ్మును ప్రభుత్వం అందజేయనుంది.

అన్ని చర్యలు చేపట్టాం

డిసెంబరు ఒకటో తేదీ ఆదివారం సెలవు కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 30వతేదీనే చేపట్టనున్నాం. శనివారం పంపిణీని ప్రారంభించి మిగిలిన వారికి డిసెంబరు 2వతేదీన అందజేస్తాం. సచివాలయ సిబ్బంది ఈనెలాఖరులోనే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్‌ను అందజేయనున్నారు. ఒక రోజు ముందే అందజేసే పింఛన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టాం.

- వసుంధర, డీఆర్‌డీఏ పీడీ

పొంచి ఉన్న తుఫాన్ ముప్పు

- బంగాళాఖాతంలో ఇప్పటికే తీవ్రవాయుగుండం
- జిల్లావ్యాప్తంగా మారిన వాతావరణం
- చలిగాలులు, రెండు రోజుల తర్వాత భారీ వర్షాలకు అవకాశం
- ఆందోళనలో అన్నదాతలు



నగరంలో మంగళవారం మారిన వాతావరణం

ఒంగోలు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లాకు తుఫాన్ ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రస్తుతం తీవ్ర వాయుగుండంగా మారింది. రెండు రోజుల్లో తుఫాన్‌గా మారనుంది. వాయుగుండం ప్రభావం అటు శ్రీలంకపైనా ఇటు తమిళనాడులోని చెన్నై ఉత్తర ప్రాంతంపైన తీవ్రంగా చూపనుంది. ఇప్పటికే శ్రీలంక ప్రాంతం దాటి తిరిగి సముద్రంలోకి వచ్చి మరోసారి చెన్నై దక్షిణ ప్రాంతంలో తీరం దాటుతుందని వాతావరణశాఖ సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. చెన్నై దక్షిణ ప్రాంతంలో తీరం దాటే సమయంలో ఆ ప్రభావం జిల్లాపై కనిపించనుంది. దీని వల్ల జిల్లావ్యాప్తంగా ఈనెల 29 నుంచి వచ్చేనెల 1 వరకు జిల్లాలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆ మేరకు జిల్లా యంత్రాంగానికి వాతావరణ శాఖ నుంచి సమాచారం అందింది. ఒకవేళ ఈ రెండు రోజుల్లో తుఫాన్ దిశ మారిన లేదా చెన్నై దక్షిణ ప్రాతంలో తీరం దాటే సమయానికి బలంగా ఉన్న జిల్లాపై తుఫాన్ ప్రభావం మరింత అధికంగానే ఉండే అవకాశం ఉంది.

మొదలైన ప్రభావం

కాగా జిల్లాలో ఇప్పటికే తుఫాన్ ప్రభావం కనిపిస్తోంది. వర్షాలు లేకపోయినప్పటికీ వాతావరణంలో భారీ మార్పు వచ్చింది. మంగళవారం పగటిపూట తూర్పు ప్రాంతంలో ఎండ కనిపించలేదు. ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరిగింది. ఒంగోలులో మంగళవారం 28.9 డిగ్రీలు గరిష్ఠ, 23.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అంటే గరిష్ఠ ఉష్ణోగ్రతలు దాదాపు నాలుగు డిగ్రీలు పడిపోయాయి. కొన్నిచోట్ల మంచు కూడా పడింది. ఇదిలావుండగా రానున్న రెండు రోజులు ఇదే తరహా వాతావరణం జిల్లాలో కొనసాగి అనంతరం ఒక మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం జిల్లాలో ముమ్మరంగా రబీ పనులు సాగుతుండగా భారీ వర్షాలు కురిస్తే నష్టపోతామన్న ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో పొగ తోటల్లో సేద్యం చేయడం, నాట్లు వేయడం తాత్కాలికంగా నిలిపివేయడం మంచిదని నిపుణులు చెప్తున్నారు.

నగరంలో గ'లీజు'పై కదలిన యంత్రాంగం

షాపుల నిర్వహణపై విచారణ చేపట్టిన అధికారులు

ఒంగోలు, కార్పొరేషన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొత్త మార్కెట్, షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో గలీజు' వ్యవహారంపై కార్పొరేషన్ అధికారులు కదిలారు. ఎవరు నిర్వహిస్తున్నారని విచారణ చేపట్టారు. మునిసిపల్ కాంప్లెక్స్‌లలో అదే 'గలీజు' శీర్షికన మంగళవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై కమిషనర్ డాక్టర్ కే.వెంకటేశ్వరరావు స్పందించారు. ఈ మేరకు నగరంలో షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో బినామీల గుర్తింపు, తొలగింపుపై రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. గత కొన్నేళ్లుగా కార్పొరేషన్ షాపుల్లో తిష్ఠవేసి, అద్దెలు చెల్లించని వారిపై చర్యలకు సిద్ధమయ్యారు. రెవెన్యూ యంత్రాంగం రెండు బృందాలుగా కార్పొరేషన్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. లీజుదారులు ఎవరు? అద్దెకు ఉంటున్న వారు ఎవరు? అనే దానిపై విచారణ ప్రారంభించారు. కార్పొరేషన్‌కు చెల్లిస్తున్న అద్దె ఎంత, వసూలు చేస్తుంది ఎంత, ఎంత బకాయి ఉందనే వివరాలు సేకరించారు. విచారణ పూర్తయిన తర్వాత శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు కార్పొరేషన్ అధికారులు వెల్లడించారు. ఒకవైపు లీజుదారులు, మరోవైపు అద్దెకు ఉంటున్న వ్యాపారుల్లో ఆందోళన మొదలైంది.

భూసార పరీక్షల మేరకు ఎరువులు వాడాలి



మిరపను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

వేటపాలెం(చీరాల), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : రైతులు సాగు చేసిన పైర్లకు ముందస్తుగా చేసిన భూసార పరీక్షల మేరకు అవసరమైన ఎరువు లు వాడాలని ఏవో కాశీవిశ్వనాథ్ పేర్కొన్నారు. దేశాయిపేట-3, పాపాయిపాలెం రైతు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఏవో రైతులకు పలు సూచనలు చేశారు. మితిమీరి ఎరువులు, పురుగు మందుల వాడకంతో కలిగే దుష్పరిణామాలను వివరించారు. ధాన్యం సాధారణ రకం క్వింటా రూ.2300, ఏడ్ ఏ రకం క్వింటా రూ.2320కు కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. రైతులు సద్వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈవో జశ్వంత్, వీఏఏలు వినయ్‌కుమార్, రుఫియా, మనీషా పాల్గొన్నారు.

చీరాలటౌన్ : చీరాల మండలపరిధిలో వరి సాగు చేస్తున్న రైతులు బీమా చేసుకోవాలని వ్యవసాయాధికారి సుమతి అన్నారు. మంగళవారం దేవాంగపురి, సాల్మన్‌సెంటర్ గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎహెచ్‌ఏ రమేష్, బీటీఎం జ్యోతి, వీఏఏలు రమ్య, లావణ్య, బాషెబా, సాయి పాల్గొన్నారు.

ఇంకొల్లు : రబీలో వేసిన పంటలకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో ఇన్సూరెన్స్ చేయించుకోవాలని వ్యవసాయాధికారి వేణుగోపాల్ సూచించారు. దుద్దుకూరు, వం కాయలపాడులో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. శనగకు ఎకరాకు రూ.84, వరికి రూ.126, మొక్కజొన్నకు రూ. 105, మినుముకు రూ.60, పెసరకు రూ.30, జొన్నకు రూ.38 ఎకరాకు ప్రీమియం చెల్లించాలన్నారు. పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

పంగులూరు : వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పద్ధతులను పాటించడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని వ్యవసాయాధికారి డి.సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని చందలూరు, నూజెళ్లపల్లి గ్రామాలలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మిరపను పరిశీలించి సూచనల చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెంట్యాల కృష్ణారావు, మురకొండ సుబ్బారావు, వీఆర్వో పరశురామిరెడ్డి, రైతు సేవా కేంద్ర సిబ్బంది ప్రియ, రైతులు పాల్గొన్నారు.

అద్దంకిటౌన్ : డిసెంబర్ 15లోగా పంటల బీమాను చెల్లించాలని వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మంగళవారం మండలంలోని వెంపరాల, చక్రాయపాలెం గ్రామాలల్లో పొలం పిలుస్తోందిలో భాగంగా పంటలను పరిశీలించారు. వాయుగుండం కారణంగా పగలు ఉష్ణోగ్రతలు తగ్గడం వలన వరిలో దోమపోటు, అగ్గి తెగులు వచ్చే అవకాశం ఉందని, సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి ఎస్.దీప్తి, వీఏఏ శేషయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి రేణుక, సయింపు సురేష్, రాయుడు, నరేంద్ర పాల్గొన్నారు.

పర్చూరు : రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిసారించాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్.మోహనరావు అన్నారు. మండలంలోని కొమర్నేనివారిపాలెం, నాగులపాలెం గ్రామాల్లో మంగళవారం ఏవో రామోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కొమర్నేనివారిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏడీఏ మాట్లాడుతూ రబీలో వైట్‌బర్లీ పొగాకు సాగుకు ప్రత్యామ్నాయంగా శనగ, మినుము, మొక్కజొన్న సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

కట్నం తీసుకున్నా.. ఇచ్చినా కఠిన శిక్షలు

కనిగిరి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : కట్నం తీసుకున్నా, ఇచ్చినా నేరం కింద పరిగణించి కఠిన శిక్షలు పడతాయని కనిగిరి జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి కె.భరత్‌చంద్ర అన్నారు. భారతరాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణ సమీపంలోని వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం అందించటమే భారత రాజ్యాంగం లక్ష్యమన్నారు. న్యాయాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేయించారు. కట్నం ఇవ్వబోమని బాలికలు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గఫార్, ఎస్ఐ శ్రీరాం, ప్రిన్సిపాల్ ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రైల్వే మంత్రికి ఎంపీ వినతి



కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు వినతిని అందజేస్తున్న ఎంపీ కృష్ణప్రసాద్

చీరాల, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను మంగళవారం బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ కలిసి, పలు అంశాలపై వినతిపత్రం అందజేశారని ఎంపీ కార్యాలయ ప్రతినిధి తెలిపారు. వందేభారత్ రైలు కు చీరాల స్టాపింగ్ ఇవ్వాలని, విజయవాడ, గూడురు మధ్య నాలుగవ లైన్ నిర్మాణం, రేపల్లె, తెనాలి మధ్య రెండవ లైన్ నిర్మాణం, రేపల్లె, బాపట్ల మధ్య కొత్త లైన్ నిర్మాణం చేపట్టాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నట్లు కార్యాలయ ప్రతినిధి తెలిపారు.

తొమ్మిది గ్రానైట్ లారీలు సీజ్

ఒంగోలుక్రైం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రత్యేక తనిఖీలలో అక్రమంగా తరలిస్తున్న తొమ్మిది గ్రానైట్ లారీలను సీజ్ చేసినట్లు జిల్లా మైనింగ్ అధికారి టి.రాజశేఖర్ తెలిపారు. శని, ఆదివారాలలో మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించామన్నారు. ఒంగోలు నగరం శివారు ప్రాంతంలో మూడు గ్రానైట్ శ్లాబులు ఉన్న లారీలు చెన్నై పోర్టుకు తరలిస్తుండగా సీజ్ చేసి ఆర్టీసీ బస్టాండ్‌లో పెట్టామన్నారు. చీమకుర్తి గ్రానైట్ క్వారీల నుంచి పాలిషింగ్ యూనిట్లకు తరలిస్తున్న మూడు లారీలను సీజ్ చేసి చీమకుర్తి ఏపీఎండీసీ కాంపౌండ్‌కు తరలించారు. మరో మూడు లారీలు గుళ్లాపల్లి గ్రోత్ సెంటర్‌కు తరలిస్తుండగా సీజ్ చేసి మేదరమెట్ల పోలీసు స్టేషన్‌లో పెట్టామని తెలిపారు. ఈ దాడులలో గనుల శాఖ ఏడీ బి.రామచంద్ర, ఏజీ రవివర్మ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చంద్రశేఖర్‌కు మళ్లీ నోటీసులు



ఎమ్మెల్యే చంద్రశేఖర్‌కు నోటీసులు ఇస్తున్న ఎస్సై

ఎర్రగొండపాలెం రూరల్ నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): గత ఎన్నికల సమయంలో నిబంధనలు పాటించకుండా ఓటర్లను ప్రలోభాలకు గురిచేశారనే ఆరోపణలపై అప్పటి అధికారుల ఫిర్యాదు మేరకు ఎర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అందుకు సంబంధించిన 41ఏ నోటీసులను మంగళవారం ఆయన క్యాంప్ కార్యలయంలో పెద్దారవీడు ఎస్సై పి.అనిల్ కుమార్ అందజేశారు. ఇప్పటికే ఎర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో 5 కేసులు నమోదు కాగా పెద్దారవీడు మండలంలోని నమోదైన కేసుతో మొత్తం 6 కేసులు ఆయనపై నమోదయ్యాయి.

గొంతుకు టవల్ బిగించి.. కత్తితో పొడిచి!

- టంగుటూరులో వివాహిత దారుణ హత్య
- ఇంటికి తాళం వేసి వెళ్లిన దుండగులు

టంగుటూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన టంగుటూరులో వివాహిత దారుణ హత్యకు గురైంది. దుండగులు ఆమె గొంతుకు టవల్ బిగించి, కత్తితో పొడిచి చంపారు. ఈ ఘటన మంగళవారం వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు.. బొడ్డపాటి హైమావతి (40), పెదరంగారెడ్డి దంపతులు స్థానిక పోతుల చెంచయ్య మెమోరియల్ కాలేజీ రోడ్డులో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలున్నారు. పెద్దమ్మాయికి వివాహమైంది. రెండో కుమార్తె ఒంగోలులోని ఓ ప్రైవేటు కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతోంది. పెదరంగారెడ్డి కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఆదివారం రాత్రి 11.30 గంటల సమయంలో తిరుపతి వెళ్తున్నట్లు చెప్పి ఇంటి నుంచి బయల్దేరారు. సోమవారం ఉదయం భార్యకు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. వెంటనే టంగుటూరులోనే నివాసం ఉండే తన తమ్ముడికి ఫోన్ చేశారు. ఇంటికెళ్లి మీవదిన చేత ఫోన్ చేయించమని చెప్పారు. దీంతో చిన్నరంగారెడ్డి ఇంటికెళ్లి చూడగా తాళం వేసి ఉంది. హైమావతి ఎక్కడికైనా వెళ్లి ఉంటుందనుకొని ఇదేవిషయాన్ని అన్నయ్యకు చెప్పారు. తన ఫోన్‌కు భార్య నుంచి రోజంతా సమాధానం లేకపోవడంతో కంగారుపడిన రంగారెడ్డి మంగళవారం పెద్దకుమార్తెకు సమాచారం ఇచ్చారు. ఆమె భర్తను వెంటబెట్టుకొని టంగుటూరు చేరుకుంది. ఇంటి బయట హైమావతి చెప్పులు ఉండటంతో అనుమానంతో తాళం పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా ఆమె రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉంది.

దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

సమాచారం అందుకున్న టంగుటూరు పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. హైమావతి మృతదేహాన్ని పరిశీలించారు. గొంతుపైన కత్తిపోట్లు, ఎడమ మణికట్టుపై కత్తి గాయం కనిపించాయి. మెడలో టవల్ ఉంది. దీంతో దుండగలు గొంతుకు టవల్ బిగించి కత్తితో పొడిచి చంపి ఉంటారని అనుమానిస్తున్నారు. ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, సింగరాయకొండ సీఐ హజరత్తయ్య, టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వరరావు ఘటన జరిగిన ఇంటిని పరిశీలించారు. క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్‌ను పిలిపించారు. డాగ్ ఆ పరిసరాల్లోనే తిరగడం కనిపించింది. పోలీసులు కేసు నమోదు చేశారు. హైమావతిని హత్య చేసింది ఎవరు? అందుకు కారణం ఏమిటి? అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. తొలుత కాల్‌డేటాను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ఒంగోలు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. విభిన్న వర్గాలు, రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం, వివిధ ప్రజాసంఘాల వారు ఈ వేడుకల్లో భాగస్వాములయ్యారు. జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఇతరచోట్ల రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడంతోపాటు రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞలు చేశారు. ఈసారి వజ్రోత్సవం కావడంతో మరింత ఘనంగా నిర్వహించారు.


గంగమ్మ దేవాలయం సమీపంలో రోడ్డుపై పడిపోయిన గ్రానైట్ ముడిరాళ్లు

రోడ్డుపై పడిన గ్రానైట్ ముడిరాళ్లు

- తప్పిన ప్రమాదం
- ఒకే లారీపై రెండు రాళ్ల తరలింపుతోనే ప్రమాదం

బల్లికురవ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : గ్రానైట్ రాయిని రవాణా చేసే సమయంలో తగిన జాగ్రత్తలు చేపట్టకపోవడంతో రోడ్డుపై లారీ పై నుంచి రెండు పెద్ద రాళ్లు కింద పడిపోయాయి. అ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. సంతమాగులూరు మండలం గురిజేపల్లి నుంచి బల్లికురవ వైపు వస్తున్న ట్రాలీ లారీపై సోమవారం రాత్రి రెండు బండ రాళ్లను తీసుకు వస్తుండగా ఒకేషనల్ శిక్షణ కేంద్రం భవనం వద్దకు వచ్చే సరికి లారీ అదుపు తప్పి లారీ మార్జిన్‌లోకి పోవడంతో రెండు రాళ్లు కింద పడిపోయాయి. లారీ డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. మలుపు కావడంవల్లే ప్రమాదం జరిగి ఉంటుందని బాటసారులు తెలిపారు. రెండు రాళ్లు ఒకే మారు రవాణా చేయడం వలనే ప్రమాదం జరిగి ఉంటుందని వారు తెలిపారు. పరిమితికి మించి గ్రానైట్ ముడి రాయి రవా ణా చేస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదని ప్రతి రోజు ఏదో ఒక రోడ్డులో రాళ్లు పడిపోతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

డాక్టర్ లేరు..మందులు దొరకవు

- అరకొర సిబ్బంది
- పశువుల ఆసుపత్రుల్లో దుస్థితి
- ఇబ్బంది పడుతున్న పోషకులు

పర్చూరు, నవంబరు 26 : పశు వైద్యశాలలకు గ్రహణం పట్టింది. ఆసుపత్రికి సిబ్బంది, మందుల కొరత, అరకొర వసతులతో పశు పోషకులు ఇబ్బందులు పడుతున్నారు. మందులు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటు మందుల దుకాణాలకు వెళ్లి కొనుక్కోవల్సిన పరిస్థితి వస్తుందని పోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్చూరు సబ్ డివిజన్ పరిధిలో ఏ పశువుల ఆసుపత్రికి వెళ్లినా ఇదే పరిస్థితి కన్పిస్తుంది. కనీసం వైద్యుడు కూడా లేకపోవడం దారుణం. ఏడాదిగా మందులు లేక ఇబ్బంది పడుతున్నామని పోషకులు వాపోతున్నారు. పశు పోషకులను ప్రోత్సహించాలన్న ప్రభుత్వ ప్రకటన ఆసుపత్రులు, వాటికి సంబంధించిన పథకాల అమలులో నిర్లక్ష్యం చోటుచేసుకుంటోందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

భారంగా మారిన పశు పోషణ

ప్రస్తుత పరిస్థితుల్లో పశు పోషణ భారంగా మారింది. గ్రాసం దొరక్క, రూ.వేలకువేలు పెట్టి కొనలేక పోషకులు అవస్థలు పడుతున్నారు. ఇది చాలక పశువుల ఆసుపత్రిలో సరైన వైద్యం, మందులు దొరక్క ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని పోషకులు అంటున్నారు.

ఇన్‌చార్జి వైద్యులే దిక్కు

పశువుల ఆసుపత్రిలో వైద్యుల కొరత వేధిస్తోంది. ఎక్కడ చూసినా ఇన్‌చార్జి వైద్యులే దిక్కవుతున్నారు. వారు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు అందుబాటులో ఉంటారో తెలియక పోషకులు ఇబ్బంది పడుతున్నారు. పశువులను ఆసుపత్రికి తీసుకువచ్చి, డాక్టర్ లేరంటే వ్యయప్రయాసలతో వెళ్లాల్సి వస్తోందని చెప్తున్నారు. నూతలపాడులో వైద్యుడు లేక ఇన్‌చార్జి వైద్యుడి పై ఆధాపడాల్సి వస్తోంది. కారంచేడు మండలం స్వర్ణలో వైద్యుడు లేక వీఏలతో సరిపెట్టుకుంటున్నారు.


నూతలపాడు పశువుల ఆసుపత్రిలో డాక్టర్ లేక వైద్యం అందిస్తున్న ఒప్పంద ఉద్యోగులు

పశు పోషణ భారం



పశు పోషణ భారంగా మారింది. ఒక పక్క పశు గ్రాసం అందక మరో ప్రక్క పశువులకు జబ్బు చేస్తే ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు దొరక్క ప్రైవేటుగా వేలకువేలు ఖర్చు చేస్తున్నాం. దీంతో పశువులను పెంచాలంటేనే భయమేస్తుంది.

- అవిశెట్టి హనుమంతురావు, నూతలపాడు

ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



మాకు ఐదు పశువులు ఉన్నాయి. వాటి ఆధారంగానే జీవిస్తున్నాం. ప్రస్తుతం వాటి పోషణ భా రంగా మారింది. గ్రాసం ధర బాగా పెరిగింది. ఆసుపత్రిలో వైద్యుడి కొరత, మందులు లేక ప్రైవేటుగా కొనుగోలు చేయడం ఆర్థిక భారంగా మారింది. ప్రభు త్వం చర్యలు తీసుకోవాలి.

- ఉజిని చిన్నబాబు, నూతలపాడు


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ జీవీ చౌదరి

బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి

బల్లికురవ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రతి విద్యార్థి తల్లి దండ్రులు పెట్టుకొన్న నమ్మకాన్ని నిలబెట్టు కోవాలంటే ఇష్టపడి చదివి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఎస్ఐ జీవీ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కొప్పెరపాడు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య అందుతుందన్నారు. క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అడపిల్లలకు 18 ఏళ్లు నిండకుండా వివాహాలు చేయాలని చూస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. బాల్య వివాహాలు చేసిన ప్రోత్సహించిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు నాగినేని సాంబశివరావు, దమ్ము అంజయ్య, మక్కెన రామారావు పాల్గొన్నారు.

నేడు కరెంట్ సరఫరా నిలిపివేత

పంగులూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : పంగులూరు సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం రెండు గంటలపాటు కరెంట్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఏఈ అనిల్‌కుమార్ తెలిపారు. మరమ్మతుల దృష్ట్యా బుధవారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు సరఫరా ఉండదని తెలిపారు.

సర్వీసు రోడ్డు పక్కన కాల్వలు నిర్మించండి


అండరుపాస్ వద్ద పరిశీలిస్తున్న హైవే అధికారులు

మార్టూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మార్టూరు సెంటర్లో తూర్పు వైపున సర్వీసు రోడ్డు పక్కన సైడు కాల్వలను నిర్మించాలని హైవే అధికారులను టీడీపీ నాయకులు కోరారు. మంగళవారం హైవే అధికారులు మార్టూరులో పెద్ద అండర్ పాస్ వద్ద గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పబ్లిక్ టాయ్‌లెట్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులతో హైవే అధికారులు మాట్లాడారు. దాంతో నాయకులు వర్షాలు కురిసినపుడు పెద్ద అండర్ పాస్ వద్ద ఇరువైపులా భారీగా వర్షపు నీళ్లు నిలబడిపోతున్నాయని, సర్వీసు రోడ్డు పక్కన కాల్వల నుంచి నీళ్లు సక్రమంగా వెళ్లడంలేదని, తదితర సమస్యలను పరిష్కరించాలని హైవే అధికారులను అడిగారు. అందుకు సంబంధించిన పూర్తి వివరాలను తమకు లిఖిత పూర్వకంగా అందజేయాలని వారు నాయకులను కోరారు. అంతేగాకుండా పబ్లిక్ టాయ్‌లెట్ల నిర్మాణాన్ని పూర్తిచేసుకోవాలన్నారు. కార్యక్రమంలో షేక్ రజాక్, తొండెపు ఆదినారాయణ, గొట్టిపాటి వెంకట్రావు, మందపాటి అంజయ్య, ముక్తిపాటి సాయిబాబా, మువ్వా సాంబయ్య పాల్గొన్నారు.

రాగి వైరు చోరీపై కేసు

బల్లికురవ, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వల్లాపల్లి గ్రామ పోలాల్లో ఈ నెల 4వ తేదీన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో ఉన్న రాగి వైరును గుర్తు తెలియని దొంగలు చోరీ చేసిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ జీవీ చౌదరి తెలిపారు. వల్లాపల్లి గ్రామంలో ఉన్న పంట పొలంలో ఏర్పాటు చేసిన 25 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి అందులోని వైరును తస్కరించారు. ఏఈ శ్రీనివాసరావుకు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన్నట్లు ఎస్ఐ తెలిపారు.

మద్యం దుకాణాల్లో అధికారుల తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

చీరాలటౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మద్యం దుకాణదారులు రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూసుకోవాలని ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు అన్నారు. సీఐ ఆదేశాల మేరకు ఎస్ఐ శ్రీహరి మంగళవారం చీరాల, వేటపాలెం మండలపరిధిలోని పలు వైన్ షాపుల్లో తనిఖీలు చేశారు. రికార్డులు, మద్యం నిల్వలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మకాలు చేయాలని ఆదేశించారు. మద్యం అక్రమ రవాణా చేస్తున్న హరిప్రసాద్ నగర్‌కు చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని, 12 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మద్యం అక్రమ విక్రయాలపై చర్యలు

వేటపాలెం(చీరాల), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మద్యం విక్రయాలను అక్రమంగా జరిపితే చర్యలు తప్పవని ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. రామన్నపేట కొత్త కాలువ బ్రిడ్జి వద్ద అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారనే సమచా రం మేరకు ఎస్సై సిబ్బందితో కలసి శ్రీకాంత్ అనే వ్యక్తిని అదుపులోని, 8 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



మద్యం సీసాలు, నిందితునితో ఎస్ఐ వెంకటేశ్వర్లు

ఘనంగా భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవం

అంబేడ్కర్‌కు పలువురి నివాళి


అమరావతిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి గొట్టిపాటి


ఇడుపులపాడులో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

అద్దంకి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. అమరావతిలోని సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎం చం ద్ర బాబునాయుడుతో కలిసి విద్యుత్ శాఖ మం త్రి గొట్టిపాటి రవికుమార్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. పట్టణంలోని బంగ్లా రోడ్డులో అంబేడ్క ర్ విగ్రహానికి టీడీపీ నేతలు సందిరెడ్డి శ్రీనివాసరావు, మన్నం త్రిమూర్తులు, కోటయ్య, చుండూరి మురళీ సుధాకర్ నివాళులర్పించారు.

అద్దంకిటౌన్ : ఎంపీడీవో కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు భారత రాజ్యాంగం, పౌరుని హక్కులు, విధులు అనే అంశంపై వ్యాసరచన పోటీల ను నిర్వహించి, విజేతలకు బహుమతులను ఎంపీడీవో బత్తిని సింగయ్య అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంగ్లారోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్‌బాబు, పట్టణ అభివృద్ధి కమిటీ చైర్మన్ త్రిమూర్తులు పాల్గొన్నా రు. రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యం లో అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ దుర్గాగాయత్రి ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది రజని విద్య విలువను వివరించారు. బొమ్మనంపాడు జడ్పీహెచ్‌ఎస్ లో హెచ్‌ఎం శ్రీనివాసమూర్తి అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమం జరిగింది. చక్రాయపాలెం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కేవీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, డిబెట్, క్విజ్ పోటీలను నిర్వహించి బహుతులను అందజేశారు.

పంగులూరు : ఎంపీడీవో కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీడీవో స్వ రూపారాణి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ హనుమంతరావు, ఏపీ వో సంతోషం, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగం ఓ ప విత్ర గ్రంథమని, ప్రజాస్వామ్యానికి, దేశ ప్ర జలకు రక్షణ కవచమని పలువురు వక్తలు పేర్కొన్నారు. గ్రామ సచివాలయంలో మంగళవారం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం, టీడీపీ మం డల అధ్యక్షుడు రావూరి రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

చీరాల : భారత రాజ్యంగ ఆమోద దినోత్సవాన్ని గురువారం నియోజకవర్గంలో పలుచోట్ల ఘనం గా జరుపుకున్నారు. వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ నాయకులు, కార్యకర్తలతో కలసి ముక్కోణపు పార్కు సెంటర్లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దళిత, ప్రజా సంఘాల ప్రతినిధులు మార్పు గ్రెగోరి, పైడి రాజేష్, బుజ్జిబాబు, సుధాకర్, చిట్టిబాబు, మేరిబాబు తదితరులు పలు సెంటర్లలో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. పలువురు టీడీపీ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

యద్దనపూడి : మంగళవారం యద్దనపూడి ఎంపీడీవో కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో షేక్ మహమ్మద్ అఖిబ్ జావెద్ ఉద్యోగులు, సిబ్బందితో రా జ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం లో ఏవో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఇంకొల్లు : ఇడుపులపాడు ఉన్నత పాఠశాల, ఇంకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో రా జ్యాంగ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యా యులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

చినగంజాం : మండలంలో రాజ్యాంగ అవతరణ దినోత్సవాన్ని మంగళవారం ఘ నంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జె.ప్రభాకరరావు ఆధ్వర్యంలో సిబ్బంది, వీఆర్వోలు, కడవకుదురు ఉన్నత పాఠశాలలో కొండేపి రామారావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెదగంజాం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జూనియర్, సీనియర్ విభాగాలలో క్విజ్ పోటీలను నిర్వహించి, బహుమతులను అందజేసినట్లు హెచ్‌ఎం ఎం.దేవదత్తం తెలిపారు. సెంటర్‌లోని అంబేడ్కర్ వి గ్రహానికి చినగంజాం గ్రామ సర్పంచ్ రాయ ని ఆత్మారావు ఆధ్వర్యంలో టీడీపీ నాయకు లు నివాళులర్పించారు.

పర్చూరు : తహసీల్దార్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి తహసీల్దార్ బ్రహ్మ య్య నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ పి.సుధారాణి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రేంకుమార్, వీఆర్వోలు, స్పింది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వెంకటేష్

ప్రగడ కోటయ్య ప్రజల మనిషి

వైసీపీ ఇన్‌చార్జి వెంకటేష్

చీరాల, నవంబరు 26(ఆంధ్రజ్యోతి) : ప్రజాబంధు ప్రగడ కోటయ్య ప్రజల మనిషి. అయన నేటి తరం నేతలకు ఆదర్శప్రాయుడని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. ప్రడగ కోటయ్య వర్ధంతి సందర్భంగా మంగళవారం కోటయ్య విగ్రహం వద్ద ప్రజాబంధు ప్రగడ కోటయ్య యూత్ వలంటరీ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, డాక్టర్ వరికూటి అమృతపాణి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రడగ అందించిన సేవలను మననం చేసుకున్నారు. కోటయ్య విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా అభిమానులు, పలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కూటమి నాయకుల నివాళి

పలువురు కూటమి నాయకులు మంగళవారం ప్రగడ కోటయ్య వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాబంధు ప్రగడ కోటయ్య చీరాల నియోజవకర్గంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాడుపడ్డారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో పత్తిని అమ్మాలి

మార్టూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : ఖరీఫ్‌లో పతి సాగు చేసిన రైతులు చిలకలూరిపేటలోని తిరుమల స్పిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని మండల వ్యవసాయ అధికారి వీరగంధం కిరణ్ కుమార్ రైతులకు చెప్పారు.మంగళవారం మండలంలోని ద్రోణాదుల గ్రామంలో పొగాకు కు ప్రత్యామ్నాయంగా పప్పు దినుసులు సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. కిరణ్ కుమార్ రైతులతో మాట్లాడుతూ పొగాకు సాగు చేసిన రైతులు నష్టాలకు గురికాకుండా ప్రత్యామ్నాయంగా పప్పుదినుసులు, మొక్కజొన్న సాగుపై దృష్టిసారించాలన్నారు. ఆ వివరాలు కోసం రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

మహాత్మాగాంధీ విగ్రహం ఏర్పాటు

వేటపాలెం (చీరాల), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో మంగళవారం ఏపీ ఆర్యవైశ్య మహా సభ ఒంగోలు వారి సహకారంతో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్, లయన్ క్లబ్‌ల ప్రతినిధులు, ఆర్యవైశ్య ప్రతినిధులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


లబ్ధిదారునికి చెక్కును అందజేస్తున్న టీడీపీ నాయకులు

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

మార్టూరు, నవంబరు 26 : ఆసుపత్రిలో వైద్య ఖర్చులు నిమిత్తం మార్టూరుకు చెందిన షేక్ దరియాబీకి ఎల్‌వోసీ లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద రూ.2.50లక్షలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మంజూరు చేయించారు. దాంతో దరియాబీ కుటుంబ సభ్యులకు మంగళవారం ఏలూరి క్యాంపు కార్యాలయంలో టీడీపీ నాయకులు అందచేశారు కార్యక్రమంలో కామేపల్లి హరిబాబు, షేక్ రజాక్, తొండెపు ఆదినారాయణ, ఉప్పలపాటి తిరుపతిరాజు పాల్గొన్నారు.

అద్దంకిలో చోరీ

- శ్రీరామ్ ఏజెన్సీ షాపు షట్టర్ పగులగొట్టి
- రూ.15.35లక్షల అపహరణ


శ్రీరామ్ ఎజెన్సీస్ షాపులో విచారిస్తున్న చీరాల డీఎస్పీ మొయిన్, సీఐ కృష్ణయ్య

అద్దంకి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : పాడి ఆవుల కొనుగోలుకు ఉంచిన నగదు అపహరణకు గురైంది. పోలీసుల కథనం మేరకు.. అద్దంకి పట్టణంలోని సంజీవనగర్ రోడ్డులో శ్రీరామ్ ఏజెన్సీ నిర్వహించే 16వ వార్డు కౌన్సిలర్ మేడం రమణ, రాంగోపాలరెడ్డి దంపతులకు ముండ్లమూరు మండలం చంద్రగిరి సమీపంలో శ్రీరామ్ డెయిరీతో పాట డెయిరీ ఫామ్ కూడా ఉంది. ఈ క్రమంలో నిత్యం పెద్ద మొత్తం లో నగదు లావాదేవీలు జరుగుతుంటాయి. తమిళనాడులోని ఈరోడ్ వెళ్లి పాడి ఆవుల కొనుగోలు కోసం రూ.20లక్షల నగదును సోమవారం అద్దంకిలోని శ్రీరామ్ ఏజెన్సీలో ఉంచారు. అందులో సుమారు రూ.5లక్షలను ఇతర అవసరాలకు వాడారు. మిగిలిన నగదును క్యాష్ కౌంటర్‌లోనే ఉంచి తాళం వేసి వెళ్లారు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు షాపు పైన ఉన్న లిఫ్ట్ షట్టర్ తాళం పగులగొట్టి షాపులోకి ప్రవేశించారు. క్యాష్ కౌంటర్ తాళం కూడా పగులగొట్టారు. అందులో ఉన్న రూ.15.35 లక్షల నగదును అపహరించుకుపోయారు. మంగళవారం ఉదయం షాపు వద్దకు రాగా చోరీ జరిగినట్లు గుర్తించారు. షాపులో మొత్తం 16 సీసీ కెమెరాలు ఉండగా, సోమవారం నుండే పనిచేయడం లేదని రామ్‌గోపాలరెడ్డి పోలీసులకు తెలిపారు. గతంలోనూ ఇదే దుకాణంలో పట్టపగలు చోరీ జరిగింది. ఘటనా స్థలాన్ని చీరాల డీఎస్పీ మొయిన్, సీఐ కృష్ణయ్య, ఎస్సై ఖాదర్‌బాషా పరిశీలించారు. క్లూస్‌టీమ్ వేలిముద్రలు సేకరించారు. సాధారణంగా అంత మొత్తం నగదు షాపులో గతంలో ఎప్పుడూ ఉంచకపోవడం, సోమవారం నుంచే సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, షాపు పై నుంచి లిఫ్ట్‌కు ఉన్న షట్టర్ నుంచి సులువుగా షాపులోకి రావచ్చని తదితర అంశాలు అన్నీ క్షుణ్ణంగా తెలిసిన వ్యక్తుల ప్రమేయంతోనే చోరీ జరిగి ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పోలీసులు కూడా ఆ కోణంలోనే విచారణ చేస్తున్నట్లు తెలుస్తుంది. చోరీ జరిగిన విషయాన్ని తెలుసుకున్న వైసీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి పాణెం చినహనిమిరెడ్డి స్థానిక వైసీపీ నాయకులతో కలిసి వచ్చి చోరీ జరిగిన షాపును పరిశీలించి మేడం రమణ, రామ్‌గోపాలరెడ్డితో మాట్లాడారు.







రాపూరు : అభయారణ్యంలో దుముకుతున్న జలపాతం

మళ్లీ గండం!

నెల్లూరు : సండేమార్కెట్లో వర్షపునీరు

- రోజంతా వర్షం.. పడిపోయిన ఉష్ణోగ్రతలు
- వణికిపోతున్న జిల్లా ప్రజానీకం
- లోతట్టు ప్రాంతాల జలమయం
- నేడు కూడా మోస్తరు నుంచి భారీ వాన

6

నెల్లూరు (హరనాథపురం), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : సరిగ్గా రెండు వారాల క్రితం మూడు రోజులపాటు కురిసిన వర్షంతో తీవ్ర ఇబ్బందులు పడ్డ జిల్లాప్రజానీకానికి ఇప్పుడూ అదే పరిస్థితి ఏర్పడింది. బంగాళాఖాతంలో వాయు'గండం' అంటేనే హడలిపోయే పరిస్థితి తలెత్తింది. తాజాగా వాయుగుండం ప్రభావంతో మంగళవారం ఉదయం నుంచి జిల్లావ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. జిల్లాలో సగటు వర్షపాతం 5.7 మి.మీ, అత్య. ధికంగా నెల్లూరురూరల్‌లో 40.6, అత్యల్పంగా ఆత్మకూరు, ఏఎస్‌పేటలో 1 మి.మీ వర్షం కురిసింది. ముఖ్యంగా నెల్లూరు నగరంలో భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు, రోడ్లన్నీ జలమయం అయ్యాయి. అధికారుల అప్రమత్తతతో రైల్వే అండర్ బ్రిడ్జీలలో నీరు



నెల్లూరు : కరెంటాఫీస్ సెంటర్ సమీపంలో గతుకుల రోడ్డుపై వాహనదారులు, పాదచారులు

చేరినా తక్షణమే తొలగించారు. మురుగు కాలువ ల్లో చెత్తాచెదారం పేరుకుపోవ డంతో నీరు ముందు కు కదలక ఇళ్ల ముందు చేరిపోయాయి. బుధవారం కూడా జిల్లాలో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం స్పష్టం చేడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్త మైంది.

రామాయపట్నం పోర్టు అనుబంధ పరిశ్రమల ఏర్పాటు కోసం ఏపీ మారిటైమ్ బోర్డు చేపట్టిన భూ సేకరణ ప్రక్రియపై రైతుల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో నిబంధనలు తోసిరాజని, ప్రజల అభ్యంతరాలను పక్కకు నెట్టి బలవంతంగా చేపట్టిన భూసేకరణ ప్రక్రియ ప్రస్తుతం కూడా అదేరీతిలో కొనసాగుతుండటంపై ఆందోళన వ్యక్తమవుతోంది. తమ అభ్యంతరాలకు అనుగుణంగా 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూములు తీసుకోవాలని కోరుతున్నా ఖాతరు చేయకుండా భూసేకరణ ప్రక్రియను అధికారులు కొనసాగిస్తున్నారు.

- కందుకూరు (ఆంధ్రజ్యోతి)

- రామాయపట్నం పోర్టు పరిసరాల్లో బలవంతపు భూసేకరణ
- ఏపీ మారిటైమ్ బోర్డు ద్వారా వెయ్యి ఎకరాల సేకరణ పూర్తి
- గ్రామాల్లో చక్రం తిప్పుతున్న దళారులు
- అభ్యంతరాలు బేఖాతరు.. నిబంధనలూ గాలికి
- అధికారుల తీరుపై రైతుల పెదవి విరుపు

ఇచ్చి తీరాల్సిందే!

రామాయపట్నం పోర్టు అనుబంధంగా పరిశ్రమల ఏర్పాటు కోసం గుడ్లూరు మండలం లోని చేవూరు, రావూరు, ఏలూరు పాడు గ్రామాల పరిధిలో 5,268 ఎకరాలు, కావలి రూరల్ మండ లంలో 4411 ఎకరాలు సేకరించాలని గత వైసీపీ ప్రభుత్వం నిర్ణయించింది. తొలుత ఏపీఐఐసీ ద్వారా ఈ భూమిని సేకరించాలని ప్రయత్నిం చినా రైతుల నుంచి ఎదురవుతున్న ప్రతిఘటనను గుర్తించిన అప్పటి ప్రభుత్వం ఏపీ మారిటైమ్ బోర్డు ద్వారానే భూసేకరణకు శ్రీకారం చుట్టింది. ఏపీ మారిటైమ్ బోర్డుకు భూములు ఇవ్వాల్సిందేనని లేనిపక్షంలో భూసమీకరణ చట్టాన్ని ప్రయోగించి భూములు లాగేసుకుంటామని రైతులను హెచ్చరించింది. దీంతో ఆయా గ్రామాల రైతులు పలు వురు కోర్టులను ఆశ్రయించడమేగాక భూములు ఇచ్చేందుకు ససేమిరా అన్నారు. అయినా వివిధ రకా లుగా భూసేకరణ ప్రక్రియను ప్రారంభించి అప్పట్లోనే 300 ఎకరాలకుపైగా సేకరించారు. అయితే ప్రభుత్వం మారింది కనుక తమకు న్యాయం జరుగుతుందని ఆశించిన రైతులు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోగా అదే పద్ధతిలో ప్రస్తుతం కూడా భూసేకరణ ప్రక్రియను కొనసాగిస్తూ వెయ్యి ఎకరాలకుపైగా భూమిని సేకరించారు.



ఏపీ మారిటైమ్ బోర్డు ద్వారా సేకరించదలచిన భూముల్లో ఉన్న మామిడిచెట్లు. ఈ తోటలు బహిరంగ మార్కెట్లో రూ.కోటి ధర పలుకుతుండగా 23 లక్షలకే సేకరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

● మార్కెట్ ధరకంటే తక్కువకు..

ఈ భూసేకరణ ప్రక్రియలో నిబంధలను పూర్తిగా పక్కనపెట్టేశారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూమి కోల్పోయే రైతుకు మార్కెట్ ధరకు నాలుగు రెట్లు పరిహారంగా ఇవ్వాలి. కానీ చేవూరు, రావూరు, ఏలూరుపాడు గ్రామాలలో ఈ నిబంధనను అమలు చేయటం లేదు. ఈ గ్రామాలలో సాధారణ భూముల ధర ఎకరం 7.70 లక్షలు మార్కెట్ ధరగా ఉంది. నిబంధ నల ప్రకారం ఎకరానికి రూ.30.8 లక్షలు పరిహారంగా ఇవ్వాలి. కానీ మార్కెట్ వాల్యూకి 1.25 రెట్లు మాత్రమే లెక్కించి ఆ మొత్తంకు సొలాషియంగా రెట్టింపు లెక్కించిన అధికారులు - మిగతా 6లో

త్వరలో బీజేపీ సంస్థాగత ఎన్నికలు

● ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డి

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికలు త్వరలో నిర్వ హించనున్నట్లు పార్టీ కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఆరు జిల్లాలకు పార్టీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా తనకు బాధ్య తలు అప్పగించడం ఆనందంగా ఉందన్నారు. నెల్లూరులోని బీజేపీ జిల్లా కార్యాల యంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో సురేష్‌రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అతిపెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ అవతరించిం దని చెప్పారు. పార్టీని మరింత బలోపేతం చేసి ఒక్కో పోలింగ్ బూత్‌కు ఇద్దరు క్రియాశీలక సభ్యులను నియమించి, క్షేత్రస్థాయిలో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తా మని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భైరి శ్రీనివా సులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భరత్‌కుమార్ యాదవ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, నాయకులు మధు, మిడతల రమేష్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డెల్టాకు నీటి సరఫరా

నిలుపుదల

అనంతసాగరం, నవంబరు 26 (ఆంధ్ర జ్యోతి): సోమశిల జలాశయం నుంచి పెన్నాడెల్టాకు నీటి సరఫరాను మంగళవారం ఆపినట్లు ఇంజనీర్లు తెలిపారు. ఎగువ నుంచి 5,181 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుం డగా, డ్యాంలో 70.602 టీఎంసీల నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. కండలేరుకు 2,500, ఉత్తర కాలువకు 700, దక్షిణ కాలువకు 400 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.

● కండలేరులో..

రాపూరు (ఆంధ్రజ్యోతి) : కండలేరు డ్యాంలో 52 టీఎంసీల నీరు ఉన్నట్లు డ్యాం ఏఈ తిరుమలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వాయుగుండం ప్రభావం వల్ల నీటి సామర్థ్యం మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇన్‌ఫ్లో ఏమీ లేకపోగా అవుట్ ఫ్లో మాత్రం 1760 క్యూసెక్కులు ఉన్నట్లు ఆయన తెలిపారు.



- ఆర్అండ్‌బి అధికారుల ధైర్యం.. ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు
- 25 శాతంలోపు జరిగిన వర్కుల రద్దుకు సర్కారు నిర్ణయం
- ఆ రోడ్ల వివరాలు పంపాలని ఉన్నతాధికారుల ఆదేశాలు

ఛ.. నిజంగా!

ప్రభుత్వ ఆదేశాలనే ఆర్అండ్‌బీ అధికారులు ధిక్కరించారా? తప్పుడు నివేదికలతో ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారా? ప్రారంభం కాని వర్కులు కూడా 25 శాతం పనులు జరిగినట్లు నివేదికలు ఇచ్చారా? అంటే విశ్వసనీయ వర్గాల నుంచి అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రభుత్వానికి అందజేసిన వర్కుల స్టేటస్ వివరాలను అడిగినా ఆ శాఖ అధికారులు బయటపెట్టక పోవడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుతోంది. దెబ్బతిన్న రోడ్లను ప్రియారిటీ పద్ధతిలో బాగు చేయాలన్న కూటమి ప్రభుత్వ ఉన్నత లక్ష్యానికి జిల్లాలోని ఆర్అండ్‌బీ అధికారులు తూట్లు పొడుస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులే ఇప్పుడూ అదే స్థానాల్లో ఉండటంతో ఆ ప్రభుత్వ పోకడలు ఇంకా కొందరు అధికారుల్లో పోలేదని ఆర్అండ్‌బీ వర్గాలే బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

నెల్లూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లపాటు రోడ్లను పట్టించుకున్న నాథుడు లేడు. ఏ రోడ్డు చూసినా ఏమున్నది గర్వకారణం అన్న రీతిలో గుంతలమయంగా మారిపోయాయి. ప్రజల నుంచి విన్నపాలు అందినా.. చివరకు ఆగ్రహావేశాలు వ్యక్తమైనా రోడ్లకు మాత్రం మోక్షం కలగలేదు. పేరుకు మాత్రం ఏటా లెక్కకు మించి అనుమతులు ఇస్తూ వచ్చారు. వాటికి కాంట్రాక్టర్లు టెండర్లు వేయడం.. ఆ తర్వాత బిల్లులు ఇవ్వడం లేదన్న సాకుతో పనులు చేయకపోవడం గత ప్రభుత్వంలో పరిపాటిగా మారింది. 20 శాతం పనులు చేయడం.. ఆ తర్వాత బిల్లులు మంజూరుకాక కాంట్రాక్టర్లంతా కోర్టును ఆశ్రయించడంతో ఇప్పుడు కొన్ని వేల కేసులు హైకోర్టులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పాలన మొదలయ్యాక దెబ్బతిన్న రోడ్లను బాగు చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకుంది. ఒక వైపు పెండింగ్ బిల్లులను క్లియర్ చేస్తూనే మరో వైపు ప్రియారిటీ పద్ధతిలో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే బడ్జెట్‌కు మించి వర్కులను అనుమతులిచ్చి ఉండటంతో బాగా దెబ్బతిన్న రోడ్లకు కొత్తగా అనుమతులివ్వడం ఆర్థికపరంగా ఇబ్బందిగా మారింది. ఆ క్రమంలో గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చి, ఆ తర్వాత పనులు మొదలుపెట్టకుండా అలానే ఉన్న రోడ్ల వర్కులను రద్దు చేయాలని ఈ ఏడాది సెప్టెంబరులో నిర్ణయించింది. అసలు ప్రారంభం కాని వర్కులే కాకుండా 25 శాతం లోపు పనులు జరిగిన వర్కులను కూడా రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ జాబితాలో సీఆర్ఐఎఫ్, స్టేట్ హైవేస్, మేజర్ డిస్ట్రిక్ రోడ్లు ఉన్నాయి. నాబార్డ్ వర్కులు, కొన్ని కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం ఉన్న వర్కులను ఇందులో మినహాయించారు.

● ఎందుకంత దాపరికం?

గత ప్రభుత్వంలో అనుమతులిచ్చి అసలు ప్రారంభం కాని వర్కులు, 25 శాతంలోపు పనులు జరిగిన వర్కులు జిల్లాలో రూ.వందల కోట్లలోనే ఉన్నాయి. ఒక్క సీఆర్ఐఎఫ్ కింద మంజూరై పనులు జరగనివి నెల్లూరు-పొదలకూరు-సైదాపురం రోడ్డు, నెల్లూరు-మైపాడు రోడ్డు, గూడూరు-తురిమెర్ల రోడ్డు, కలిగిరి-ఓబులేటివారిపాలెం రోడ్లు ఉన్నాయి. వీటి విలువే సుమారు రూ.120 కోట్ల వరకూ ఉంటుంది. ఇక ఎస్‌హెచ్, ఎండీఆర్ రోడ్లు కూడా పదుల సంఖ్యలోనే ఉన్నాయి. వీటి విలువ మరో రూ.100 కోట్లపైగా ఉంటుందని అంచనా. వీటన్నిటికీ గడిచిన రెండేళ్లలో టెండర్లు పూర్తి చేసి ఉన్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌కు ముందు మంజూరైన ఇటువంటి వాటి జాబితాను అక్టోబరు 30వ తేదీలోపు పంపాలని ప్రభుత్వం నుంచి ఆర్అండ్‌బీ అధికారులకు ఆదేశాలు అందాయి. అయితే జిల్లా నుంచి ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు వెళ్లినట్లు సమాచారం.

చాలా వర్కులు 25 శాతంలోపు పనులు జరిగి ఉన్నా అవన్నీ 25 శాతం పైన పనులు జరిగి నట్లు నివేదికల్లో చూపినట్లు తెలుస్తోంది. ఆఖరుకు అసలు ప్రారంభం కాని, రికార్డు కాని వర్కులను కూడా 25 శాతం పైన పనులు జరిగిన జాబితా లో చేర్చినట్లు ఆర్అండ్‌బీ వర్గాల ద్వారా తెలుస్తోంది. కొందరు అధికారులు ప్రభు త్వాన్ని తప్పుదారి పట్టిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రభు త్వానికి పంపిన వివరాలను ఇవ్వాలని ఆర్అండ్‌బీ అధికారు లను అడుగుతుంటే బయట పెట్టడం లేదు. ఎస్ఈ కార్యాల యంలో వివరాలు కోరగా నేరుగా ఈఈల స్థాయి నుంచే ప్రభుత్వానికి నివేదికలు వెళ్లిన ట్లు చెబుతున్నారు. ఈఈల కార్యాలయాల్లో వివరాలు కోరు తుంటే 'పరిస్థితులు అర్థం చేసుకోండి' అంటూ సమాధా నాలు ఇస్తుండడం గమనార్హం. అధికారులు వాస్తవ వివరాలనే ప్రభుత్వానికి పంపి ఉంటే ఎందుకు ఆ వివరాలు ఇవ్వ డానికి సముఖత చూడం లేదన్న ప్రశ్న తలెత్తుతోంది. జిల్లా నుంచి వెళ్లిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఏ రోడ్డు పరిస్థితేమిటన్న వాస్త వాలు తెలుస్తాయని ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి.

● ఆ కాంట్రాక్టర్ల కోసమేనా..?

సాధారణంగా ఒక రోడ్డు వర్కు అగ్రిమెంట్ జరిగాక రెండేళ్లలో ఆ పని - మిగతా 6లో

- ప్రారంభంకాని రోడ్లు కూడా 25 శాతం జరిగినట్లు నివేదికలు?
- క్షేత్రస్థాయిలో పనులు చేయించడంలో మాత్రం విఫలం
- ప్రయారిటీ వర్కుల మంజూరులో ప్రభుత్వానికి ఇబ్బందులు



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా జరుపుకు న్నారు. ప్రభుత్వ కార్యాల యాలతోపాటు విద్యాసంస్థలు, ఇతర కార్యాలయాల్లో మహాత్మా గాంధీ, బీఆర్.అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కాగా, చేజర్లలోని లుంబిని విద్యాలయ విద్యార్థులు 300 అడుగుల జాతీయ పతాకంతో భారీ ర్యాలీ చేపట్టారు.

మద్యం దుకాణం వద్దే వద్దు

● జోరువానలోనూ నిరసన దీక్ష

నెల్లూరు (సాంస్కృతికం), (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని వాకర్స్ రోడ్డు పరమేశ్వరి నగర్ వద్ద ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలంటూ స్థానికులు చేపట్టిన ఆందోళన 22వ రోజుకు చేరింది. మంగళవారం జోరువానలోనూ నిరసన కొనసాగించారు. ఆ దుకాణాన్ని తొలగించమని జిల్లా ఉన్నతాధికారులు చెబుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు.





ఇక్కడ పిల్లలు క్షేమమేనా?

లింగసముద్రం ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని అంగన్‌వాడీకేంద్రం ఆవరణలో పిచ్చిమొక్కలు, ఇతర చెట్లు, చిల్లచెట్లు ఏపుగా పెరిగి అడవిని తలపిస్తోంది. ప్రతిరోజూ ఈ కేంద్రానికి చిన్నారులు, అంగన్‌వాడీ సిబ్బంది ఈ కేంద్రానికి వెళ్లాలంటే భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దీని సమీపంలోనే ఉన్న పాడుబడిన నేలబావి నుంచి విషపురుగులు కేంద్రం ఆవరణలోకి వస్తున్నాయి. ఈ సమస్యతో పిల్లలను కేంద్రానికి పంపాలంటే తలిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

- లింగసముద్రం (ఆంధ్రజ్యోతి)

అల్లుకున్న నిర్లక్ష్యం

ఇళ్లముందు కరెంటు తీగలకు కాసింత ఎత్తులో ఉంటే చాలు చెట్లను తెగనరికే విద్యుత్ అధికారులు ఇదిగో ఈ చిత్రంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను అల్లుకుపోయిన తీగలను మాత్రం గాలికి వదిలేశారు. వలేటివారిపాలెం మండలంలోని అంకభూపాలపురం బస్‌షెల్టర్ నుంచి రామచంద్రాపురానికి వెళ్లే ప్రధాన రోడ్డులోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, స్తంభానికి పచ్చని తీగలు అల్లుకు న్నాయి. కండక్టర్ తీగలను సైతం తీగలు తాకుతుండడంతో విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అల్లుకున్న పచ్చటి తీగలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

- వలేటివారిపాలెం (ఆంధ్రజ్యోతి)



ఇచ్చి తీరాల్సిందే!

(5వ పేజీ తరువాయి)

ఎకరానికి 23 లక్షలు మాత్రమే చెల్లించి భూములను లాగేసుకుంటున్నారు. అలాగే ఈ గ్రామాలలో రోడ్డు పక్క భూములు ఎకరం మార్కెట్ ధర రూ.18.8 లక్షలు ఉండగా నివాస స్థలాలకు అనువైన భూములైతే 31 లక్షలుగా మార్కెట్ ధర ఉంది. అయితే భూసేకరణ చట్టం నిబంధనలు పాటించకపోతుండటంతో రైతులు భూములు కోల్పోవటమేగాక కోట్ల రూపాయలు నష్టపోతున్న పరిస్థితి. ఇక ఈ గ్రామాలలో రిజిస్ట్రేషన్ శాఖ నిర్ణయించిన మార్కెట్ ధరలు ఇవి కాగా వాస్తవంగా భూముల ధరలు రోడ్డు వెంట అయితే కోటి నుంచి కోటిన్నర లోపల భూములైతే 50 లక్షలకు తక్కువ కాకుండా పలుకుతున్నాయి. ఈ తరుణంలో సగానికి సగం ధరకే తమ భూములను ఏపీ మారిటైమ్ బోర్డు లాగేసుకోవడంపై రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

● అభ్యంతరాలు పక్కకునెట్టి

నిబంధనలు పాటించని అధికారులు ఆయా గ్రామాల ప్రజల అభ్యంతరాలను కూడా పరిగణలోకి తీసుకోకుండా భూసేకరణ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. మొత్తం భూములు తీసుకునే క్రమంలో భూసేకరణ చట్టం అమలుచేయటంతోపాటు తమ గ్రామాలను పునరావాస గ్రామాలుగా గుర్తించి ఆర్‌ఆర్ ప్యాకేజి అమలు చేయాలని, మరోచోట తమకు వ్యవసాయ భూములు చూపించి పునరావాస కాలనీలు నిర్మించాలని అప్పట్లో బాధిత రైతులు కోరారు. ఇదే అంశంపై హైకోర్టులో పిటీషన్లు కూడా దాఖలవగా విచారణ జరుగుతోంది. అయితే రైతుల అభ్యంతరాలు ఏమీ పట్టించుకోకుండా భూసేకరణ ప్రక్రియను అధికారులు యథావిధిగా కొనసాగిస్తుండటంపై రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.

● దళారులదే హవా

రైతుల అవసరాన్ని సొమ్ము చేసుకునేలా భూసేకరణ అధికారులు ప్రయత్నిస్తూ తమకు తీరని నష్టం చేయడమేగాక గ్రామాలలో మధ్యవర్తుల ద్వారా రైతులను ఒప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ మధ్యవర్తులు సన్న, చిన్నకారు రైతుల వద్ద ముడుపులు వసూలు చేస్తున్నారని, ఇప్పటికే కోట్ల రూపాయలు దళారులు వసూలు చేశారన్న విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి. ఈ వసూళ్లపర్వంపై చేవూరుకు చెందిన కొందరు రైతులు సోమవారం కందుకూరు సబ్ కలెక్టరు శ్రీపూజను కలిసి ఫిర్యాదు చేయటం విశేషం. ఈ వ్యవహారంపై గ్రామాలలో విచారిస్తే వాంగ్మూలాలు రైతులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని సబ్ కలెక్టరుకు వివరించారు.

మధ్యవర్తుల మాటే లేదు

పోర్టు అనుబంధ పరిశ్రమల కోసం భూసేకరణ ప్రక్రియలో మధ్యవర్తుల మాటేలేదు. భూసేకరణ కోసం అర్ధరాత్రి 12 గంటల వరకు కష్టపడుతున్నాము. రాత్రి కూడా 200 మంది రైతులు వచ్చి భూములు ఇచ్చేందుకు తమ సంసిద్ధత వ్యక్తంచేసి వెళ్లారు. అయినా ఇలా విమర్శలు చేయటం ఏమిటి.

- పద్మావతి, భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు

నిబంధనలు పాటించాలి

నిబంధనలు పాటించకుండా భూసేకరణ ప్రక్రియ కొనసాగిస్తుండటం శోచనీయం. బహిరంగ మార్కెట్లో యాభై లక్షలు పలికే భూములకు తక్కువ ధరకు లాగేసుకుంటున్నారు. మేము బయట మార్కెట్లో అమ్ముకునేందుకు లేకుండా రిజిస్ట్రేషన్లు నిలిపివేశారు. ప్రభుత్వం మారాక ఎమ్మెల్యేను కలిసి మాగోడు వినిపించగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు కానీ ఫలితం లేదు. మరోపక్క రైతులను చీల్చేందుకు ప్రభుత్వ అధికారులే గ్రామాలలో దళారులను పెట్టారు. వారు డబ్బు అవసరం ఉన్న రైతుల బలహీనతను గుర్తించి భూసేకరణ చేస్తున్నారు.

- సీహెచ్ శివప్రసాద్, చేవూరు రైతు

మళ్లీ గండం!

- రోజంతా వర్షం.. పడిపోయిన ఉష్ణోగ్రతలు
- వణికిపోతున్న జిల్లా ప్రజానీకం
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- నేడు కూడా మోస్తరు నుంచి భారీ వాన



నెల్లూరు (హరనాథపురం, సిటీ), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో మంగళవారం ఉదయం నుంచి నెల్లూరు జిల్లావ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. జిల్లాలో మంగళవారం సగటు వర్షపాతం 5.7 మి.మీగా నమోదైంది. అత్యధికంగా నెల్లూరురూరల్‌లో 40.6, అత్యల్పంగా ఆత్మకూరు, ఏఎస్‌పేటలో 1 మి.మీ వర్షపాతం నమోదయ్యింది. నెల్లూరు అర్బన్‌లో 25.8 మి.మీ, కోవూరు 12.2, మనుబోలు 28, ఇందుకూరుపేట 26.4, పొదలకూరు 10.8, రాపూరు 1.2, ముత్తుకూరు 10.2, సైదాపురం 11.8, టీపీ గూడూరు 17.6, విడవలూరు 13.6, కొడవలూరు 8.4, కలువాయి 2.4, బుచ్చి 4.2, కావలి 2.8, బోగోలు 2.3, దగదర్తి 4.2, అల్లూరు 11, సంగం 1.6, చేజర్ల 1.2, అనంతసాగరంలో 1.2 మి.మీ వర్షం కురిసింది.

● నగరజీవనం అస్తవ్యస్తం

వాయుగుండం ప్రభావంతో నెల్లూరు నగరంలో రోజంతా వర్షం కురుస్తూనే ఉంది. దీంతో నగరం లోని జనజీవనానికి తీవ్ర ఇబ్బం దులు ఏర్పడ్డాయి. దినసరి కూలీలు, చిరుద్యోగులు, రోడ్డుమార్జిన్ వ్యాపారులు, స్కూలు, కళాశాలల విద్యార్థులు ఇక్కట్లు ఎదుర్కొన్నారు. అండర్ గ్రౌండ్ బ్రిడ్జీల వద్ద వర్షపునీరు నిలవడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు తప్పలేదు. ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ నిలిచిపోవడంతో అటు ప్రయాణికులు, వాహనదారులు అవస్థలు పడ్డారు. గాంధీబొమ్మ కూడలి వద్ద 30 మి.మీ వర్షం కురవగా, కార్పొరేషన్ కార్యాలయం వద్ద 28, మాగుంటలేఅవుట్‌లో 26, కొత్తూరు వద్దనున్న కరెంటాఫీసు కూడలిలో 22, గాంధీనగర్ వాటర్‌ట్యాంకు వద్ద 22.5, పీఎంఆర్ హైస్కూల్ వద్ద 17.5, మాదరాజుగూడూరు వద్ద 16 మి.మీ చొప్పున వర్షం కురిసింది. కాగ పగటిపూట ఉష్ణోగ్రతలు 23 డిగ్రీల కనిష్టానికి పడిపోవడంతో వృద్ధులు, చిన్నారులు ప్రతికూల వాతావరణంతో ఇబ్బందులు పడ్డారు.



ఇందుకూరు పేట : పోలీస్‌స్టేషన్ ముందు ఉధృతంగా ప్రవహిస్తున్న వర్షపునీరు

వర్షపు నీరు భారీగా నివాసాల వద్దకు చేరుతుందన్న సమాచారంతో కమిషనర్ సూర్యతేజ కార్పొరేషన్ యంత్రాంగంతో కలిసి శివారు ప్రాంతాలలో ఏర్పాట్లు పరిశీలించారు.

● పెంచలకోనలో కనువిందు

రాపూరు (ఆంధ్రజ్యోతి) : తెల్లవారు జామునుంచే ఎడతెరపి లేని వర్షం కురవడంతో పెంచలకోన క్షేత్రం ఆహ్లాదంగా మారింది. పచ్చని చెట్లతో నిండిన ఎత్తయిన కొండలను పొగమంచు కప్పేసింది. దానికితీడు బండరాళ్ల మధ్యలో నుంచి దుముకుతున్న జలపాతం పెంచలస్వామి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.



నెల్లూరు : వేదాయపాళెం స్టేషన్‌లో పొగమంచులో రైలు



లోతట్టు ప్రాంతాలలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమిషనర్ సూర్యతేజ

ప్రభుత్వ వైద్య కళాశాలకు
మరో 9 పీజీ సీట్లు

- 5 జనరల్ సర్జరీ, 4 ఆర్థోపెడిక్
- మొత్తం 56కు చేరిన సీట్ల సంఖ్య
- ఫలించిన ఎంపీ వేమిరెడ్డి కృషి



ఎన్ఎంసీ చైర్మన్ గంగాధర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న ఎంపీ వేమిరెడ్డి

నెల్లూరు (వైద్యం) నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలకు మరో 9 పీజీ సీట్లు కేటాయిస్తూ జాతీయ వైద్య కమిషన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు 47 పీజీ సీట్లు ఉండగా కొత్తగా జనరల్ సర్జరీ విభాగంలో 5, ఆర్థోపెడిక్ విభాగానికి 4 సీట్లు కేటాయించారు. దీంతో మొత్తం సీట్ల సంఖ్య 56కు చేరింది. కేంద్ర కుటుంబ ఆరోగ్య శాఖ మంత్రి ప్రకాష్‌నంద్‌తో వైద్య కళాశాలలో పీజీ సీట్లు అదనంగా కేటాయించాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి కోరారు. అలాగే నేషనల్ మెడికల్ కమిషన్ ఛైర్మన్ గంగాధర్‌తోనూ వేమిరెడ్డి గతంలో చర్చించారు. దీంతో ఎన్ఎంసీ బృందం నెల్లూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో పర్యటించి పరిశీలన చేపట్టి అదనపు సీట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై హర్షం వ్యక్తం చేస్తూ ఢిల్లీలో ఉన్న ఎన్ఎంసీ చైర్మన్ గంగాధర్‌ను ఎంపీ వేమిరెడ్డి కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిచేశారు. సీట్ల పెంపువల్ల యువ వైద్యులు అందుబాటులోకి వచ్చి పేదలకు మంచి వైద్యం అందిస్తారని అన్నారు. కాగా, పీజీ సీట్ల పెంపుపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగరాజ మన్నార్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానాయక్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ మస్తాన్‌బాషా, డాక్టర్ నరేంద్ర, వైద్య విద్యార్థులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

శుద్ధిజల కేంద్రానికి మరమ్మతులు

ఉదయగిరి రూరల్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని జీ.చెర్లోపల్లి ప్రాథమిక పాఠశాలలో మరమ్మతులకు గురైన శుద్ధిజల కేంద్రానికి మంగళవారం మరమ్మతులు చేయించి విద్యార్థుల తాగునీటి కష్టాలు తీర్చారు. సోమవారం 'ఆంధ్రజ్యోతి'లో 'గుక్కెడు నీళ్లివ్వండి సార్' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన పాఠశాల హెచ్ఎం టీ.రమణయ్య, సీఆర్పీ మౌలాద్రి మెకానిక్‌తో శుద్ధిజల కేంద్రాన్ని బాగు చేయించి విద్యార్థుల తాగునీటి కష్టాలు తీర్చారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



మరమ్మతులు చేసిన శుద్ధిజల కేంద్రం

ఛ.. నిజంగా!

(5వ పేజీ తరువాయి)

పూర్తి చేయాలి. సరైనా కారణం లేకుండా నిర్ణీత సమయంలోపు కాంట్రాక్టర్ పని మొదలుపెట్టకపోతే ఆ కాంట్రాక్టర్‌కు అధికారులు నోటీసులు జారీ చేయాలి. అయినప్పటికీ కాంట్రాక్టర్ స్పందించకపోతే ఆ కాంట్రాక్టర్ ఇచ్చిన బ్యాంకు గ్యారెంటీను సీజ్ చేయడంతోపాటు ఆ అగ్రిమెంటును రద్దు చేసి సదరు కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్టులో పెట్టే అధికారం ఆర్‌అండ్‌బీ అధికారులకు ఉంటుంది. కానీ జిల్లాలో రెండేళ్ల క్రితం అగ్రిమెంటు చేసుకున్న వర్కులు కూడా ఇప్పటికీ ముందుకు సాగడం లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా వీటిల్లో కదలిక లేదు. అయితే చాలా మందికి అసలు ఆర్‌అండ్‌బీ అధికారులు నోటీసులే ఇవ్వలేదని సమాచారం. ఇప్పుడు ప్రభుత్వానికి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ప్రారంభం కాని వర్కులు, 25 శాతంలోపు జరిగిన వర్కుల వివరాలు అందిస్తే ఆ తర్వాత ఎందుకు ఈ పనులు చేయించలేదన్నదానికి ఈ అధికారులే సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుంది. ఆ కారణంగానే అధికారులు తప్పుడు నివేదికలు పంపి ఉంటారన్న ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో గత ప్రభుత్వంలో ఒకరిద్దరు కాంట్రాక్టర్లే వర్కులన్నింటినీ దక్కించుకుంటూ వచ్చారు. వీటిలో చాలా వరకూ ఎక్సెస్‌కే టెండర్లు దక్కించుకున్నారు. కాబట్టే ఈ వర్కులు రద్దు కాకుండా ఈ కాంట్రాక్టర్లు తెరవెనుక చక్రం తిప్పుతున్నారన్న ఆరోపణలున్నాయి. అదేసమయంలో వీరు కొన్ని వర్కులను లెస్‌కు దక్కించుకున్నారు. అటువంటి వర్కులను మాత్రం 25 శాతం కన్నా తక్కువ పనులు జరిగినట్లు చూపించి వాటిని రద్దు చేయించుకునే ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రచారంజరుగుతోంది.

ఈఈలే నేరుగా పంపారు

ప్రారంభం కాని వర్కులు, 25 శాతం లోపు పనులు జరిగిన వర్కుల వివరాలు అందజేయాలని ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు అందాయి. ఈ వివరాలు అందించాలని ఆయా డివిజన్ల ఈఈలకు పంపాం. వారే ఆ వివరాలను నేరుగా ఉన్నతాధికారులకు పంపారు.

- ఎం గంగాధర, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ

కుంచె కదిపితే
కళాఖండాలే!

- చిత్రలేఖనమే కాదు.. గాయకుడు, మిమిక్రీలో రాణింపు
- ఎన్నో అవార్డులు, ప్రశంసాపత్రాలు అందుకున్న సుదర్శన్







సుదర్శన్ గీసిన చిత్రాలు

ఆయన చేతి నుంచి ఎన్నో అద్భుత కళా ఖండాలు జాలువారి సజీవ చిత్రాలుగా నిలిచాయి. ఉదయగిరికి చెందిన యోసిపోగు సుందర్శన్ చేసేదే ఏపీఎస్ ఆర్టీసీలో కండక్టర్ ఉద్యోగమే అయినా ఇటు ఆర్టిస్టుగా అటు పాటలు పాడడం, ఫ్లూటు వాయించడం, మిమిక్రీలో ఆయనకు ఆయనే సాటిగా నిలుస్తున్నారు. అందుకే కాబోలు జిల్లా, రాష్ట్ర, దేశస్థాయిలో ఆయన ఎన్నో అవార్డులు, ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

ప్రతిభ

ఉదయగిరి రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : యేసిపోగు సుదర్శన్‌ది స్వగ్రామం బోగోలు మండలం బిట్రగుంట. తల్లిదండ్రులు రామచంద్రయ్య, రాజ్యలక్ష్మిల ప్రోత్సాహంతో డ్రాయింగ్ మాస్టర్ ఎస్.శంకరాచార్యులు వద్ద చిన్నప్పుడే బొమ్మలు గీయడం నేర్చుకున్నారు. చిత్రలు గీయడమేకాదు.. పాటలు పాడడం, ఫ్లూటు వాయించడం, మిమిక్రీ చేయడంలో దిట్ట. సుదర్శన్ చేతి నుంచి జాలువారే కళాఖండాలు సామాజిక పరిస్థితులను వివరించేలా ఉంటాయి. ఆనాటి భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే చిత్రాలతోపాటు అతను గీసిన రాధాకృష్ణులు, వెంకయ్యస్వామి, ఎన్టీఆర్, ఏపీజే అబ్దుల్‌కలాం, బాల సుబ్రహ్మణ్యం తదితర ముఖ్యుల చిత్రాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వర్తమాన అంశాలను మేళవిస్తూ సుదర్శన్ గీసిన చిత్రాలు ఎన్నో అవార్డులు తెచ్చిపెట్టాయి. ఫ్లూటు, మిమిక్రీ ఆర్టిస్టుగా కూడా ఎన్నో అవార్డులతోపాటు సన్మానాలు అందుకున్నారు. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్యనభ్యసించే వారికి పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించే చిత్రలేఖనం, మిమిక్రీ, పాటల పోటీల్లో సుదర్శన్ పాల్గొంటే ప్రథమ స్థానంలో నిలవాల్సిందే.



సుదర్శన్ అందుకున్న అవార్డులు, జ్ఞాపికలు

- 1987లో చిత్ర కళాప్రదర్శనలో రాష్ట్రస్థాయి ప్రథమ, ద్వితీయ బహుమతులను సుదర్శన్ సాధించారు.
- 1995లో దాసరి కళా నిలయం నిర్వహించిన పాటలు, మిమిక్రీ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం
- 2002లో తిరుపతిలో జరిగిన మిమిక్రీ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయస్థానం
- 2003లో సింహపురి ఫైన్ ఆర్ట్స్ అకాడమీలో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్టిల్‌లైఫ్ పెయింటింగ్‌లో ద్వితీయస్థానం సాధించారు. అప్పటినుంచి 2016 వరకు సింహపురి ఫైన్ ఆర్ట్స్ నిర్వహించే పోటీల్లో బెస్ట్ ఆర్టిస్టు అవార్డు పొందాడు.
- 2013లో జాతీయ డ్రాయింగ్ కాంపిటీషన్‌లో బెస్ట్ ఆర్టిస్ట్ బహుమతి అందుకున్నారు.
- ఈ ఏడాది కళాకారుల దినోత్సవం సందర్భంగా సాగర్‌సేవా సమితి ఆధ్వర్యంలో సుదర్శన్‌ను సన్మానించి జ్ఞాపిక అందజేశారు.



కళాకారులను ప్రోత్సహించాలి

కళాకారులను ప్రతిఒక్కరు ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. చారిత్రక ఘటనలకు చిత్రకళలు సజీవ సాక్ష్యాలు. ప్రస్తుతం సాంకేతిక పరి జ్ఞానం అందుబాటులోకి రావడంతో పలువురు అటువైపు అడుగులు వేస్తు న్నారు. నేను మాత్రం నాకు అబ్బిన చిత్రకళను పదిమందికి నేర్పుతున్నారు.

- సుదర్శన్, ఉదయగిరి

ఉపయోగంలోకి తీసుకురండి



స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని మండల గృహ నిర్మాణశాఖ కార్యాలయం ఐదేళ్లుగా నిరుపయోగంగా ఉంది. అప్పటి నుండి మండల గృహ నిర్మాణశాఖ అధికారులు, సిబ్బంది స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని ఓ గదిలో విధులు నిర్వహిస్తున్నారు. 2013లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో మండల గృహ నిర్మాణశాఖ అధికారులకు, సిబ్బందికి ఈ కార్యాలయాన్ని నిర్మించారు. 2019 ఎన్నికల వరకు ఈ కార్యాలయం పని చేసింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత కార్యాలయం మూతపడింది. ఇటీవల కందుకూరు గృహ నిర్మాణ శాఖ డీఈ నారాయణరెడ్డి ఈ భవనాన్ని పరిశీలించారు. దీన్ని వినియోగంలోకి తెచ్చి విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏఈ వెంకటేషన్‌ను ఆదేశించారు. పిచ్చి మొక్కలు తొలగించి మట్టి తోలించాలన్నారు.

- లింగసముద్రం, (ఆంధ్రజ్యోతి)

ఉపయోగంలో లేని
సచివాలయ అనుబంధ భవనాలు

- దొంగలపాలవుతున్న ఫర్నిచర్, ఫ్యాన్లు, ట్యాబ్‌లు
- తమకెలాంటి సంబంధం లేదన్నట్టు వదిలేసిన అధికారులు

ఉలవపాడు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):గ్రామ సచివాలయ వ్యవస్థకు అనుసంధానంగా ప్రవేశపెట్టిన రైతుసేవా కేంద్రం (గతంలో ఆర్‌బీకే), విలేజ్ హెల్త్ సెంటర్లు, మిల్క్ చిల్లింగ్ పాయింట్ కేంద్రాల నిర్వాహణకు నిర్మించిన భవనాలు నిరుపయోగంగా ఉన్నాయి. మండలంలో 16సచివాలయాలు ఉండగా ప్రతి సచివాలయానికి అనుబంధంగా లక్షలు ఖర్చుచేసి ఈ భవనాలను నిర్మించారు. కానీ ఎలాంటి ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించకపోవడంతో స్థానికులకు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయి. వీరేపల్లి, రామాయపట్నం, పెద్దపల్లెపాలెం సచివాల యాలలో రైతు సేవా కేంద్రాలు పూర్తి కావాల్సి ఉండగా మిగిలిన 13సచివాలయాల్లో అవసరమైన ఫర్నిచర్, ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేసి తాళాలు వేశారు. ఒక్కొక్క రైతుసేవా కేంద్రం నిర్మాణంకు రూ.23.50లక్షలు ఖర్చు చేశారు. హెల్త్ సెంటర్ల విషయానికొస్తె 16సచి వాలయాల్లో సగానికిపైగా పూర్తికాగా వీరేపల్లి, రామాయాపట్నం, పెద్దపట్టపు పాలెం, కరేడు-3 సచివాలయాల్లో అసంపూర్తిగా ఉన్నాయి. ఒక్కొక్క



నిరుపయోగంగా ఉన్న కొల్లూరుపాడు హెల్త్ సెంటర్

హెల్త్ సెంటర్ నిర్మాణం కోసం రూ.20.85లక్షలు వినియోగించారు. అదేవిధంగా మిల్క్ చిల్లింగ్ పాయింట్ కేంద్రాలు ఆత్మకూరు, పెద్దపట్టపుపాలెం తప్ప మిగతా 14సచివాలయాల్లో భవనాల నిర్మాణం పూర్తయింది. భవన నిర్మాణానికి రూ.17.67లక్షలు కేటాయించారు.

రైతు సేవా కేంద్రాల ఫర్నిచర్‌కు దిక్కేదీ..

రైతుసేవా కేంద్రాల భవన నిర్మాణాలు పూర్తి చేసి ఫర్నిచర్, ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు కాంట్రాక్టర్లు అధికారులకు అప్పగించారు. అయితే వీటిని వినయోగించకపోవడంతో భీమవరం సచివాలయం-2లో దీపావళి రోజు రాత్రి తాళాలు పగలకొట్టి కుర్చీలు, ఫ్యాన్లు 4, ట్యాబు దొంగిలించారు. దీనిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయిందనే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

సంబంధంలేదని వదిలేసిన అధికారులు...

సచివాలయ వ్యవస్థ అనుబంధ కార్యాలయాల నిర్వహణ మాకేంటి సంబంధం అన్నట్లు మండల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. వీటి నిర్వహణ బాధ్యత మండల పరిషత్ కార్యాలయం నిర్వహించాల్సి ఉండగా ఎంపీడీవో మాకు సంబంధం లేదన్నట్లుగా ఉండటం విశేషం.



భీమవరం సచివాలయం-2లో ఫ్యాన్ దొంగతనం కోసం బల్లలపై వేసిన కుర్చీలు

శిథిలావస్థలో ఎస్‌ఐ క్వార్టర్స్



మండలకేంద్రంలో లక్షలు ప్రభుత్వ ధనం వెచ్చించి నిర్మించిన సబ్‌ఇన్‌స్పెక్టర్ క్వార్టర్స్ వినియోగం లేక శిథిలావస్థకు చేరింది. భవనం కిటికీలు, తలుపులు చదలుపట్టి పోతున్నాయి. కిటికీల అద్దాలు పగిలిపోయాయి. భవనం చుట్టూ ముళ్ల చెట్లు కమ్మేశాయి. గతంలో పనిచేసిన ఇకరిద్దరు ఎస్‌ఐలు క్వార్టర్స్‌లో ఉండేవారు ఏడెనిమిదేళ్ల నుంచి ఇక్కడ పనిచేస్తున్న ఎస్‌ఐలు ఇక్కడ ఉండటం లేదు. క్వార్టర్స్‌లో నివాస ఉండడం లేదు. నిర్వాహణ పట్టించుకోకపోవడంతో లక్షలాది రూపాయలు ప్రభుత్వ నిధులు వృథా అయ్యాయి. అధికారులు స్పందించి క్వార్టర్స్‌ను వినియోగంలోకి తీసుకరావాలని ప్రజలు కోరుతున్నారు.

- వలేటివారిపాలెం, (ఆంధ్రజ్యోతి)

ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలి

- సీఐటీయూ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో కార్మికుల ధర్నా, నిరసన ర్యాలీ

ఉదయగిరి రూరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను విడాలని మంగళవారం తహసీల్దారు కార్యాలయం ఎదుట రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడారు. అనంతరం తహసీల్దారు సుభద్రకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయమ్మ, సీపీఎం, సీఐటీయూ నాయకులు కోడె రమణయ్య, రజియా, గడ్డం నాగేశ్వరరావు, నాయబ్, మస్తానారెడ్డి పాల్గొన్నారు.

- ఆత్మకూరు, (ఆంధ్రజ్యోతి): సీఐటీయూ, రైతుసంఘాలు, సీపీఎం నేతలు ఆర్డీవో కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శివప్రసాద్, సీఐటీయూ నేతలు ఆత్మకూరు నాగయ్య, కొండమూరి హజరత్తయ్య రైతుసంఘం నాయకులు లక్ష్మీపతి, సీపీఎం నేతలు డేవిడ్‌రాజు, అన్వర్‌బాష, గుల్జార్‌బేగం పాల్గొన్నారు.
- కావలి టౌన్, (ఆంధ్రజ్యోతి): కేంద్రం చే పడుతున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధా నాలను నిరసిస్తూ కార్మిక సంఘాల నా యకులు, కార్యకర్తలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ ట్రంకురోడ్డు మీదుగా ఒంగోల్ బస్టాండ్ వరకు సాగింది. ఈ సందర్భంగా సీఐటీయూ నేత పెంచులయ్య, ఏఐటీయూసీ నేత చిన్ని రాజగోపాల్ మాట్లాడారు. ఉద్యమాలతో సాధించుకు 29కార్మికచట్టాలను రద్దు చేసి నాలుగు నల్ల చట్టాలను తెచ్చిందని మండిపడ్డారు. ప్రభుత్వరంగ సంస్థలకు నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసి కార్పొరేట్ సంస్థలకు అప్పగించిందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం నాయకులు తాళ్ళూరు మాల్యాద్రి, రావి మాల్యాద్రి, దర్గాబాబు, రైతునాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, గడ్డం మాల్యాద్రి, నాయకులు పోలయ్య, తురకా శీనయ్య, రమేష్, మల్లి అంకయ్య, ఆది నారాయణ, రావినూతల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.
- కందుకూరు, (ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో నాయకులు, కార్మికులు కందుకూరు సబ్ కలెక్టరు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిం చారు.



కావలి: కార్మికుల సంఘాల నిరసన



ఆత్మకూరు: ధర్నా నిర్వహిస్తున్న రైతులు, కార్మికులు

అంతకుముందు వివిధ రంగాలకు చెందిన కార్మికులతో కలిసి పట్టణంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నాయకులు జీవీబీ కుమార్, ఆనంద్ మోహన్, సల్మా, మురళీ, రామమూర్తి, మాదాల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు చర్యలపై ఆర్డీవో సూచనలు

కావలిటౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ విపత్తు నిర్వహణ ముందస్తు చర్యలపై మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆర్డీవో వంశీకృష్ణ అన్నిశాఖల డివిజనల్‌స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి సూచనలిచ్చారు. మత్స్యశాఖ అధికారులనడిగి తెలుసుకున్నారు.

గిరిజనులకు దుప్పట్ల పంపిణీ

కావలి టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక ముసునూరు మర్రిచెట్టు గిరిజనకాలనీలోని గిరిజనులకు మంగళవారం వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు నాగరాజు గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. హ్యాపీ సే వాసంస్థ సభ్యులు గనీబాష, షేక్ మస్తాన్ సాహెబ్ దాతృత్వంతో ఈ కార్యక్రమం చేపట్టారు. వారివెంట మాలకొండారెడ్డి పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

సంగం, నవంబరు 26: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి పేర్కొన్నారు. మంగళవారం దువ్వూరు సెక్టార్ పరిధిలోని జండాదిబ్బ ఎస్టీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

29న ఉదయగిరిలో జాబ్‌మేళా

ఉదయగిరి రూరల్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 29న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.నారాయణస్వామి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 10వ తరగతి, ఐటీఐ, డిప్లమో చదివిన యువకులు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కార్తీక వనభోజనాలు

వింజమూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక వింజేటమ్మ ఆలయంలో మంగళవారం కార్తీక వనభోజనం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉసిరిచెట్టు నాటారు. ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కార్యదర్శులు, సిబ్బందికి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్ర మంలో ఈవో శివకుమార్, గుండెమడగుల ఈవో శ్రీనివాసులురెడ్డి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల సభ

కలువాయి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో మంగళవారం రాత్రి స్వర్ణోత్సవ మండల మహాసభ నిర్వహించారు. సీనియర్ నాయకులు చల్లా రఘురామిరెడ్డి, టీ.తిరుపాలు, ఎన్‌వీ.రమణారెడ్డి, ఎస్.రామచంద్రయ్య, యూవీ.రమణారావు, వీ.శ్రీనివాసులు, ఏ.మలికార్జునయ్య, ఎస్.రమణయ్య, ఎం.ఆంజనేయులు, కె.శ్రీనివాసులను శాలువాలతో సత్కరించారు. అనంతరం మండల యూటీఎఫ్ కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. గౌరవాధ్యక్షుడిగా శ్రీనివాసులు, అధ్యక్షుడిగా ఎస్.ఓబులేసు, సహాధ్యక్షుడిగా బి.శ్రీనివాసులు, కె.పెంచలమ్మ, ప్రధానకార్యదర్శిగా బీ.మస్తాన్‌బాబు, కోశాధికారిగా జీ.రాధాకృష్ణను ఎంపిక చేశారు.

నిందితుల హాజరుపై అవగాహన

వింజమూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): నిందితుల అరెస్టు, రిమాండ్, కోర్టులో హాజరుపై ఉదయగిరి జూనియర్ సివిల్ కోర్టు ఏపీపీ ఎన్.సుకన్య మంగళవారం పోలీసులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉదయగిరి సీఐ వెంకట్రావు, దుత్తలూరు, సీతారాంపురం, వరికుంటపాడు, వింజమూరు ఎస్‌ఐలు, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఊరూరా రాజ్యాంగ దినోత్సవం

ఆత్మకూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం రాజ్యంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ డీఈవో గోపాల్, హెచ్‌ఎం కోటేశ్వరమ్మ, ఉపాధ్యాయులు అంబేద్కర్‌కి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం,వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పట్టణ ఆది ఆంధ్ర పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ నేత వన్నెం నాగరాజు, మున్సిపల్ బస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

- ఉదయగిరి రూరల్, (ఆంధ్రజ్యోతి): ఎంజీఆర్ ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ గోపికృష్ణ, మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎల్.నారాయణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కిరణ్, తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయాలు, సచివాలయాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- దుత్తలూరులో: తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు నాగరాజు, మండల వ్యవసాయాధికారి వెంకటసుబ్బారెడ్డిలు నివాళులర్పించారు.
- సంగం, (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల కార్యాలయంలో ఎంపీడీవో షాలెట్, తహసీల్దారు, గ్రంథాలయంలోనూ, మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లోనూ అంబేద్కర్‌కు నివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.
- కలువాయి, (ఆంధ్రజ్యోతి): తెలుగురాయపురం ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జీవీ.మురళీకృష్ణ, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ మద్దు అమృత, టీచర్ ఆర్‌వీ.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.
- సీతారామపురం, (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీపీయస్ (స్పెషల్) పాఠశాలలో హెడ్మాష్టర్ ఓంకారం రామకృష్ణంరాజు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో రవిచంద్ర దేవరాజు, ముజీబ, ఖాజారంతుల్లా ఉన్నారు.
- వలేటివారిపాలెం, (ఆంధ్రజ్యోతి): బడేవారిపాలెం ఎంపీపీ స్కూల్‌లో హెచ్‌ఎం వలేటి మాలకొండయ్య, ఉపాధ్యాయులు నివాళులర్పించారు.
- అల్లూరు, (ఆంధ్రజ్యోతి): పాతబస్టాండు కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లు సాల్మన్‌రాజు ఆధ్వర్యంలో సభ్యులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ముసలి నరేంద్ర, పొంగులూరు సుధాకర్, వెంకటేష్, ప్రణయ్‌కుమార్ పాల్గొన్నారు.
- కొండాపురం (ఆంధ్రజ్యోతి): అన్ని, ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- కలిగిరి (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ నాయకులు పట్టణంలోని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు నందిపోగు వెంగళవరావు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ , ఎంఎస్‌పీ నాయకులు రొడ్డా హజరత్, మస్తాన్, శ్యామ్‌యేలు, శ్రీనివాసులు, మహేష్ పాల్గొన్నారు.
- ఉలవపాడు(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గారపాటి గోపీచంద్ ప్రకాష్ రాజ్యంగం పీఠిక, అంబేద్కర్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. విద్యార్థులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఆవశ్యకతపై నిర్వహించిన పోటీల విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు.
- కావలి టౌన్, (ఆంధ్రజ్యోతి): దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి ట్రంకురోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు సాయిప్రసాద్, దళిత నాయకులు చెరుకూరి జనార్దన్, ఎమ్మార్పీఎస్ నాయకులు జరుగుమల్లి రత్నం, చౌటూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.
- వింజమూరు, (ఆంధ్రజ్యోతి): ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీని వాస్‌రెడ్డి అధికారులు, సిబ్బందితో రాజ్యాంగ ప్రమాణం చేయించారు.
- లింగసముద్రం, (ఆంధ్రజ్యోతి): స్థానిక సచివాలయం-1లో ఎంపీడీఓ శ్రీనివాసులు, సిబ్బంది నివాళులర్పించారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచు పులి రాఘవులు, మాజీ ఎంపీపీ బాలకోటయ్య, మాజీ సర్పంచు నాగేశ్వరరావు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసాచారి, సంధ్యారాణి, సుబ్రహ్మణ్యం, సీహెచ్ సాగర్, ఎంబాలు ఉన్నారు.

కావలి టౌన్, (ఆంధ్రజ్యోతి): బీజేపీ నాయకులు బ్రిడ్జి కూడలి ట్రంకు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బ్రహ్మానందం, నియోజకవర్గ కన్వీనర్ సీవీసీ సత్యం, అమరా సుబ్బారావు, కమల, కిరణ్ పాల్గొన్నారు.



ఉదయగిరి రూరల్: జూనియర్ కళాశాలలో..



కలిగిరి: అంబేద్కర్‌కి నివాళి



సంగంలో..

ముందస్తు ప్రణాళికతో పారిశుధ్య చర్యలు

- రవిచంద్రకుమార్, కలిగిరి కార్యదర్శి



కలిగిరి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):పట్టణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పారిశుధ్య చర్యలు చేపట్టడం, సకాలంలో తాగునీటి సరఫరా చేస్తామన్నారు. అలాగే సీసీరోడ్ల నిర్మాణం, ఇతర సౌకర్యాలను చేపట్టామన్నారు.

? పట్టణ జనాభా ఎంత.

! ప్రస్తుతం జనాభా ప్రస్తుతం 8,068 మంది ఉన్నారు.

? పారిశుధ్య కార్మికులు ఎం తమంది ఉన్నారు.

! 18మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. ఉదయం వేళలో వీధులు శుభ్రం చేయడం, డ్రైనేజీ పూడిక తీయడం, రాత్రి దోమల నిర్మూలనకు ఫాగింగ్ చేపడతాం.

? ప్రధాన సమస్య ఏది. పరిష్కార చర్యలేవి.

! ప్రధానంగా వర్షపునీరు ముందుకు పోకపోవడం. ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, పంచాయతీ అధికారులతో కలిసి మాస్టర్‌ప్లాన్‌తో అంతర్గతరోడ్లలోని కాలువలను, ప్రధాన కాలువకు కలిసేటట్టు చేసి నీరు ముందుకెళ్లేలా చర్యలు తీసుకుంటాం.

? స్వర్ణ పంచాయతీ కార్యక్రమం ఎంతవరకు వచ్చింది.

! గ్రామ సచివాలయ సిబ్బందితో స్వర్ణ పంచాయతీ సర్వే జరుగుతోంది. ఈ సర్వేలో కుటుంబ స్థితిగతులను తెలుసుకోవడం, ఇంటి నిర్మాణాల కొలతలు తీసుకోవడం, ఆన్‌లైన్‌లో కూడా పన్నులు వసూలు చేస్తాం.

? వందశాతం సీసీ నిర్మాణం చేపట్టారా.

! పంచాయతీ పరిధిలో ప్రస్తుతం 10.85 కి.మీ మేర సీసీ రోడ్లు వేశాం. మరో 4.2కిమీ అవసరమని ప్రతిపాదనలు పంపాం. ఉన్నతాధికారుల అనుమతి వస్తే అక్కడ వేస్తాం.

వీధి కుక్కలకు రేబిస్ టీకాలు



టీకాలు వేస్తున్న పశువైద్య సిబ్బంది

కలిగిరి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): 'కుక్కల గుంపుపై ప్రజల ఆందోళన' అంటూ ఈ నెల 22న 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ సురేష్‌బాబు స్పందించారు. పంచాయతీ కార్మికుల సహకారంతో ప్రత్యేక సిబ్బంది పర్యవేక్షణలో పట్టణంలోని వీధికుక్కలకు పిచ్చి ప్రబలకుండా సోమ, మంగళవారాలలో రాబిస్ టీకాలు వేయించారు. పట్టణ ప్రజలు తమ ఇళ్ల వద్ద ఉన్న పెంపుడు కుక్కలకు కూడా ముందస్తు జాగ్రత్తగా తప్పనిసరిగా టీకాలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శులు రవిచంద్ర, అశోక్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

అల్లూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో తీరప్రాంతంలోని మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దారు లక్ష్మీ నారాయణ తెలిపారు. మం గళవారం ఆయన కార్యాలయ అధికారులతో ఫోన్ ద్వారా సంప్రదించి అవసరమైన చర్య లుపై ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రధానంగా నీటిపారుదల శాఖ, ఆర్ అండ్‌బీ, విద్యుత్ శాఖ, వ్యవసాయశాఖలను అప్రమ త్తం చేశారు. తుఫాన్ కారణంగా ఏవైనా సమస్యలు ఏర్పడితే సమాచారమివ్వాలన్నారు.

సైబర్ క్రైమ్‌పై అవగాహన

వింజమూరు (ఆంధ్రజ్యోతి) :పట్టణంలోని జడ్పీ హైస్కూల్‌లో మంగళ వారం ఎస్‌టీఐ మేనేజర్ రామకృష్ణ, హైస్కూల్ ఉపాధ్యాయులకు సైబర్‌క్రైమ్‌పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ మ ధు, ఫీల్డ్ అసిస్టెంట్ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఆధార్ లేకుంటే పథకాలు అందవు : సబ్ కలెక్టర్

లింగసముద్రం,నవంబరు 26 (ఆంధ్రజ్యోతి):ప్రతిఒక్కరూ ఆధార్ తీయించుకోవాలని లేకపోతే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందవని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం లింగసముద్రం పంచాయతీ జంగంరెడ్డిపాలెం ఎస్టీ కాలనీని సబ్ కలెక్టర్ సందర్శించి స్థానికులతో మాట్లాడారు. ప్రతి పథకానికి ఆధార్ లింక్ అయినందువలన ఆధార్ తప్పనిసరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె కాలనీలోని ప లువురు ఇళ్లకు వెళ్లి ఆధార్ గురించి ఆరా తీశారు. చాలామంది తమతో పాటు తమ చిన్నారులకు ఆధా ర్‌కార్డులు లేవని చెప్పారు. దీంతో ఆమె అధికారులు, సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. వారంరో జులలో ఆధార్ లేని వారిని గుర్తించి, వారందరికీ ఆధార్ తీయించాలని ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు, తహసీల్దార్ శ్రీనివాసులను ఆదేశించారు. ఎస్టీలు, అనాధలపై ప్రత్యేకదృష్టి పెట్టి ప్రత్యేక డ్రైవ్ ద్వారా వా రందరికీ ఆధార్ తీయిస్తామన్నారు. ఆధార్ తీసుకునేందుకు పుట్టినతేదీ ధృవపత్రాలు తహసీల్దార్ కార్యా లయంలో చాలా ఆలస్యం అవుతున్నాయని పలువురు సబ్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనంతరం ఆమె స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి నీటితీరువా వివరాలను త్వరగా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి మాధవరావు, వీఆర్‌ఓలు మస్తాన్ వలి, మౌనిక, రంగయ్య పాల్గొన్నారు.



వివరాలు అడుగుతున్న సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ

పనులు వేగవంతం చేయండి: ఎమ్మెల్యే ఇంటూరి

ఉలవపాడు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ, మండలస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. అవసరమైన పనులు గుర్తించి అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. ఎంపీడీవో విజయ, తహసీల్దారు లావణ్యలతో మండలంలోని సమస్యలపై చర్చించారు. అనంతరం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంను సందర్శించారు.

- లింగసముద్రం, నవంబరు 26: రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ అవతరణ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సర్పంచు నాగేశ్వరరావు, సోంపల్లి మనోహర్‌లు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు ఉన్నారు.



అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

అధికారులంతా అప్రమత్తంగా ఉండండి

దుత్తలూరు (ఉదయగిరి రూరల్), నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురుస్తున్నందున అధికా రులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తహసీల్దారు వై.నాగరాజు తెలిపారు. మంగళవారం తహసీల్దారు కార్యాలయంలో మండల అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జలవనరులు, ఆర్‌అండ్‌బీ శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు పంచాయతీల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

- అనంతసాగరం, (ఆంధ్రజ్యోతి): తుఫాన్ వర్షాలతో ప్రజలు అపమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం కార్యదర్శులతో ప్రతేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో మస్తాన్, హౌసింగ్ ఏఈ శరత్ పాల్గొన్నారు.
- సంగం, (ఆంధ్రజ్యోతి): తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు సోమ్లానాయక్ తుఫాన్‌పై ముందస్తుగా తీసుకోవాలసిన జాగ్రత్తలపై అధికారులతో సమీక్షించారు. .
- బిట్రగుంట, (ఆంధ్రజ్యోతి): అధికారులు గ్రామ పంచాయతీలో ప్రజలకు అందుబాటులో ఉండాలని తహసీల్దారు సురేష్‌బాబు తెలిపారు. స్థానిక మండల కార్యాలయంలో మండలాధికారులతో సమావేశం అయ్యారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి తుఫాన్‌గా మారే అవకాశాలు ఉన్నాయని లోతట్టు ప్రాంతప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రమణ్యం, డిప్యూటీ తహసీల్దారు భరత్‌కుమార్, ఏఈ పీఆర్ శ్రీనివాసులు, ఏవో విజయలక్ష్మీ, ఎంఈవో నరసింహరావు, ఇరిగేషన్ ఏఈ జితేంద్ర రెడ్డి, వైద్యాధికారి ప్రవీన్‌కుమార్, సూపర్‌వైజర్ సుభాషిణి ఉన్నారు.



ఉదయగిరి రూరల్ : అధికారులతో సమీక్షిస్తున్న తహసీల్దారు నాగరాజు

మంత్రి లోకేష్‌ను కలిసిన పారిశ్రామికవేత్తలు

వింజమూరు, నవంబరు 26 (ఆంధ్ర జ్యోతి): ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పిలుపుమేరకు అమెరికాలోని ర్యాలై, నార్త్ కరోలినా ప్రాంతాలకు చెందిన పారిశ్రామికవేత్తలు విమల్ కుమార్ కొలప్ప, సాయికిరణ్ కొలవెన్సలు ఉదయగిరిలో పెట్టుబడులు పెట్టేందుకు ఇటీవల నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. అనంతరం వారు మం గళవారం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. వారి వెంట ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఆగ్రోఫామ్స్ ఏర్పాటుకు అన్ని విధాలా సహకరిస్తానని హామీ ఇచ్చారు.



పారిశ్రామికవేత్తలతో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే కాకర్ల

మేలైన యాజమాన్యంతో అధిక దిగుబడులు

ఆత్మకూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రైతులు వరిసాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి, అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ సహాయ ఉపసంచాలకులు దేవసేనమ్మ తెలిపారు. మురగళ్ల, వెంకట్రావుపల్లిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఉద్యానశాఖాధికారి రాజశేఖర్, వ్యవసాయ సహాయకులు స్వప్న, ఎంపీఈవో ఇంద్రాణి పాల్గొన్నారు.

- వలేటివారిపాలెం: డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకురాలు అనసూయ పోలి నేనిపాలెం, కూనిపాలెంలో నిర్వహించిన పొలంపిలుస్తోందిలో ఏఓ హేమంత్ భరత్‌కుమార్, పోకూరు పశువైద్యాధికారి పులివంశీ, పోలినేనిపాలెం ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర, సర్పంచ్ అమరేశ్వరి ఉన్నారు.